


ఆంధ్ర సచిత్ర వార
పత్రిక



ప్రతి శుభసమయంలోను బహూకరణకు తగిన రకరకాల వెస్ట్‌క్లాక్స్ కలవు



జన్మదినోత్సవం, వైవాహిక మహోత్సవం, డిగ్రీ పొందిన వేళ

పనికి తగినట్లు, అదనుకు తగినట్టు ఎన్నుకోడానికి వీలుగా అనేక రంగులలో అనేక రకాల వెస్ట్‌క్లాక్స్ కలవు

భారతీయ వాతావరణ స్థితిగతుల కనుగుణంగా పనిచేయగలవు. చక్కచ్చిగా పనిచేయగలవని నిర్ధారణగా పరీక్షలో తేలిన తర్వాతనే అమ్మకానికి పెట్టబడగలవు! జీవిత పర్యంతం తిప్పలు పెట్టకుండా గ్యారంటీగా పనిచేయగలవు.

విన సొంపైన అలారం - వెస్ట్‌క్లాక్స ప్రత్యేకత!

ఒకరోజు అలారం గడియారాల ఉత్పత్తిచేసే సంస్థలలో ప్రపంచంలోకెల్ల అతి పెద్దది అయిన అమెరికాకు చెందిన జనరల్ టైమ్ కార్పొరేషన్‌వారి సహకారంతో నెలకొల్పబడిన అత్యంత ఆధునాతనమైన ఫ్యాక్టరీలో ఉత్పత్తి.

అనునిమిషం విశ్వసించదగినట్టిది వెస్ట్‌క్లాక్స్!

ఉత్పత్తిదారులు:

టైమ్-ఎయిడ్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్


37-ఎల్, మౌంట్ రోడ్డు, మద్రాసు-32

ఎన్నికకు మించిన నమూనాలు

* స్పర్ & స్లీప్ మీటర్ రంగులలో సాదా
* స్పర్ & స్లీప్ మీటర్ రంగులలో స్పాట్ ల్యూమినస్
* స్లీప్ మీటర్ క్రోమ్ సాదా
* స్లీప్ మీటర్ క్రోమ్ స్పాట్ ల్యూమినస్
* టింక్స్ హాండిల్, కాళ్లు కలిగివున్నది
* హస్లర్ ప్లాస్టిక్ సాదా, మరియు స్పాట్ ల్యూమినస్

డయల్స్ అందమైన సొగసైన తేజా కాంతిని విరజిమ్మేవి. స్పాట్ ల్యూమినస్ నమూనాలతో తెలుపు లేదా పసుపు డయల్స్‌లో మీ కిష్టమైన దానిని ఎన్నుకోవచ్చు.

ఫినిష్: కాంతివంతమైనది, క్రోమియమ్ ప్లేటెడ్ లేదా అందానికి అందమ్ము కల్గిన పగులనట్టి ప్లాస్టిక్ రంగుల్లో [illegible]



పెద్ద షాపులన్నింటిలోను లభించగలవు.

EP-TAL-8



చూడండి, మీకే తెలుస్తుంది...
సర్వోత్తమ తెలుపుకోసం టినోపాల్ !
Tinopal

రచయితలకు మనవి

కథలు, వ్యాసాలు

ప్రచురణకి స్వీకరించబడని తమ వ్రాత ప్రతులని తిప్పి పంపగోరే రచయితలు వ్రాత ప్రతులతోబాటే తగుమాత్రం తపాలాబిళ్లలు అతికించిన, స్వంత చిరునామాకల కవరు కూడా పంపాలి. స్టాంపులు మాత్రం పంప రాదు. స్టాంపులు మాత్రం పంపించినట్లయితే వ్రాతప్రతులు తిప్పి పంపబడవు. వ్రాత ప్రతులతో గాక విడిగా స్వంత చిరునామా, తగుమాత్రం పోస్టేజికల కవర్లు పంపినా వ్రాతప్రతులు తిప్పి పంపబడవు.

ప్రచురణకి స్వీకరించబడని వ్రాతప్రతుల విషయంలో ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.

నవలలు

ప్రచురణకి స్వీకరించబడని నవలల వ్రాత ప్రతులు మేమే తిప్పి పంపిస్తాము. వ్రాత ప్రతులతో స్వంత చిరునామాకల, తగు మాత్రం పోస్టేజి అతికించిన కవర్లు పంప నవసరం లేదు. 100 ఠావుల పేజీల పరిమితి ఉన్న వ్రాతప్రతులే నవలలకింద పరిగణించ బడుతాయి.

కార్టూన్‌లు

ప్రచురణకి స్వీకరించబడని కార్టూన్‌లు తిప్పి పంపగోరేవారు కార్టూన్లతో స్వంత చిరునామాకల, తగుమాత్రం పోస్టేజి అతికించిన కవర్లు జతపరచి పంపాలి. స్టాంపులు మాత్రం పంపరాదు.

షరా: వ్రాతప్రతులని, కార్టూన్లని వీలయినంత భద్రంగా తిప్పి పంపే ప్రయత్నాలు చేస్తాము కాని, వాటి విషయములో ఎటువంటి బాధ్యతని స్వీకరించలేము. ఈ షరతుని గమనించి రచయితలు తమ రచనలు, కార్టూన్‌లు పంపగలరు.

సంపాదకుడు
ఆంధ్రసచిత్రవారపత్రిక

ఉత్తరాలు

తిన్నని తారురోడ్డు ప్రక్క మైలురాళ్ళలా నిలిచి పత్రాను నలుకుతున్నాయ్. కవిత్ర యావిక్తైనా కథాసంవిధానాల్లో వ్యత్యాసము కన్పిస్తుందేమో కాని అపరాజిత నవలా రచయిత్రుల కవిత్వములోను, కథాసంవిధానము లందును, భావప్రకటనమందును వ్యత్యాసము లేశమందు కనబడుట లేదు. ఈ నవల ఒకే ఒక్క కలము నుండి వెలువడినట్లుగా భావిస్తున్నాను. నలుగురు రచయిత్రుల గొలుసు నవలంటే నాకు గురి ఏర్పడుటలేదు.

బొండా అప్పారావు (విశాఖ.)

వ్యాసాలు

10—4—70 సంచికలో శ్రీ శ్రీనివాస్‌గారు 'ఎన్. టి. రామారావులోని ప్రత్యేకత'అనే వ్యాసంలో శ్రీ రామారావుకు 30 సంవత్సరాల తెరజీవితం నిండిందని, మూడు వందల చిత్రాలలో నటించారని వ్రాయడం చూసి నేను ఆశ్చర్యపోయాను. శ్రీ రామారావుగారు పరిశ్రమలో ప్రవేశించి పాతిక సంవత్సరాలు నిండలేదు. పైగా వారు నటించిన చిత్రాలు యింకా రెండువందలుపూర్తికాలేదు. మరి శ్రీనివాస్‌గారు ఎందుకిలా వ్రాశారో అర్థం కావడం లేదు. కొన్ని సంవత్సరాలుగా పరిశ్రమతో సంబంధం వున్న శ్రీ వాస్‌గారు పొరపాటున అలా వ్రాశారంటే నమ్మశక్యంగా లేదు. పొరపాటైతే తరువాత సంచికలో క్షమాపణ కూడా సూచించలేదు. శ్రీనివాస్‌గారు ఏమంటారో?

కుమారి జె. యల్. కె. రాజేశ్వరి, [కావలి]

* * *

మదరాసు రాష్ట్రంలో రాజధానితోబాటు నాలుగు విమానాశ్రయాలు ఉన్నాయి. [మదరాసు, మధుర, తిరుచి,కోయంబత్తూరు.] అంతకన్నా పెద్దరాష్ట్రం 'ఆంధ్రప్రదేశ్'కి మూడు మాత్రమే ఉన్నాయి!

వీటిలో ఒకటి రాజధానిలోనిది. తక్కినవి రెండూ ఆంధ్రప్రాంతంలోనే ఉన్నాయి, అందులోనూ సర్కారు ప్రాంతంలోనే ఉన్నాయి. [విజయవాడ, విశాఖపట్నం].

రాయలసీమకి విమానాశ్రయం ఏదీ?!

వీలయినంత త్వరలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు రాయలసీమకి కనీసం ఒక విమానాశ్రయం అయినా ఏర్పాటు చేయించాలి.

వీలయితే కర్నూలు లేక అనంతపురంలో ఒకటి ఏర్పరచాలి.

తిరుపతిలో ఒకటి ఏర్పరచటం మాత్రం అత్యవసరం.

ప్రస్తుతం మదరాసు హైదరాబాదుల మధ్య రోజుకి రెండు విమానాలు వెళ్లి వస్తున్నాయి. ఇవి నేరుగా వెడుతున్నాయి.

మధ్య ఈ ఊళ్లలో ఆగి వెళ్లినా హైదరాబాదు నుంచి బొంబాయి వైపుకీ, విశాఖపట్నం వైపుకీ, ఢిల్లీ వైపుకీ కూడా కనెక్షన్లు ఇవ్వవచ్చు.

[illegible] [నంగనూరు]

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 5—6—'70
శ్రీసాధారణనామ సం॥ జ్యేష్ఠ మా॥ శుద్ధ పాడ్యమి

సంపుటము : 63 సంచిక : 38

స్థాపితము :
1908

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1

పోస్టు ద్వారా

సంవత్సర చందా	26.00
6 మాసముల చందా	13.00
3 మాసముల చందా	6.50

విషయానుక్రమణిక

ముఖచిత్రం:
హిందీతార 'బబిత'


నక్సలైట్ల అల్లర్లు
విద్యార్థుల అల్లర్లు
ప్రాంతీయ వివాదాలు
మత విద్వేషాలు
అక్రమ ప్రవర్తన
సారవంతమైన భూమి
అసంతృప్తి
రెండు శతాబ్దాల పథకం- గ్రామాల్లో నీళ్లులేవు
వడదెబ్బ
కమ్యూనిస్టులు, మతోన్మాదులు మనల్నివేరు చేస్తున్నారంటావే!
మతోన్మాదుల అల్లర్లు
నక్సలైట్ల అల్లర్లు
అవును, అధికార యుతమైన అభివృద్ధికి వ్యతిరేక ప్రచారం చేశాను. నీలాగే!

మనదేశాన్ని ముంచేస్తున్న మతోన్మాదులు

రెండు తెగులు దేశాన్ని బాధుతున్నాయి. అందులో ఒకటి 'కమ్యూనిజమ్'. రెండవది, 'కమ్యూనలిజమ్'. మతోన్మాదాన్ని సమూలంగా నాశనం చెయ్యాలని ప్రధాని శ్రీమతి గాంధి కంకణం కట్టుకున్నారు. లోక్‌సభలో ఆ విషయం మీద దండయాత్ర చేశారు. అందులో జనసంఘాన్ని నాజీయిజానికి ప్రతిరూపమని వర్ణించారు. మహారాష్ట్రలో అల్లర్లకు బలైపోయిన ప్రాంతాన్ని కూడా ఆమె దర్శించారు. ఫక్రుద్దీన్ ఆలీఅహ్మద్ కూడా ఆమెతో పాటు కొన్ని ఫోటోల్లో దిగారు. ఎవరైనా ఒక ముసల్మాను ఆమెతో కలిస్తేనే గాని ఆమె పర్యటనకి అర్థం లేకుండా పోతున్నదిప్పుడు. ఇది రహస్యమేమీకాదు. ఇండస్ట్రియల్ డెవలెప్‌మెంట్ మంత్రిగారికి బొంబాయిలో అసలు సన్నిహిత సంబంధాలు లేవు. అస్సామ్‌ని విడిచిపెట్టేస్తే ఆయన్ని గుర్తించేవారే వుండరు. అంతెందుకు? ముసల్మానుల్లోనే చాలమందికి ఆయనెవరో తెలియదు! పార్లమెంటు సంగతి సరేసరి. ఆయన వున్నట్టే తెలియదు! మరి ఆయన కేంద్ర మంత్రి గారయ్యారు! ఇదెలా సాధ్యం? మామూలుగానే నెహ్రూగారి కుటుంబంలో బంధుత్వం వుంది గనక ఆయన గారికి మంత్రివర్గంలో చోటు దొరికింది. ఇదే అసలైన మార్గం!

మతోన్మాదం సహించరానిది

మహారాష్ట్రలో పర్యటిస్తూ ప్రధానమంత్రి గారు అల్లర్లకు కారణమైన వారిని శిక్షించి తీరాలి— అన్నారు. చాలా సొబగైన మాట. పురుషుల్ని, స్త్రీలని, చిన్నపిల్లల్ని రక్తంలో తడవడం, ఇళ్లను తగలబెట్టడం లాంటి దుశ్చర్య సహించరానిది. కేవలం మతోన్మాదం ఇంతటి ఘోర పరిణామానికి దారితీసింది అంటే ఎంతో విచారించవలసిన విషయం.

అప్పటి నుంచి కాశ్మీరీలు ముందుకువచ్చి ఆర్. ఎస్. ఎస్.ని, జనసంఘాన్ని రద్దు చెయ్యాలని గొడవ పెడుతున్నారు. ప్రధానమంత్రి అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రుల్ని సమావేశపరచి మతోన్మాదాన్ని అరికట్టడానికి తగు ప్రయత్నాలు చెయ్యాలని ఘాటుగా చెప్పారు.

కాంగ్రెసులో శాంతిభద్రతలు

లోక్‌సభలో చర్చ వివతగింది. శాంతిభద్రతల విషయం తీసుకుంటే— దేశంలో దాని పరిస్థితి మాట అటుంచి— కాంగ్రెసు పార్టీలోనే 'శాంతి— భద్రత' అనే వాటికి అర్థం లేకుండాపోయింది. కేంద్రం బలహీనమైపోయింది. మళ్లీ పార్టీని పునరుజ్జీవింప జెయ్యాలని ఇందిరా కాంగ్రెసు కమ్యూనిస్టుల్ని, డి. ఎం. కె. వారిని, అకాలీలను కూడగట్టుకున్నారు. ఈ సరికొత్త కాంగ్రెస్ పాత కాంగ్రెసును తుడిచి వెయ్యాలని ప్లాను. సమూలంగా ఆకులూ కొమ్మలతో సహా పాతకాంగ్రెసును సరి చెయ్యాలని చూస్తున్నారు.

పెచ్చు పెరిగే ఉద్యమాలు

ఇటువంటి సందర్భంలో నానాటికీ ఉధృతమైపోతున్న నక్సలైట్ల దారుణ హింసాకాండని ఎలా రూపుమాపగలుతుంది? పైగా ఢిల్లీ యూనివర్శిటీలో కమ్యూనిస్టుల ఎదుట చేతులు కట్టుకొని నిలబడవలసిన పరిస్థితి వచ్చింది. 'భూమిలేని వాళ్ళకి భూమిని ఇవ్వాలి' అనేది కమ్యూనిస్టు సిద్ధాంతాలలో ఒకటి. దాన్ని డాంగేగారు బలపరిచారు. దేశవ్యాప్తంగా ఒక ఉద్యమం బయలుదేరింది.. కిసానులు, ఆదివాసీలు బంజరు భూముల్ని ఆక్రమించుకుంటున్నారు. అందుకు ఉద్యమకారులు సాయపడుతున్నారు.

భూముల పంపకం

పెద్ద పెద్ద లాండ్‌లార్డుల వద్ద పూరికే పడి వున్న భూముల్ని వీరు సారవంతం చెయ్యాలనే విషతో ఆక్రమించుకుంటున్నారు. అప్పుల రూపంగానూ తదితర రూపాలలోను లాండ్‌లార్డుల వశమైపోయిన తమ భూముల్ని తిరిగి ఇవ్వాలని ఈ తెగ మనుష్యులంతా ఆతర్వాత మరో ఉద్యమం లేవవచ్చు!

జమీందారుల దగ్గర, వ్యాపారుల దగ్గర,సంస్థల అధీనంలోను వున్న భూమిపై ఆగస్టు 9 నుంచి తిరోదయాలు కురుస్తాయి.

మేలో ఈ ప్రకటన జరిగింది. భూమి అనేది రాష్ట్రానికి సంబంధించిన వ్యవహారం. ఈ సమస్యని రాష్ట్రాలకే విడిచి పెట్టేస్తే, కేంద్రం తెలివితేటలు బహిర్గతం అయి వుండేది.

మైనారిటీ వర్గాల పరిస్థితి

మైనారిటీ వర్గం వారికి కూడా భూములున్నాయి. ఉత్తరప్రదేశ్‌లోను, బీహారులోను, ముసల్మానులకు భూములున్నాయి. పాతకాంగ్రెసు అధీనంలో వున్న ప్రభుత్వాల జోలికి వెళ్ళకుండా కమ్యూనిస్టులు ఇందిరాగాంధికి సాయం చేస్తున్నట్టు ఏ ముఖం పెట్టుకు చెప్పుకోగల్గుతారు?

ఢిల్లీలో పోలీసుశాఖ వద్ద నక్సలైట్ల ఫోటో లున్నాయట! కాని, కొంతమంది అమాయకులు బలైపోతేనే గాని వారు చర్య తీసుకోరట!

ఎన్నికల భయం

జనరల్ ఎన్నికలు దగ్గరవుతున్నాయి. పార్లమెంటులో శ్రీమతి గాంధి ప్రభుత్వాన్ని డి.ఎం.కె., కమ్యూనిస్టులు రక్షించారు అన్న మాటలో ఎంత యదార్థముందో త్వరలో తెలిసిపోతుంది. శ్రీమతి గాంధి పార్లమెంటును రక్షిస్తు కమ్యూనిస్టులూ కాదు, డి. ఎం. కె. కాదు, బి. కె. డి. కాదు. మాధ్యంతరికి ఎన్నికల భయం! పార్లమెంటులో ఏ సభ్యుడూ ఎన్నికలు కావాలని అనుకోవడం లేదు. వారికి ఎన్నికలంటే పీడకలల్లా నిపిస్తున్నాయి. జనరల్ ఎలక్షన్లంటే డబ్బుతో పని. జూదం లాంటి పని! రాజకీయ పార్టీలని భయపెట్టేది కమ్యూనిజమూ కాదు కమ్యూనలిజమూ కాదు— జనరల్ ఎలక్షన్లు! కమ్యూనిస్టుల భూమి ఆక్రమణ, నక్సలైట్ల చర్యలు, మతోన్మాదుల దారుణాలు, గోవధ నిషేధాందోళన లాంటి భయంకర సత్యాలు ఎన్నికల్ని భూతాల్లా చుట్టేస్తున్నాయి. ఇది మతోన్మాదాన్ని సమర్థించి చెప్పడంకాదు గాని, ముస్లిం వోట్ల సంపాయించుకోడానికి కమ్యూనిస్టులు నానా అగచాట్లూ పడుతున్నారు. ఉదాహరణ కావాలంటే— శ్రీమతి అనఫారీ గారు ముసల్మానుల్ని సావధానపరిచేందుకు బొంబాయి ఎందుకు పరుగెత్తుకు రావలసివచ్చిందో ఆలోచిస్తే చాలు అర్థమైపోతుంది.

పార్టీల రద్దు సమస్య

కొత్త కాంగ్రెసు ముందు ఒక పెద్ద కష్టతరమైన కార్యం వుంది. జాగ్రత్తగా పరిష్కరించుకోకపోతే హిందూ వోట్లకి రుణం చెల్లిపోయినట్టే. జనసంఘాన్ని, ఆర్. ఎస్. ఎస్.ని రద్దు చేయడమంటే మాటలు కాదు. 'జమయిత్— ఉల్— ఉల్మా— ఎ— హింద్', ముస్లింలీగ్, అకాలీదళ్ లాంటి వర్గాలు కూడా మతాలకు చెందినవే మరి!

ముసల్మానుల నిజాయితీ

ముసల్మానుల గురించి చెప్పవలసి వస్తే వారిని పెద్దవారుగా చిత్రించలేం. వారు తొందరగా కోప్పడతారు కాని, ఆ కోపానికి తగిన కారణం కూడా వుంటుంది. రాజకీయాల్లో తలదూర్చిన ముసల్మానులు రాజకీయాలకు తరచుగా బలై పోతూ వుంటారు. మైనారిటీ వర్గాల్ని భా తీయులుగా చెయ్యడానికి ముసల్మానుల కంటె కమ్యూనిస్టులకు ఎక్కువ కంటగింపుగా వుంది.

కారణం ఏమిటి? భారత—పాకిస్తాన్ యుద్ధ సందర్భంలో ముసల్మానులు భారతదేశం తరపున నిలబడ్డారు. పుట్టిన దేశంపై వారిభక్తి ప్రపత్తుల్ని చెప్పడానికి ఇంత కంటే నిదర్శనం ఏం కావాలి?

హిందూ ముస్లిం సమస్య

హిందూ, ముస్లిం సమస్యని గాంధియతత్వంతో విడగొట్టలేం. క్రియాత్మకమైన రాజకీయాలు వున్నప్పుడే అది సఫలమవుతుంది.


పార్లమెంటులో ప్రశ్నల సంగతి చూద్దాం. షెడ్యూల్డ్ జాతు గురించి అడగని వారం ఎక్కడుంది? తాజా ప్రశ్న ఏమిటీ అంటే ఒక్క హరిజన్ గవర్నరుగానీ, హరిజన్ అంబాసిడర్ గాని వున్నారా? అని. అలీఘర్ యూనివర్శిటీలో సత్యభద్రుల సంగతి ఏమిటి? అనేది అస్తమానూ వినపడే ప్రశ్న. భారతదేశం డబ్బుతో చదువుకున్న ముసల్మానులకు ఉద్యోగా సంగతి ఏమిటి? అని.

వెనక్కి తిరిగి లెజిస్లేచర్‌ని చూస్తే—అందులో ముసల్మానులు గాని, మైనారిటీ వర్గాలుగాని ప్రత్యేకతలు కావాలని కోరుకోలేదు. లెజిస్లేచర్‌లో గాని, సర్వీసెస్‌లో గాని భారతదేశ జనాభాలో ముస్లిముల క్రయిస్తవుల సంఖ్యని దృష్టిలో వుంచుకోలేదు.


జాతికి కీడు

ముసల్మానులు, క్రయిస్తవులు లాంటి మైనారిటీ వర్గాల పరిస్థితిని చూస్తుంటే ఒక విషయం అర్థమవుతుంది. కొందరు నాయకుల మనుకునే ముసల్మానులు తక్కువ తెగకి అన్యాయం చేస్తున్నారు. వారు పాకిస్తాన్ ముస్లిములతో వివాహ సంబంధాలని మాత్రమే కోరుకుంటున్నారు. జిన్నా ముస్లింలీగ్‌ని చాలమంది అనుసరిస్తున్నారు. పాకిస్తాన్‌తో ఇలాంటి సంబంధాలున్న గొప్పవారి వల్లనే తక్కువనిజాయితీ గల జాతి కంతటికీనేడు కీడు జరుగుతున్నది.

ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ లాంటి మనుష్యులా శ్రీమతి గాంధికి సలహాదార్లుగా వుండకూడదు. ఆయన సంబంధాలన్నీ పాకిస్తానుతోనే వున్నాయి. అలాంటి సంబంధాలు లేని సజ్జనసాంగత్యం దేశ భవిష్యత్తు దృష్ట్యా శ్రీమతి గాంధికి అత్యవసరం.







చంద్రుడిమీద నడవగల్గడం పెద్ద ఆశ్చర్యమేం కాదు. ఆర్మ్‌స్ట్రాంగ్‌ని వచ్చి గాలిదేవరపాలెం రోడ్లమీద నడవమనండి చూద్దాం!

మనిషి చంద్రుడిమీద నడవగల్గిన విజ్ఞానాన్ని సాధించినా, గాలిదేవరపాలెంలో రోడ్లు అంత నికృష్టంగా ఉన్నాయా? అని అడగొచ్చు. అమెరికాలో విజ్ఞానానికి గాలిదేవరపాలెం బాగోగులికి అస్సలు సంబంధంలేదు.

ఆ వూళ్లో కోట్లకు పడగలెత్తినవాళ్లు ఉన్నారు. కూటికి అంగలార్చేవాళ్లూ ఉన్నారు. అలానే అతివృష్టి, అనావృష్టి ఆ వూరికి కొత్తేమీకాదు. వర్షంపడి వారం రోజులయింది; రోడ్లమీద మట్టి కొట్టుకుపోయి కంకరరాళ్లు మిగిలాయి. ఎండలు మొదలెట్టాయి. ఇక ఆ రోడ్ల తీరు చంద్రోపరితలంకన్నా అన్యాయం. ఆ వూరి సౌభాగ్యాన్ని ప్రజల అభ్యుదయాన్ని వర్ణించడానికి ఉదాహరణగా ఈ రోడ్డొక్కటేచాలదూ? రోడ్లమీదే వూరి సంగతి తెలిసిపోయింది గనక వూళ్లో దాకా వెళ్లొద్దు...

పిల్లలు గుంపులు గుంపులుగా బళ్లోకి వెళ్తున్నారు.

పుస్తకాల సంచులు భుజాలమీద వేళ్లాడేసుకుని ఉల్లాసంగా నడుస్తున్నారు. ప్రతి పిల్లవాడిచేతిలోనూ ఏదో ఒక ఆట వస్తువు ఉంటూనేవుంది. దానితో ఆడుకుంటూ, మరికొంతమంది పిల్లల్ని ఆ వస్తువుతో ఆకర్షిస్తూ, హాయిగాగెంతుతూ వెళ్తున్నారు. కొందరు పరుగెడుతున్నారు. ఇంకొందరు వాళ్లని పట్టుకోడానికి పరుగెడుతున్నారు. ఎడతెగని కబుర్లు! ఆడుతూ, పాడుతూ ఒకటేగోల! అబ్బ...ఎంతకులాసా? ఎంత ఉత్సాహం!

ఒక కుర్రాడు రోడ్డుమీది కొబ్బరిపుచ్చెని బంతిలాగా తన్నాడు. క్షణంలో 'అమ్మా' అని కాలు పుచ్చుకుని కూలబడిపోయాడు. కూడా వస్తున్న యింకో కుర్రాడు అతని కాలు పట్టుకు చూశాడు. రక్తం! కొబ్బరి పుచ్చెని తన్నడంలో రోడ్డుమీది ఎర్ర కంకర్రాయి కాలికి తగిలింది. దెబ్బ తగిలినవాడు బాధతో ఏడుస్తుంటే—రెండోవాడు చిట్లి రక్తంకారేచోట యింత యిసక పోశాడు. వాళ్లకు తెలిసిన ఫస్టెయిడ్ అదే! మంట పుట్టి వాడి ఏడుపు ఇంకాస్త ఎక్కువయింది.

దూరంగా గణగణమంటూ బడి గంట!!

అంతే, వెంటనే యిద్దరూ పరుగు లంకించుకున్నారు.

'కాలికి దెబ్బ తగిలి రకతం కారింది గందా, ఇప్పటిదాకా యేడుస్తూనే ఉన్నాడు. మరా యేడుపంతా యాడ కెల్లింది? బడి గంట వినగానే ఒకటే పరుగు, ఒకటేపరుగు! బడి గంటలో అంత బ్రమ్మానందం వుంది కాబోలు! సదువులో అంత సరదా వుంది కాబోలు!'

అనుకున్నాడు, అక్కడే పశువుల్ని కట్టేసే గుంజకి ఆనుకుని నిలబడి చూస్తున్న యెంకటేశు.

చిరిగిపోయి లాగూ దిగజారిపోతావుంటే దాన్ని వో చేత్తో ఎగదోసుకుంటున్నాడు. అదీ బాగా మాసిపోయివుంది. చొక్కా లేదు. వళ్లంతా బూడిదగొట్టుకుపోయివుంది. శుభ్రంగావుంటే ఏ చాయలోవుండేవాడోగాని, యిపుడుమాత్రం వాడి శరీరం రంగు—బూడిద రంగు. కాళ్లు ఏనాడూ కడిగిన పాపాన పోలేదేమో. నల్లగా నిగనిగలాడుతూ మాడర్న్ ఆర్ట్‌లాంటి తెల్లని చారలు కనిపిస్తున్నాయి. మోకాళ్లనుంచి మడంవరకు,

వర్షాలు పడక నెరదలు తీసిన పొలంలా వుంది!

అన్నమాటం ముక్కు ఎగ బిలుస్తున్నాడు. గోళ్ళు కొరుక్కోవడంలో లీనమైపోయి అలానే బళ్ళోకి వెళ్ళే పిల్లల్ని కన్నార్పకుండా చూస్తూ గుటకలు మింగుతూ నిలబడ్డాడు.

యెంకటేశు కిది నిత్యకృత్యం. వాడికి బడి అన్నా, బడి గంట అన్నా, బళ్ళోకివెళ్ళే పిల్లలన్నా ఎంతో సరదా. బడి గంట కొడుతుంటే అందులో వాడికి పసందయిన సంగీతం వినిపిస్తుంది. బడిపిల్లల్నిచూస్తుంటే పండగంతటి సంబరపడి పోతుంటాడు.

ఏ పనిలో మునిగివున్నాసరే, అది మానుకుని బడి గంట ఇంకాసేపటిలో కొడతా రనగా వాకిట్లో గుంజ కానుకుని నిలబడి పిల్లల్ని చూస్తూ వుండడం వాడి అలవాటు.

అప్పుడే బుల్లబ్బాయిగారి కారొచ్చి రోడ్డు మీదాగింది.

బుల్లబ్బాయిగారిని చూస్తూ గుంజ వెనక్కి వెళ్ళిపోయి ఆయన్ని దొంగచాటుగా తొంగి చూడడం మొదలెట్టాడు.

బుల్లబ్బాయిగారు బడి కట్టించడానికి డబ్బిచ్చారని, అందుకు బడి పేరు కూడ ఆయన తండ్రిగారిపేరు మీదనే వున్నదని యెంకటేశు విన్నాడు.

బుల్లబ్బాయిగారంటే — ఎంతెంతటి వాళ్ళూ పిల్లల్లాఅయిపోయి భయభక్తులతో ఆయన ముందు చేతులు కట్టుకు నిలబడతారు. ఒక కారూ లారీవున్న ఆయన గొప్పవాడుకాక మరేమవుతాడు? వూళ్ళోవున్న వాళ్ళందర్నీ పందేళ్ళు పోషించగలిగినంతటి డబ్బు ఆయన దగ్గరుందని అందరూ అంటుంటారు. ఆయన మనిషి చూస్తే చాలా పీలగా వుంటాడు. రవుడీ జగ్గన్న ఎంతటి బలవంతుడనీ? ఒకసారి రెండాబోతుల ముక్కుకి తాడేశాడు! వూళ్ళోవాళ్ళంతా వాడి పేరు చెబితే హడలి చస్తారు. అలాంటి రవుడీ జగ్గన్న కూడా ఆయనగారి ముందు మాస్టారిముందు చదువుకునే పిల్లాడిలా అయిపోయి వొో ఒంకర్లు తిరిగి పోతుంటాడు. అడుగో జగ్గన్న! లారీలోనుంచి దిగాడు. వచ్చి బుల్లబ్బాయిగోరితో మాట్లాడుతున్నాడు. అలా మాట్లాడుతున్న జగ్గన్ననీ బుల్లబ్బాయిగోరినీ చూస్తుంటే యెంకటేశుకి నవ్వొచ్చింది. ఆబోతు ముందు చిట్టెలుకలా వున్నారు బుల్లబ్బాయిగారు.

ఈ వూహ రాగానే యెంకటేశు పెదాల మీద చిరునవ్వు తొణికిసలాడినది.

డబ్బు ముందు ఎంత లావుపాటి బలమున్న మనిషన్నా బలాదూరే కామోసు!

ఆయన చెప్పినదానికల్లా తలాడిస్తూ హడావిడి చేస్తున్నాడు జగ్గన్న. లారీలో నుంచి చాలామంది మనుషులు దిగారు.అందరి చేతుల్లోనూ పారలూ గునపాలూవున్నాయి.

ఇదంతా చూస్తున్న యెంకటేశుకి కాస్త ఉత్సాహ మొచ్చింది. ఇవ్వేళ ఏదో విశేషమే వుండిఉంటుంది. ఎప్పుడూ దిగని బుల్లబ్బాయిగోరు రోడ్డు మీద కారు దిగారు. వెనకాల లారీలో మనుషులు! చోద్యంగా చూస్తూ నిలబడ్డాడు.

జగ్గన్న వాళ్ళకి పనులు పురమాయించ సాగాడు. కొందరు పారలూ, గునపాలూ తీసుకుని రోడ్డు చదును చేయడం ఆరంభించారు.

కొంతర్థమైంది యెంకటేశుకి. 'రోడ్డు బాగు చేస్తున్నారన్నమాట!' వాడిలో ఉత్సాహం రెట్టింపయింది.

రోడ్డు బాగు చెయ్యడమనేది వాడు పుట్టాక ఎరుగడు. పెద్ద వింతని, విడ్డూరాన్ని చూస్తున్నట్టుగా పరికించసాగాడు.

'యింక రోడ్డంతా నున్నగా ఉంటుందన్నమాట! గోతులూ గొప్పులూ ఉండవు. భలే! గోలీకాయలు నున్నటి రోడ్డు మీద స్రరున దొర్లిపోతాయి. ఇంచక్కా ఆడుకోవచ్చు. పాపం, బడి పిల్లలు రోజూ ఆ రోడ్డు మీద నడవడానికి ఎంత బాధ పడతున్నారో?

'వర్షాకాలంలో అయితే మోకాల్లోతు వూబిలో పడతా లేత్తా యెల్తుండేవోళ్ళు. ఎండాకాలమైతే సరేసరి, కాళ్ళకి దెబ్బ తగలని పిల్లోడేలేడు. పోనీలే పాపం ఇంక ఆ బాధుండదు బుల్లబ్బాయిగోరు ఎంత మంచోరు. ..'

ఇలా నున్నగావున్న రోడ్డు మీద పుస్తకాల సంచీ తగిలించుకొని హుషారుగా బడి కెళ్తున్న పిల్లల్లో తనూ ఒకడుగా వూహించుకుని కలల్లో తేలిపోసాగాడు యెంకటేశు.

అంతలో వాడికి మరో వింత దృశ్యం కనిపించింది. యెంకటేశు తండ్రి నర్సిగాడు ఇన్ని రంగు కాయితాల్ని తెచ్చి ముందేసుకుని కత్తిరిస్తూ కూర్చున్నాడు. కొందరు రోడ్డు కిరువైపులా గెడలు పాతుతున్నారు.

'అంటే ఈ రంగు కాయితాల్ని జెండాలుగా చేసి రోడ్డుకి అవైపునా ఈవైపునా కడతా రన్నమాట....అమ్మబాబో.....!'

అనుకున్నాడు. వాడిలో సంతోషం ఉరకలు వేస్తోంది.

'ఏంటబ్బా యియ్యాల? అంత అర్జంటరంగా ఏం పండగొచ్చి పడిందని ఇంత సరంజామా సేత్తున్నారు..' అనుకున్నాడు విషయం అర్థంకాక.

నెమ్మదిగా అడుగు లేసుకుంటూ నర్సిగాడి దగ్గరి కెళ్ళాడు. కాస్సేపు అతను చేస్తున్న పనినే పరిశీలనగా చూస్తూ నిలబడ్డాడు. అలా కత్తిరించాలని యెంకటేశుకి ఉందిగాని ఎలా? తనని కత్తిరించనివ్వరు. ప్రక్కనే మరొకడు—కత్తిరించిన జెండాలకి పేస్టు రాస్తున్నాడు. వాళ్ళు మాట్లాడే మాటల్ని బట్టి కొంత వూహించగల్గాడు.

'బడికి ఏదో పండగరోజంట. అందుకని ఎంతో దూరంనుంచి మంత్రిగోరు పని గట్టుకు వత్తన్నారంట! అమ్మబాబో...... మంత్రిగోరే. అందుకేనన్నమాట యింత అడావుడి. మంత్రిగోరంటే ఎలా ఉంటారు? రాజుగోరికయితే కిరీటం, బంగారంబట్టలూ వుంటాయట. మరి మంత్రిగోరికి కూడా కిరీటం ఉండి ఉండాల....బంగారం బట్టలు కాకపోతే యెండి బట్టలన్నా ఉండిఉంటాయి. ఆయన బల్లో పిల్లలకోసం వత్తన్నారన్న మాట....! నేను కూడా చదుముకోడానికి యెళ్తే మంత్రిగోరు నన్ను కూడా సూసేవోరుగందా....'

అనుకున్నాడు యెంకటేశు వో బాధ పడిపోతూ. 'జెండాలకి పేస్టన్నా రాయనిస్తే బాగుండును.' అని ఉవ్విళ్ళూరుతూ పేస్టున్న గిన్నె దగ్గర కెళ్ళి కూర్చున్నాడు. అటూ యిటూ చూసి పేస్టుని గిన్నెలోనుంచి తీసి ఒక జెండా కాయితానికి రాయసాగాడు. ఆ డ్యూటీలోవున్న సోమిగాడు యెంకటేశుని చూసి నర్సిగాడితో ఫిర్యాదు చేస్తూ.

"యేరో నర్సిగా...మీవోడు పెద్దోల్లల్లో కలిసిపోయేడు. ఇంకేం, నీకు రెండు సేతులా తిండే...' అన్నాడు యెకసెక్కెంగా

నర్సిగాడు యెంకటేశునిచూశాడు.చూసి

వీరాంతం ఉగ్రుడై పోయాడు.

"నాయాల. తగలడ్డావేంరా ..పోతావా కత్తిసిరేయమంటావా .... పీక తెగి గిల గిల్లాడాల. పోతావా పోవా....'అని గదించాడు.

యెంకటేశు బిక్క చచ్చిపోయి రాసున్న పేస్సుని చేతినే ఉంచేసుకుని లేచిపోయాడు. అక్కడినుంచి తప్పుకొని యథాస్థానంలో గుంజకానుకుని—చేతి కంటుకున్న పేస్సుని ఆ గుంజకి రాసూ నిలబడ్డాడు.

బుల్లబ్బాయిగారు జగ్గన్నకి ఏవేవో సూచన లిచ్చేసి కారులో రయ్యిన వెళ్ళి పోయారు.

స్పీడుగా వెళ్ళిపోయిన కారు లేపిన దుమ్ము కొండంత ఎతున లేచింది. ఆ దుమ్ము యెంకటేశు ముక్కులో దాకా వెళ్ళింది దానిపీలుసూ 'ఎంత కమ్మగా ఉంది!' అనుకున్నాడు దానిని యింకా యింకా ఎగపీలుసూ. ఆ అనుభూతిలో అలాగే ఎంతోసేపు ఉండిపోయాడు.

* * *

రోడ్డంతా యిపుడు ఎంతో చదునుగా వుంది. శుభ్రంగా తయారయ్యింది. ఇరువైపులా కట్టిన రంగుకాయితాలూ, రోడ్డుకి కొత్త అందాన్ని కూర్చాయి. ఎక్కడ బడితే అక్కడ తోరణాలు, జెండాలు. ఇవన్నీ రోడ్డుకి అదో రకమైన వాసనని కూడ తెచ్చిపెటాయి.

'రోడ్డు యింత బాగ తయారు చేస్తే బడి యింకెంత అందంగా అలంకరించి

చదువు

ఉంటారో అనుకున్నాడు యెంకటేశు.

ఆ రోజు పిల్లలంతా దేవతల్లా కనిపించారు. ఎప్పుడూలేని ఆనందం సంతోషం వాళ్లల్లో వ్యక్తమవుతోంది.

'స్కూల్ డే' అవడంతో అంతా మంచి మంచి బట్టలేసుకుని శుభ్రంగా నీట్‌గా ముస్తాబయి వెళున్నారు

పిల్లలేకాదు, పెద్దవాళ్ళు కూడా బడిలో జరిగే పండుగ వేడుకని చూడ్డానికి మంత్రిగార్ని చూడ్డానికి వెళున్నారు .

కాస్సేపటిలో పెద్ద రణగొణధ్వని ఆరంభమయింది.

'వచ్చేసున్నారు ..... వచ్చేసున్నారు...'

అంటూ పిల్లలంతా హడావిడిగా పరుగెత్తుకుంటూ బడికేసి వెళ్ళిపోతున్నారు.

'అంటే మంత్రిగో రొస్తున్నారన్నమాట! యెల్లేది ఇలాగేగదా... నేను సూడొచ్చును. .'

అనుకుంటూ రోడ్డుపైకి వచ్చాడు యెంకటేశు

దూరంగా మంత్రిగారి కారు కనిపించింది. చుట్టూ జనం. బోలెడంత మంది జనాన్ని రెండు పాయలుగా కోసూ మంత్రిగారి కారు నెమ్మదిగా వస్తోంది. జనం మంత్రిగార్ని చూడ్డానికి తొక్కిసలాడిపోతున్నారు.

కారు యింటిముందుదాకా వచ్చింది. మంత్రిగారిని చూడ్డంపోయె, కనీసం ఆయన కారుని చూడ్డానికయినా, ఆయన కారు లేపిన ధూళిపీల్చడానికయినా అవకాశం లేకపోయింది యెంకటేశుకి!

ఎలాగయినా పరుగెత్తుకెళ్ళి జనం — మధ్యకు చొచ్చుకుపోయి మంత్రిగార్ని చూడాలనుకున్నాడు. ధైర్యంచేసి జనం మధ్యకి వెళ్లబోయాడు. ఏమీ లాభంలేకపోగా క్రిందపడినపుడు మోకాళ్ల చిప్పలు రాసుకుపోయాయి.

కారు దూరంగా వెళ్ళిపోయింది. బెల్లం ముక్కని పట్టిన చీమల్లా జన సందోహమూ దాంతోపాటు తరలి వెళ్ళిపోయినది.

ఒంటరిగా బిక్కు బిక్కుమంటూ దిగబడిపోయాడు యెంకటేశు.

బడిలో జరగబోయే ఉత్సవాన్ని చూడ్డానికి ఎంతోమంది తరలి వెళున్నారు.

'తనుమాత్రం ఎందుకు వెళ్లకూడదు?'

వెంటనే గేటుదగ్గర మీసాల సామి జ్ఞాపకమొచ్చి ఒళ్లు జలదరించినది.

'అమ్మబాబో'... 'అనుకున్నాడు.

బడి చూడ్డానికి వెళ్తూ ఒకసారి మీసాలా సామిచేత తన్నులు తినడం జ్ఞాపకమొచ్చి కళ్లనీళ్లు నింపుకున్నాడు. తనకా అదృష్టం లేదని!

చాలమంది జనం వెళుతున్నారుగా. ఇవ్వేళ ఫరవాలేదు జనాన్ని చాటు చేసుకుని దొంగ చాటుగా లోపలికి వెళ్లిపోవచ్చునని కూడా అనుకున్నాడు.


ఎన్నాళ్ళినుంచో వున్న ఒక్కగా నొక్క కోరిక బడిని తనివితీరా చూడ్డం. అదీ తీరిపోతుంది. పనిలో పనిగా మంత్రిగారిని కూడా చూసెయ్యొచ్చు. ఎంతమంచి అవకాశం? వెళ్తే ఎంత బాగుండును?

అంతలో బడిగంట గణగణ లాడింది. ఆ మోత ఎప్పుడూ యెంకటేశు చెవులకి వినిపించేదే. అయినా, ఆ రోజు ఏదో మధురమైన స్వరం ఆ ధ్వనిలో వినిపించింది.

'ఏమైనా సరే యెళ్ళి తీరాలి' అనుకున్నాడు నిశ్చయానికివస్తూ.

ఒకసారి కిందనుంచి పైదాకా తనను తాను చూసుకున్నాడు. నిరుత్సాహపడ్డాడు. జారిపోతున్న లాగూను అదిమి పట్టుకుని ముందుకు సాగబోయాడు.

"యారా....యాబ్రాసి సచ్చినోడా ..... పేడ కల్లు తియ్యమని ఎంతసేపయిందిరా సెప్పి ...గుంజకాడ అట్టాగే బిగుసుకుపోయావేంది..'...'



అలాగో యెంకటేశు కాళ్ళు పెట్టి కొని వంగదీసి రెండు గుద్దింది ఇచ్చి.

యెంకటేశు కిమ్మనలేదు. గుడ్ల నీళ్ళు గ్రుక్కుకుని పేడకళ్ళనితీసి తట్టలో వెయ్యసాగాడు.

ఇచ్చి యెంకటేశుకి తల్లి. ఆ తల్లికి నలుగురు కూతుళ్ళున్నారు. నర్సిగాడికి వీడొక్కడే మొగపిల్లాడు. పిల్లాడు ఒకడయినందుకైనా వాడిమీద అపేక్ష కనబరచడు నర్సిగాడు. గంజే పరమాన్నమనుకుని జీవించేవాళ్ళకి ప్రేమ, అపేక్షలాంటి పదాల అర్థాలు వెదుక్కునేందుకు సమయమెక్కడుంటుంది? రెక్కాడితేగాని డొక్కాడని పరిస్థితి. ఎంతసేపూ పని, తిండిగింజల యావేగాని సంతానం, సుఖం, సంతోషం లాంటి వాటిజోలికి పోవు నర్సిగాడి ఆలోచనలు. ఒక్క పిల్లో పిల్లాడో అయితే వాళ్ళ బాగోగుల గురించి ఎప్పుడన్నా—కనీసం కునుకుతీసే ముందయినా ఆలోచించి ఉండేవాడేమో! కాని ఒకదాని తర్వాత మరొకర్తె వరసగా అయిదేళ్ళలో నలుగురు ఆడపిల్లలు. చిన్న దింకా పాలు తాగుతోంది. వున్న తీరికలోని ప్రేమ కాస్తా చిన్న పిల్లల కోసమే ఖర్చయిపోతే యింక యెంకటేశుకేం మిగుల్తుంది పాపం!

అందుకే నిండా ఏడేళ్ళు నిండని యెంకటేశు నర్సిగాడి దృష్టిలో చేతికందొచ్చిన బిడ్డ!

ఉదయమే లేవడం, పిల్లల్ని ఆడించడం, దూడల దగ్గర శుభ్రం చెయ్యడం. వాటిని మేతకు తోలుకెళ్ళడం. మళ్ళీ గోధూళి వేళ యింటికి రావడం. ఎప్పుడో జాము రాత్రికాడ నిద్రపోవడం యెంకటేశు నిత్య కార్యక్రమం. చీటికీ మాటికీ కొట్టు దగ్గరికి పరుగెత్తుకెళ్ళి ఉప్పూ, మిరపకాయ లాంటి చిల్లర సామాన్లు తేవడం, నర్సిగాడికి చద్ది పట్టుకుని పొలం వెళ్ళడం లాంటి పనులు కూడా ఉన్నాయి. ఇంత చాకిరీకి వాడికి ప్రొద్దుట చద్దన్నం, రాత్రి గంజన్నం ఈ రెండు పూటలు తిండి దొరుకుతుంది.

తీరిక దొరికినప్పుడెల్లా చదువు గురించే వాడి ఆలోచన. అలా ఆలోచించినప్పుడు చేసే పొరపాటు పనులకి అడతా తడపా అమ్మ చేత చెప్పు దెబ్బలు వాడికి అలవాటై పోయాయి.

రచయితలకి మనవి

ప్రచురణకి స్వీకరింపబడని తమ రచనలు తిప్పిపంపగోరే వారు ప్రాత ప్రతులతోబాటు తగుమాత్రం తపాలాబిళ్ళలు అతికించిన, స్వంత చిరునామా గల కవర్లు పంపాలి. స్టాంపులు మాత్రం పంపిన రచనలు తిప్పిపంపటం సాధ్యం కాదు. కనుక రచయితలు పై నిబంధనని గమనించ ప్రార్థన. (విడిగా స్టాంపులు అతికించిన, స్వంత చిరునామా కవరు పంపించినప్పటికీ రచనలు తిప్పిపంపటానికి వీలు కాదు.)

సం॥

చదువు

[illegible]
స్తైపోయింది. వాళ్ళమ్మ వాడిని వంటిదాని దగ్గర కాపలావేసి ఆమె మంచి తిగార్ని చూడ్డానికి వెళ్ళింది!

* * *

మామూలుగానే ఆరోజు కూడా దూడల్ని తోలుకెళ్ళాడు యెంకటేసు. వాడి వయసు వాళ్ళు ఇంకా చాలమంది దూడల్ని మేపుతున్నారు. వాళ్ళందర్నీ వదిలి వంటరిగా తీవ్రంగా ఆలోచిస్తూ కూర్చున్నాడు.

"యేరా ...పొద్దుటేల సద్దినేదా సరి పిడిలాగూసున్నావ్" అన్నాడు తోటి జగ్గులు గాడు పలకరిస్తూ.

యెంకటేసు వాడి మాటల్ని పట్టించుకోనట్టు అటు కొంచెం జరిగి కూర్చుని తన ఆలోచనలో తను మునిగిపోయాడు.

"యేరా....మాట్లాడవేందిరా'.. ఇదిగో తినా సరితకాయ తినుకుంటే దొరకాయ మున్సవుగారిసెట్టుది....." అన్నాడు జగ్గులు గాడు. ఒకపక్క పచ్చిన దోర చింతకాయ వాడికి చూపిస్తూ.

యెంకటేశుకి నోరూరింది. చింతకాయ తీసుకున్నాడు. నోట్లో పెట్టుకుని ఒక కణుపు కొరికి.

"యేరా జగ్గా నువు మంత్రిగోర్ని సూశావురా......" అనడిగాడు.

"ఆ సూడక పోవడమేంది...లబ్బ..... అబ్బ ఆయనగోరి టీవి, దర్జా మన బుల్లబ్బాయిగోరికి కూడా లేవనుకో..."

"అలాగా.....కిరీటం అదీ ఉన్నదట్రా.... ఏం బట్ట లేసుకున్నారు.....బంగారానివా— యెండివా."

"శ... యెదవ మొకమా ... మంత్రి గారంటే యేమంటనుకున్నావు. యెండి బట్ట లేసుకుంటారా...? శ.....! నీ కస్సలేవీ తెలవదురా. బంగారు బట్టలే యేసుకున్నారు. ఆయనగోరి కిరికటం ఎంత బాగుందనుకున్నావ్ ..." అన్నాడు చింతకాయ చప్పరిస్తూ జగ్గుగాడు.

"అలాగంటరా.....మంత్రిగోర్ని నువ్వెలా సూడగలావురా.....నిన్ను రానిచ్చేరా......"

యెంకటేశు వేసిన ఈ ప్రశ్నకి సమాధానంకోసం ఆలోచించి, తట్టక—ఉండుండు దూళ్ళు సేలో పడేలా ఉన్నాయి సూసొతా"

అని పరుగెత్తు కెళ్ళిపోయాడు జగ్గులు. వాడు దూడల్ని అదలించనూలేదు. ఏంలేదు. శంద్రిగాడితో మాట్లాడుతూ నిలబడ్డాడు. కాస్సేపటికి శంద్రిగాడు యెంకటేశు దగ్గరికి వచ్చాడు.

వాడిని చూస్తూనే.. ...

"యేరా శంద్రిగా .....నువ్వెప్పుడన్నా బళ్ళో కెళ్ళావురా...." అనడిగాడు యెంకటేశు ఆత్రాన్ని ఆపుకోలేక.

శంద్రిగాడికి అందులో ఏం విచిత్రం కనిపించిందో ఏమో పగలబడి నవ్వడం మొదలెట్టాడు.

"శ ....ఎందుకురా అలా నవ్వుతావ్..? అన్నాడు విసుగ్గా యెంకటేశు.

"మరేందిరా'... మనం బళ్ళోకి ఎలా యెలా మనిరా...నువ్వడిగేది? ఎక్కడయినా పాలేళ్ళు బళ్ళోకి యెళ్ళారేంటి?" అన్నాడు వాడు అమాయకంగా.

(ముగింపు పైవారం)

5—6—70

చరిత్రలో జరగని విశేషాలు!

జాన్ కోర్క్

అమెరికాని కనిపెట్టిన మనిషి కొలంబస్ కాదు, గిల్లొటిన్‌ని నిర్మించిన వ్యక్తి డాక్టర్ గిలటిన్ కాదు — అంటే! తప్పు అన్నట్లు మాత్రం కాదు. రెండూ ఎందరికో తెలియని సత్యాలు (లేదా ఎందరికో తెలిసిన అసత్యాలు కూడా అనుకోవచ్చు...)

'రొట్టె లేకపోతే కేక్ తినమను!' అని ఫ్రెంచిరాణి మేరీ ఆంటోయినెట్ అన్నదని చదువుతాము. ప్రజలు రొట్టెలేక మాడుతున్నారని ఆమెతో ఎవరో అంటే ఇలాగ అన్నది (ట.) అసలు ఈ మాట ఆమె అనలేదు. ఫ్రెంచి విప్లవం జరిగిన 50 ఏళ్ళ ముందు ఫ్రెంచి తత్వవేత్త రూసో ఏదో సందర్భంలో ఏదో ఒక సంపుటను వర్ణిస్తూ వాడిన మాటలు ఇవి!

ఫ్రెంచి విప్లవంలో తలలు తీసి వెయ్యటానికి 'గిలటిన్' అనే యంత్రం వాడారని ఎందరికో తెలుసు, దానిని కనిపెట్టిన వ్యక్తి పేరు కూడా అదే అనుకుంటారు. వారి ఊహ తప్పు! అది కొన్ని వందల ఏళ్ళగా వాడుకలో ఉన్న యంత్రం. (గిలటిన్ తల దాని మొదటి 'బలి' అనే కథకూడా ఉంది. అదీ అబద్ధమే! ఆయన చనిపోయి వచ్చాడు తర్వాత [illegible] ఉన్నాయి...)

ఫ్రాన్స్ నుంచి తూర్పు ప్రయాణం చేస్తే 'ఇనపతెర' అనే మాయామయమైనది ఒకటి ఉంది (ట). ఈమాటంని వాడిన మొదటి మనిషి విన్స్టన్ చర్చిల్ అనుకుంటారు (కొందరు!) మొట్టమొదట ఈ సందర్భంలో దీనిని వాడిన ఆయన పేరు సర్ థామస్ ట్రౌబ్రిడ్జ్ ...

ఇంకా తూర్పుగా వెడితే అమెరికా వస్తుంది. కాని, కొలంబస్ పడమరగా వెళ్ళి ఈ ఖండాన్ని కనిపెట్టాడు. ఆయనేనా ఈ పనిని మొదటిసారిగా చేసిన యూరప్ వాసి? కాదని కొందరు పండితులు అంటున్నారు. ఇటీవలే దొరికిన ఒక పాత భూగోళపటం 1440 లో గీసినది కాబట్టి, అది అమెరికాకి సంబంధించినది కాబట్టి... కొలంబస్‌కన్నా అమెరికా ముందు చూసిన యూరోప్ ఖండవాసుల ఇద్దరి పేర్లు లెయిఫ్ ఎరిక్సన్, బ్యార్నీ! అమెరికాని వారు 'ఫిన్‌లాండ్' అని పిలిచారుట...

బైబిల్‌లో ఈవ్ ఆపిల్ తిన్నదంటారు. అసలు పుస్తకంలో ఆపిల్ ప్రసక్తే లేదు! 'పండు' అనిమాత్రం ఉంది...

[సౌ. వ. ఫీ.]



మజా మజాగా ఉండండి...
గోల్డ్ స్పాట్ త్రాగండి!
GOLD SPOT
గోల్డ్ స్పాట్-ఇప్పుడే మీ కోసం ప్రత్యేకంగా
తెరిచి ఇవ్వబడిందనిపించే తాజా రుచి.
గుటకలు మింగించే రుచితో, జీవం తొణికిసలాడే
గోల్డ్ స్పాట్, హుషారుతో మీ వంట్లో రక్తం
పరవళ్లు త్రొక్కేటట్టు చేస్తుంది. మజా మజాగా
ఉండండి. గోల్డ్ స్పాట్ త్రాగండి.
తాజా రుచి కోసం గోల్డ్ స్పాట్

ఒక వారం విపరీతం — ఫాలాక్షుడు

ఆత్మహత్యలో కాలు విరిగిన ప్రేయసి

ప్రతాప్‌ఘర్ ప్రాంతంలోవున్న సాయినది నెంతెసమించి ఆత్మహత్యోత్సాహంతో వో భగ్న ప్రేమికుల జంట ఎగిరి దూకిందట. కానీ వారి దుర[అ]దృష్టంవల్ల ఈ నదిలకి వారు దూకినచోట నీరు లేనందువల్ల ఇసకలో పడికిళ్ళపడ్డారట. ఇద్దరూ. ఈ దృశ్యం చూసి వారిని దరి చేర్చిన పెద్దలు విషయం విని వారి ప్రేమను అంగీక రించవలసినదిగా వారి వారి తలిదండ్రులను ప్రతి మాలుతామని వారిద్దరికీ మాట యిచ్చారుట. ప్రేయసీ ప్రియులలో, ప్రేయసి కాలు మాత్రం కొంచెం విరిగిందట.



సరదాగా పసిపిల్లల దొంగతనం

జమ్న అనే 25 ఏళ్ళ మార్వాడీ స్త్రీ ఢిల్లీ స్టేషనులో బండి దిగేసరికి ఒకాయన ఆమె వద్దకు వెళ్ళి "గుర్రపు బండి కావాలా అమ్మగారూ" అనడిగి, వో గుర్రపుబండిని పిలిచాడట. ఆమె పిల్లాడిని తనుతీసుకునేసరికామె బండిలో సామాను పెట్టాం గట. ఈలోగా ఆ వ్యక్తి ఆ ఎనిమిది నెలల పసి కందుతో పారిపోయాడట. ఆమె పోలీసు రిపోర్టిచ్చిం దట చేసేదిలేక. రైల్వే స్టేషనులో పని చేస్తున్న నందు అనే అతను తన పక్కింటి మన్‌సింగ్ చేతిలో పసిపిల్లుండటం చూసి, పిల్లెక్కడిదోయ్ ఎవరమ్మాయి అని పలకరించేసరికి ఆ పిల్ల నతడు నందూ చేతిలోపెట్టి, వెళ్ళిపోయి, ఎంత సేపటికీ తిరిగి రాలేదట. దాంతో నందు పసిపిల్లను మన్‌సింగ్ తల్లి కివ్వబోయేసరికి "ఇదెవరి పిల్ల! నాకు తెలీదు బాబూ" అందట. నందూకు అనుమానం వచ్చి ఆ పిల్లను పోలీసులకు యిస్తే, పోలీసులు మళ్ళా శిశువుల్ని కలిపారట. ఇంతకీ ఆ మన్‌సింగ్ పసిపిల్ల నెందుకు ఎత్తుకుపోయాడో తెలియలేదుట.

దహనకాండకి దారితీసిన ఆత్మహత్య

ఆత్మహత్య చేసుకునే హక్కు ఎవరికి లేదు అని చట్టం అంటే దాని చాదస్తమనుకుంటాంకానీ, దాంట్లో అర్థం ఉండకపోదు. తూర్పు గోదావరిజిల్లాలో సీతాపురం అనే వూళ్ళో, ఒకతను మీద కిరసనాయిలు పోసుకుని నిప్పంటించుకున్నాడట. అతన్ని చుట్టబెట్టిన అగ్ని అంతతో ఆగక అత ని ఇంటిని కూడా మింగి, అంతతోనూ ఆగక, చుట్టు పక్కల డెబ్బయి పాకల్ని, అరుగురు మనుష్యులనూ కూడా తగలబెట్టిందట విన్నారా!

* * *

అగ్రహారం చెందిన దూకే అనే గ్రామంలో ఒక హాయ్యాలోంచి విజృంభించిన మంట ఆ యింటినేగాక, చుట్టు పక్కల 19 యిళ్ళను కాల్చి బూడిద చేసిందట.

లక్ష మంది ఇంజనీర్లకు నిరుద్యోగం

నాలుగవ పంచవర్ష ప్రణాళిక పూర్తయేసరికి దేముడు మేలు చేస్తే అనుకున్న ప్రకారం అన్నీ సవ్యంగా అయితే యీ పవిత్ర భారతదేశంలో సుమారు లక్షమంది ఇంజనీర్లు నిరుద్యోగులుగా ఉంటారని తత్సంబంధశాఖ తెలియజేసిందట.

* * *

చెంగల్పట్టు జిల్లాకు చెందిన కుప్పుస్వామిరెడ్డి అనే రైతు తన ముగ్గురు కూతుళ్ళనూ వాళ్ళ నాయనమ్మ యింటికితీసుకువెళ్ళే మిషమీద ఇంట్లోంచి బయటకు తీసుకువచ్చి తోవలో వాళ్ళు ముగ్గురికి విషం పెట్టి తనూ తిన్నాడట. నలుగురిలో ముగ్గురు చనిపోయారు. ఒకమ్మాయి మాత్రం కోలుకుంటోందట. ఈ దారుణానికి కారణం ఇంకా తెలియరాలేదు. ఇంకేముం ఉంటుంది!


బహుమతిగా వచ్చిన బాంబు

ఢిల్లీలోని వో స్కూల్ ఇనస్పెక్టరుకు మే 12వ తేదీన రిజిస్టర్డు పార్సిలులో వో చిన్ని పెట్టెబాంబు వచ్చిందట. దాన్ని అతని భార్యతీసుకుని అత చేతి కిచ్చిందట. అతను దాన్ని తెరిచేసరికి క్లిక్‌మన్న శబ్దం వచ్చిందట. దాంతో భయపడి, దాన్ని రూములో వో మూల పడేసి పోలీసులకి రిపోర్టిచ్చాడట. పోలీసు వారా కేసును నమోదు చేసుకుని అత నింటికి వెళ్ళి ఆ బాంబుమీద ఇసకబస్తాలు అవి పెట్టి కాపలా కాస్తున్నారట. సైనిక విభాగం లోంచి కొంతమంది నిపుణులు యీ విషయాల మీద పరిశోధనలు జరుప బయలుదేరి వస్తున్నారుట—ఇంకా ఆ బాంబు పేలలేదుట!



చెప్పులతో బుద్ధిచెప్పిన చెలులు

ఢిల్లీ టెలిఫోను ఎక్స్చేంజిలో పని చేస్తున్న నలుగురు ఆడపిల్లలు మొన్న 17 వ తేదీన రాత్రి డ్యూటీ ముగించుకుని ఇంటికి వెళ్తుంటే దారిలో లాల్ బహాదూర్ అనే వ్యక్తి వారిని అసభ్యకరంగా మాటలంటూ వెంబడించాడట. వళ్ళు మండిన ఆ యిద్దరు పిల్లలూ గబుక్కున చెప్పులు తీసి అతన్ని



వాటితో బాది వదిలారట. అది చూసి మరికొందరు ఆడవారు [టెలిఫోన్ శాఖవారే] కెవ్వున కేకలేసే సరికి ఓ పోలీసు వ్యాన్వొచ్చి అతన్ని ఎక్కించుకు తన నివాసానికి తీసుకొని పోయిందట. ఏ వస్తువు కెప్పుడెలాటి ఉపయోగం ఉంటుందో మనకు తెలీదుకదా!

సూర్యుని ఆగ్రహం

సూర్యుని ఆగ్రహానికి దేశ దేశాలు దద్దరిల్లి పోతున్నాయి. గత 15 సంవత్సరాలుగా యిలాంటి ఎండలు మేమెరగం అని జమ్ములో అంటున్నారట. యు. పి. లో 64 మంది, బీహార్లో 87 మంది వడగాడ్పులకు చనిపోయారట. మధ్యప్రదేశ్లో ఇద్దరు విద్యార్థులు, ఓ స్త్రీ గాడ్పుకు ప్రాణాలు కోల్పోయారట. చివరికి పరీక్షలుకూడా వాయిదా వేశారట. జయపూర్లో 45 డిగ్రీలు సెంటిగ్రేడ్ ఉందట.

విరక్తికి మందు విషం

మాయవరం [తమిళనాడు] లో గంగ అనే ఆమె ఐదు సంవత్సరాల వైవాహిక జీవితానంతరం ఆ జీవితం నచ్చక, భర్తతో పోట్లాడి తెగతెంపులు చేసుకుని, పుట్టింటికి వచ్చేసిందట. అక్కడ ఒక కుర్రాడిని ఎంచుకుని అతనితో రహస్య సంబంధం పెట్టుకుందట. అతను కూడా గంగను వివా వివాహం చేసుకోవాలని తీర్మానించుకున్నాడట. ఆనక అతను గంగనుగాక మరో అమ్మాయిని వివాహం చేసుకో నిశ్చయించుకున్నాడట. అది తెలుసుకున్న గంగ జీవితం మీద రోత పుట్టి విషం త్రాగి చనిపోయిందట.

అతివాగుడుకి నష్టపరిహారం

ఇంగ్లండులోని సాలిస్బరీలో 23 ఏళ్ల ట్రూడై మాన్సెల్ అనే ఆమెకు రెండేళ్ళ క్రితం ఒక కారు ప్రమాదం సంభవించిందట. ఆనాటినుంచీ ఆమెలో ఒక వింత మార్పు వచ్చి, అతి వాగుడు జబ్బు పుట్టిందట. ఒక్క అన్నం తినేటపుడు తప్ప, లేచింది మొదలు పడుకోబోయేవరకూ లొడలొడా మాట్లాడుతూనేఉంటుందట. ముక్కు ముఖం ఎరుగనివారి మాటల్లో కూడా జోక్యం కలుగజేసుకుంటుందని ఆమె భర్త అన్నాడట. ఆమెకు నష్టపరిహారంగా మే 14 వ తేదీన 3000 స్టెర్లింగులు (రూ. 54,000) యిప్పించిందట చట్టం.

రథాన్ని కదిల్చే భక్తులేరి?

తిరువారూర్లో త్యాగరాజస్వామి గుడికి చెందిన అతి పురాతనమైన ఒక రథం ఉందట. ఈ రథం లాగడానికి పదివేలమంది మనుష్యులు కావాలట. పోయిన ఉత్సవంలో అంతమంది భక్తులు చేరక పోవడంవల్ల ఆ రథాన్ని కొంత యంత్రాలతో అమర్చారట. దీని వల్లిప్పుడిది రెండు వేలమంది లాగితేనే కదులుతుందట.

బందిపోట్ల అఘాయిత్యం

హంస్వర ఆబద్పూర్ [పూర్నియా జిల్లా] అనే గ్రామంలో బందిపోటు దొంగలుపడి, ఆ వూరు వాళ్ళు నలుగుర్ని భగభగమండే మంటల్లో పడేశారట. దాంతో ఆవేశపరులైన ఆ వూరి ప్రజలు దొంగలతో పోట్లాడి, ఆ నాయకుణ్ణి, అతని అనుచరుల నిద్దర్ని నిప్పుల్లోతోసి చంపేశారట. మొత్తం రగడులో ఇరు పక్షాలలోనూ చేర్చి 15 మంది చనిపోయారట.

భర్త నిరుద్యోగం-భార్య ఆత్మహత్య

భర్త నిరుద్యోగంవల్ల పట్టిన దరిద్రంనుంచి విముక్తి లభించని ఒకామె మే 12 వ తేదీ తన ఇద్దరి పిల్లలకూ విషం యిచ్చి, తనూ తిన్నదట. మూడూ, అయిదూ ఏళ్ల పిల్లలిద్దరూ చనిపోయారట కానీ ఆమె మాత్రం చనిపోలేదట. ఆమెను ప్రభుత్వం అరెస్టు చేసింది. ఇది సేలం [తమిళనాడు]లో జరిగింది.

డాక్టర్ కబుర్లు

మద్యము - బరువు

(ద్రాక్షలోనుంచి తయారు చేసే మద్యాన్ని 'వైన్' అంటారు – అందరికీ తెలిసిన విషయమే ఇది!

ఇది వంటిబరువు తగ్గించటానికి ఉపయోగపడుతుందిట. ఎలాగ? మానసిక వ్యాధికి లోనయినవారు ఎక్కువ తింటూ ఉంటారు వైన్ తాగితే మనస్సు కుదుటబడి తినటం తగ్గుతుంది. బరువూ తగ్గుతుంది.

ఒక అవున్సు 'వైన్'లో (సుమారు 30 సి. సి. లు) ఇంచుమించు 30–50 కాలరీల దాకా ఉంటుంది. టిఫిన్ బదులు ద్రాక్ష మద్యం తాగవచ్చుట!



(కాపీరయిటు)

ప్రశ్నోత్తరం

...కె. రామలక్ష్మి...

రమాసుద్రశ్రీ, తిరుపతి

అక్కయ్యా మనుషులు—మమతలులోని మాధవి నా నిత్యజీవిత సహోదరి కావాలని ఆ బ్రహ్మదేవుని గురించి తపస్సు చేస్తాను. మరినాకు లభిస్తుందా ?

తప్పక లభిస్తుంది బిడ్డా! అధైర్య పడకు, ముందు తపస్సు కానీ.

వి. కె. ఎల్, దువ్వ

ప్రేమానురాగ మయుడైన భర్త, ఆణిముత్యాల్లాంటి ఇద్దరు పిల్లలు, భుక్తికి సరిపడ జీతం, స్వర్గంలాంటి సంసారం, స్త్రీకి ఇంతకంటె కావలసిన దేముంటుందండీ ?

ఏముంటుంది? బోర్ కొడుతుంది. అడపాతడపా చిన్న దెబ్బలాటలు, ఎదురు చూడని సమస్యలు, కోపతాపాలు, ఆవేశకావేషాలు, అసూయాద్వేషాలు అన్నీ అప్పుడప్పుడు స్వర్గంలాంటి సంసారంలో కూడా తలెత్తుతాయి. అటువంటి సమయాల్లోనే అనుకూల దాంపత్యం రాటుతేలి మెరుపు ఎక్కువ అవుతుంది.

డి.వి ఎస్ ఎన్.ఆర్, నర్సీపట్నం

కళలు స్వయంగా అభివృద్ధి చేసుకొన గలమా, లేక కళను అభివృద్ధి చేయుటకు 'గురువు' అవసరమా ?

'మీరు అభివృద్ధి చేసుకొందుకు చేపట్టిన 'కళ'ను పట్టి ఉంటుంది— గురువుగారి అవసరం!

ఎస్. ఎస్. ఆర్, సాలూరు

మంచుబొమ్మలు తరవాత వేల్చూరి సుభద్రాదేవిగారి కలంనుండి మరే నవలలు రాకపోడానికి కారణం.

వారి భర్తగారు ఉద్యోగరీత్యా అటూ ఇటూ తిరుగుతున్నారేమో— గృహిణిగా బాధ్యత లెక్కువయి ఉంటాయి సుభద్రగారికి.

ఆర్. ఆర్. రావర్ల

జైజవాన్ జైకిసాన్‌లలో ఎవరు గొప్ప?

భుక్తికి ఒకడు కావాలి. సుఖజీవనసాధనకి ఇంకొకడు కావాలి. అంచేత ఇద్దరూ— ఇద్దరే. (కొంపతీసి మీరు సినిమాల్ని గురించి కాదుకదా అడిగింది?)

ఎస్. వి. ఆర్, కొల్లాపూరు

మమత తెలియని మనసు దేనితో సమానం?

మమత తెలియని మనసు పిచ్చివాడికి, మమత చంపుకున్న మనసు పాషాణం వంటిది.

జీవితమే ఒక పాఠశాల. అందులో మనం?

నిత్యవిద్యార్థులం.

డి. యస్ పి. ఆర్, అనకాపల్లి

మానవుడు దేవుడిగా మారాలంటే ఏం చేయా లంటారు ?

మనిషై పుట్టాక అటువంటి ఆశ వదులుకోవడం మంచిది.

ఇ. వి, సింగరాయకొండ

... చేసుకుందా మంటే, పై కారణం వలన భయము ...

పిచ్చిదానిలా ఉన్నావు సోదరీ, అయినా మీ నాన్నగారింత అమాయకు లేమిటి? ఇటు వైపుల ఏం చేస్తారో తెలుసా? అబ్బాయి నచ్చితే జాతకం చూసి దానికి తగిన జాతకం రాయిస్తారు అమ్మాయికి! అది బ్రతుకు తెరువు. అంతేగాని మీ లా పిచ్చిగా ప్రవర్తిస్తారా? రెండో కంటికి తెలియకుండా జరుగవలసిన పనులివి!

కె. ఆర్. ఆర్, పాక్‌కాల్

డియర్ సిస్టర్ రామలక్ష్మీ, జీవితంలో మీ రేదైనా ఘనకార్యం సాధించ దలచారా ?

ఆ పదిహేనేళ్ళక్రిందట 'దలచాను'. సాధించాను.

యమ్. యన్, హైదరాబాదు

ఉత్తరాలు కార్డుమీదరాస్తే స్వీకరిస్తారా ?

మహారాజులాగా.

కె. యమ్ యన్, భీమవరం

... ఇది క్షీరసాగరం, ఇది సమరం అని వ్రాయటమే గాని పిళ్ళలో వాటిని చూసిన వారెందరు?

మీ పిచ్చిగాని క్షీరసాగరం చూస్తే ఎవడూరుకుంటాడు? అక్కడే వో మిల్కు సెంటరు పెట్టేస్తాడు— కవిత్వం రాయడు.

పి. వి. వి. యమ్. ఆర్, మునగపాక

నేటి మోడరన్ యువకులు తల్లులై బిడ్డలను తీర్చి దిద్దకలరని నమ్ముతున్నారా? నమ్మవచ్చా?

మీ వయస్సెంతేమిటి? మిమ్మల్ని కనేనాటికి మీ అమ్మగారిని మీ నాయనమ్మగారు సరిగ్గా ఇలాగే అని ఉంటారు!

వి. యల్, సిర్పూరు

మీ ఊరు వస్తున్నాను. మీ ఇంటికి వస్తే ఫ్రీగా మాట్లాడుతావా?

నిముషానికి పది పైసలు కట్టినా యీ సరికి నా వాగుడు బోలెడు సంపాదించి పెట్టేది! ఫ్రీగానే మాట్లాడుతున్నాను.

ఎ యన్. ఆర్, బందరు

స్త్రీలు కేశములు కత్తిరించుకుంటే శిరోభారం తగ్గుతుంది...అంటూ యిలా ఆధునిక సంస్కర్తలు చూపిన ఆచరణ దారిలో తలూపుతూ నడిస్తే కొన్నాళ్ళకి నా యింటిమీద తాటాకు మిగలదు.

ఏమిటి? మీ దంత తుమ్మితే వూడే ముక్కా ఏం?!

పి. కె. పి ఏ అనకాపల్లి

నేటి విద్యాలయములలో స్త్రీలకు వేరుగా, పురుషులకు వేరుగా విద్యను బోధించవలెనన్న నా అభిప్రాయాన్ని మీరు అంగీకరిస్తారా ?

ఆహా పూర్తిగా అంగీకరిస్తాను ఆత్మగారూ, పోతే స్త్రీలకూ పురుషులకూ ఒకే సిలబస్ బోధించవచ్చా, లేక వేరువేరు సిలబస్‌లు ఉండాలా దానిపై కూడా మీ అభిప్రాయం తెలియ చేయండి!

ఆర్. ఆర్, కాకినాడ


మనకు తెలియని అపరిచిత వ్యక్తిని మనం గౌరవంగా 'ఏమండీ' 'అయ్యా' అని సంబోధిస్తామే. అటువంటప్పుడు సర్వ శుభములు కలుగచేస్తూ మనకు కనుపడని దేవుణ్ణి ఏరా ఒరే. నీవు అని పిలుస్తాము దీనికి కారణం.

సాన్నిహిత్యం చనువునిస్తుంది. అపరిచిత వ్యక్తికంటే కంటికి కనబడని దేవుడిపై ఆత్మీయత ఎక్కువ ఉంది. ఏక వచన ప్రయోగం చేయిస్తుంది. అంతెందుకు? దగ్గిర వారి మధ్య అరమరికలు, చిన్న పెద్ద తేడాలు లేనంత చనువుంటే, ఆత్మీయత ఉంటే ఏరా అనరా? 'రా' కొట్టడంలో ఒకప్పుడు అందం ఉంటుంది!

భగవంతుని సృష్టిలోవున్న వస్తువులలో కొన్ని స్వయంప్రకాశాలున్నవి అవి తమలోవుండే తేజస్సువల్ల స్వయంగా ప్రకాశిస్తూ వుంటాయి. అంతే కాకుండా తమ మహిత తేజస్సువల్ల ఇతరములను కూడా ప్రకాశింపజేస్తూ ఉంటాయి. ఈ రీతిని స్వయంగా ప్రకాశించే శక్తి కొన్నిటికి లేదు. అవి యితరాలను ప్రకాశింప జెయ్యనూ లేవు.

సూర్యుడు, జ్యోతిర్గణాలు, దేవతలు,- స్వయంగా ప్రకాశించేవి భూమి, జీవులు, ఓషధులు, చంద్రుడు మున్నగునవి స్వయం ప్రకాశాలు కావు. సూర్యునియొక్క వెలుగు చంద్రునిమీద పడి, మనకు చంద్రుడు ప్రకాశిస్తూ ఉన్నట్లు కానవస్తున్నది. సూర్యుని వెలుగు భూమిమీద పడకపోతే- అంతా అంధకార బంధురమై ఉంటుంది. వెన్నెల రాత్రుల్లో కొంత వెలుగు మనకు చంద్రునివల్ల లభిస్తున్నది. అదికూడా సూర్యుడు పెట్టిన భిక్షే? చంద్రునికి స్వయం ప్రకాశం లేదుగదా! మనం భూమిని విడిచిపెట్టి నభోంతరాళంలో ప్రయాణం చేస్తూఉంటే- మనకు భూమికూడా చంద్రునిమాదిరిగానే తేజోవంతంగానే కానవస్తుంది. ఈ విషయం యీమధ్య చంద్రమండలంపై అడుగుమోపి వచ్చిన అమెరికన్ రోదసీ విజేతలందిచ్చిన ఛాయా చిత్రముల వల్లా, వారు చెప్పిన సమాచారం వల్లా అందరికీ స్పష్టమైంది.

ప్రకాశించే శక్తి తేజస్సుకు ఉంటుంది. అది అనేకవిధాలుగా భాసిస్తూ ఉంటుంది. అది అగ్నిరూపంగానూ, ప్రాణస్వరూపంలోనూ, ఉత్సాహ రూపంగానూ, విద్యుత్తుగానూ.



కాంతిరూపంలోనూ, ఉష్ణతగానూ, బుద్ధిరూపంలోనూ - ఇలా పెక్కు విధాలుగా కానవస్తుంది. ఇది ఉన్నప్పుడు ప్రకాశం లేనివాటికి కూడా ప్రకాశం కలుగుతుంది.

అన్నింటికన్నా ఉత్కృష్టమైంది భగవంతుని తేజస్సు. అన్ని జీవాల్లోనూ అది పరోక్షంగా ఉండనే ఉన్నది.


విశ్వవ్యాప్తంగా భగవత్స్వరూపమైన పరమాత్మ ఉన్నదని తత్త్వజిజ్ఞాసువుల కందరికీ తెలుసును. అదే పిపీలికాది బ్రహ్మపర్యంతం ఉండే జీవరాసుల్లో జీవాత్మగా ఉంటున్నది. జీవి మరణిస్తే, జీవాత్మ పరమాత్మలో కలియవలసిన దేకదా! ఎలాగంటే - మహాకాశంకంటె వేరుగా భాసిస్తున్న ఘటాకాశం, ఆ ఘటం భిన్నమయితే - మహాకాశంలో కలిసిపోతూ ఉన్నది.

అయితే జీవాత్మ పరమాత్మలో ఐక్యంకావడం అంత సులభంకాదు. దానికి ఎంతో కాలం, ఎంతో సాధన అవసరం, మహామునులు కూడా అందుకోసమే నిశ్చల నిష్ఠతో అపూర్వ సాధనలు చేస్తారు.

ఆ విధంగానే మనలో ఉండే భగవత్తేజస్సు భాసించడంకోసం- భగవంతుడు ప్రత్యక్షం కావడం కోసం ఎంతో కృషి కావాలి. భగవత్తేజస్సు మనకు ఎంతవరకూ గోచరిస్తుందంటారా ?- అది మన సాధనపైనే ఆధారపడి ఉన్నది.

ఈ విషయం మనకు యజుర్వేదంలోని మూడవ అధ్యాయంవల్ల బాగా తెలియగలదు.

ఏ కార్యసాధనకయినా నిశ్చలత ఎంతో ముఖ్యం.





నండూరి విఠల్

జరిగిన కథ

స్వామికి స్కూల్లో టీచరు ఉద్యోగంతోపాటే రఘుపతిగారింట్లో ఆశ్రయంకూడా దొరకటంతో అదృష్టవంతుడినని అనుకున్నాడు. అయితే రఘుపతి గారమ్మాయి పావనికి ప్రైవేటు చెప్పాల్సి వచ్చేటప్పటికి అతడికి పచ్చి వెలక్కాయ గొంతున పడ్డట్లయింది. పావని గడుగ్గాయి. ఎప్పుడూ నవ్వుతూ నవ్విస్తూ వుండే ఆ అమ్మాయి స్వామికి కాస్త ఇబ్బందిగానే తయారయ్యింది. స్వామి తల్లి వచ్చి మామయ్య కూతురు శ్రీదేవిని జ్ఞాపకం చేసి వెళ్ళింది. శ్రీదేవి గురించిన జ్ఞాపకాలు స్వామిని గతచరిత్రలోకి తీసుకెళ్ళాయి. రంగా అమ్మాయి తన యింటికే తీసుకురమ్మని సీతమ్మ రాజయ్యగారిని కోరుతుంది. అప్పుడు రాజయ్యని అంతా ద్వేషిస్తారు. అతను కాస్త డబ్బు 'ఆపా దించగానే మంగపతి తల్లి అయిన్ని ఆశ్ర యించాడు. శ్రీదేవి పుట్టగానే స్వామికి భార్య అన్నారు మంగపతి అవాడు. గతం తెలిసి వున్న స్వామి ఆమెని ఎలా అంగీకరిస్తాడు?

9

ఈ కథ చదువుతున్న పాఠకులనురెండు వర్గాలుగా విభజించడం అన్యాయం కాదనుకుంటాను.

'అయ్యో! పసివాడు పాపం. చిక్కుల్లో పడ్డాడు రఘుపతి యింట్లో జేరి' అనుకునే హెడ్మాస్టారివర్గం ఒకటి.

'స్వామి! బొట్టె విరిత్తి చేతిలోపడింది. పదునైన పడుచుపిల్లకు ప్రయివేటు చెప్పే అవకాశమే వస్తే — మాష్టారే ఎదురుఫీజు యిచ్చినా తప్పులేదంటాను.' అనే వరాంకుశం తాలూకు వర్గమొకటి.

'కోటలో పాగావేశాడయ్యా స్వామి. [గంగి గోవులా, నోట్లో వేలుపెట్టినా కొరకడం చాతకానట్టు అలా సాధువులా కనిపిస్తాడుగాని అసాధ్యుడండోయ్ మన స్వాములవారు—' అంటున్న వరాంకుశం మాటలు వరండాలో నుంచుని విన్నప్పుడు స్వామి బాధపడిన మాటకూడా నిజం.

తనతో ప్రత్యక్షంగా అదే ధోరణితో మాట్లాడేవాడు వరాంకుశం. ఒకనాటి ఉదయం—తెల్లవారకుండా చెరువుగట్టుకు వెళ్తున్న స్వామికి ఎదురుబడిన వరాంకుశం 'ఏం తమ్ముడవా! ట్యూషను బాగా సాగుతూందంటావా ?'— అన్నాడు నవ్వుతూ పరామర్శిస్తూ.

'ఏమిటండీ మీరనేది?'

'ఏముందిబాబూ అనడానికి? అదృష్టవంతుడి వంటున్నా. చలి కుంపటిదగ్గర కమ్మని కబుర్లు చెబుతూ చలికాచుకుంటూ కబుర్లు చెబుతున్నట్టు కాదు అయ్యా అటువంటి పడుచుపిల్లకు పాఠం చెప్పటమంటే? ఫీ యివ్వడమకో ఆ రఘుపతి. పీడాపోయె. గది అద్దెకూడా అడిగే మనిషి కాదనుకో. డబ్బుకు సంబంధించినంతవరకూ ఒక మహాత్యాగి రఘుపతిగారు. తన— పర — అనే తారతమ్యం బొత్తిగా ఎరగడు పాపం. సర్వం జగన్నాథం — అనుకునే బాపతు. ఇంతకూ నువ్వు ఆవిడగారికి పాఠాలుచెబుతున్నావా? ఆవిడగారే...'

స్వామికి కోపం వచ్చింది.

సమాధానం చెప్పకుండా తలవంచుకు వెళ్ళిపోయాడు.

ఆ తర్వాత హెడ్ మాష్టారు మాటల సందర్భంలో 'బాబూ? కుర్రవాడివని చెబుతున్నా. రఘుపతితో వ్యవహారమంటే నిప్పుతో చెలగాటంసుమా! పాఠం చెప్పటానికి వెళ్ళిన వరాంకుశాన్ని పళ్ళా జేలా కొట్టాడురా అంటే—అంతటిఉద్దండుడన్న మాట, ఏదో లిటిగేషనులో యిరికిస్తాడు జాగ్రత్త' అంటూ హెచ్చరించారు కూడా.

ఎవరు ఎటువంటి వ్యాఖ్యానాలుచేసినా ఆ యింటినుంచి బయటపడాలని గాని, పావనికి ప్రయివేటు మానుకోవాలని గాని స్వామి అనుకోవడం జరగలేదు. అంతకు మించి ఆమెను వివాహం చేసుకోవాలనే నిశ్చయానికిగూడా వచ్చాడు. 'ప్రేమించడం — పెళ్ళి చేసుకోవడం' — ఇటువంటి ఇతివృత్తంతో వచ్చిన సినిమాలనేకం స్వామి చూశాడు. అంతమాత్రాన, తానుకూడా ప్రేమించి పెళ్ళి చేసుకునే పరిస్థితులు వస్తాయనిగాని —

అటువంటి ప్రేమవివాహం తన జీవితంలో జరుగుతుందనిగానీ—ఎన్నడూ కలగనలేదు స్వామి. ఒక విధంగా తనది ప్రేమవివాహమే. భార్యగా పావనిని పోల్చుకుంటూ, భవిష్యజ్జీవితాన్ని ఊహించుకున్నంత మాత్రాన్నే అతని మనస్సు రెక్కలు కట్టుకుని దూరతీరాలకు ఎగిరిపోతున్నది.

ఆలోచించిన కొద్దీ పావని విషయంలో తన ఆశలు పదింతలై, నూరింతలై, నింగినంటి, ఊహకందని ఊర్ధ్వలోకంలోకి తొంగిచూస్తున్నాయి. రోజులు గడుస్తున్న కొద్దీ స్వామి ఆలోచనలకూ ఆశలకూ కేంద్రమయింది పావని.

పావని మాటలూ నవ్వులూ ములుకులై గుచ్చుకుంటున్నట్లనిపిస్తుంది. అది కొత్త మంటరేపిన వెచ్చదనంలా ఉద్రేకిస్తున్నదేగాని బాధపెట్టటం లేదు.

'మాష్టారూ! ఓ మాట చెప్పనా?' అంటూ ప్రారంభించేది పావని.

'ఏమిటండీ?' అనేవాడు మరో విధంగా పిలవగలిగిన అధికారం యింకా



కాలేదని సాహసించని స్వామి:

'ఏం లేదులెండి'

'కాదు. చెప్పండి'

'మున్సబుగారి కూతుళ్ళూ — భారతమ్మా ఒకటే నవ్వండీ మిమ్మల్ని చూసి'

'ఎందుకండీ'

'వాళల తీసేసినంతపని అయిందను కోండి. ఎంతమాట అందనండీ—'

'ఏమిటండీ ఆమాట ?'

'ఇరవయ్యో శతాబ్దంలో బ్రతుకుతున్నామని మనందరం కాళ్ళమీదపడి మొరపెట్టుకుందామే మీ పంతులుగారితో. అంత పర్సనాలిటీ వుండి ఆపిలకేమిటీ— అన్నారండీ.'

స్వామికి చురక తగిలినట్లనిపించింది.

'ఒకటే గోల పట్టించారనుకోండి నే వున్నంతసేపూ. మా జట్కంతా వానర మూకనుకోండి తోకలు లేకపోయినా. అయినా — నిజం చెప్పేస్తున్నానండీ— మున్సబుగారి గుబురు మీసాలనుచూసి మా వానరమూకంతా ఎంత భయపడతారో, మీ పిలకనుచూసి అంత నవ్వుతున్నారండీ. నిన్న మీరు స్కూలుకెళ్ళాక, మా మూకంతా మీ గదిలో ఫైటా యించాం. ఇదే అనుకోండి విషయం. పదలరే చెప్పుకోవడం. విరగబడి నవ్వుకోడం. చీపురుకట్టతో సత్కరించి తరిమి వేయాలన్నంత కోపంవచ్చింది అమ్మకు. పమ్మరు చెబితే.'

పవిత

'ఎవరు చేసుకుంటాడో గానీ ఈ కొరకంచును.' అంటూ కేకలు మొదలు పెట్టింది శారదమ్మగారు వంటింట్లోంచి.

'నన్ను చేసుకుని ఎవ్వరూ ఉద్ధరించ నక్కర్లేదులే నామహాతల్లీ'అంటూ విసురుగా లోపలికివెళ్ళిన పావని.

శారదమ్మగారి మనస్సుమాత్రం అర్థం కాలేదు స్వామికి. పావనికిమాత్రం తనకు భార్యను కాబోతున్నానని తెలిసిందా ? తనను అల్లుణ్ణి చేసుకోవాలనుకుంటున్న శారదమ్మగారు మాత్రం— కుమార్తెను గురించి అంత కటువుగా ఎందుకు మాట్లాడుతున్నదో అర్థం కాలేదు. కాని తరచుగా స్వయంగా కూరలూ నచ్చళ్ళూ తీసుకొచ్చి శారదమ్మగారు కంచం ముందు పెడుతూ 'యింకా ఎన్నాళ్ళు నాయనా చేతులు కాల్చుకోవలసిన బాధ' అంటున్నపుడుమాత్రం—ఆఆపేక్షలో ఏదోధ్వని వినిపించి మళ్ళీ తన అనుమానాలు నిరాధార మనిపించేవి.

ఒకనాడు పావనికీ — భారతికీ మధ్య జరుగుతున్న ఒక చిత్రమైన సంభాషణ స్వామి చెవిలో పడింది. పెళ్ళి కావలసిన వయస్సొచ్చి—ఏళ్ళు గడిచిన నిరీక్షణలో— చెవులు కొరుక్కుంటున్న స్నేహితురాళ్ళ సంభాషణ—ఎంత రసాత్మకంగావుంటుందో —తెలుసుకునే అవకాశం—స్వామికి జీవితంలో మొదటిసారి లభించింది. అవలి గదిలో పట్టెమంచంమీద కూర్చుని కబుర్లలో మునిగి తేలుతున్న పావనిగానీ— భారతిగానీ స్వామి రావడం గుర్తించలేదు.

'అమ్మో చంపావే బాబూ' అని కేక పెట్టింది భారతి.

అడుగు ముందుకు వేయకుండా అలాగే నిలబడిపోయాడు స్వామి.

పావని విరగబడి నవ్వుతూ 'ఎంత సంగనాచివే — అంత నొప్పెట్టిందేం?' అంటున్నది.

'పోవే మోటు సరసం నువ్వూనూ. ఎలా కందిపోయాయో చూడు బుగ్గలు రక్కేశావు జంగ్లీలా'

'ఆహా! జాణమ్మా మరి. నే గిల్లితే అలాగే వుంటుంది. గిల్లవలసిన వాళ్ళు గిల్లితే కమ్మగానే వుంటుంది కాని తొందరపడకూ'

కడుపు చెక్కలయ్యేలా నవ్వుకుంటున్నారు కన్నెపిల్లలిద్దరూ.

'ఉరేయి స్వాములూ'

కిటికీ రెక్కసందులోంచి సగం సగం కనిపిస్తున్న ఆ నేస్తాల సరసోక్తులు వింటున్న స్వామి—పట్టుపడిన దొంగలా ఉలిక్కిపడి వెనక్కు తిరిగి 'అమ్మో! ఇదేనా రావడం?' అంటూ అదేరావడం— అన్న సంగతి తెలిసీ—ఆవేశాడు తొందరపాటులో.

తేలు కుట్టినట్టు ఎగిరిపడింది తలెత్తి చూసిన భారతి.


* *

ఆరాత్రి—

సీతమ్మగారు—స్వామితల్లి — వచ్చారో వంత సంబరపడిపోతూ—రఘుపతిగారితో 'అన్నగారూ!' అంటూ ముచ్చట్లు చెబుతున్నది.

శాస్త్రిగారుదిట్టంగా వక్కపొడి వేస్తూ సీతమ్మగారి ప్రతి మాటకూ వంత కలుపుతూ — ఇంట్లో అడుగు పెడుతున్న స్వామినిచూసి 'అడుగో? వచ్చాడమ్మా పెళ్ళికొడుకూ. ఏమిటయ్యా—యావన్మందిమీ నీగురించి ముచ్చట్లు చెప్పుకుంటుంటే అలా జారుకున్నావ్—నాయనో—ఇదంతా సిగ్గే—జాణ్లే — ఇదుగో సీతమ్మతల్లీ. ఈ భడవా కానతి వ్యవహార మేమిటో తెలుసా? నా పెళ్ళిమాటకు?' ఇలాగే మహా

[illegible]



మీరు త్రాగే కాఫీ చిక్కగా, కమ్మగా, స్ట్రాంగ్‌గా మరియు క్షణంలో కావాలంటే...

బ్రూ

మీకు కావల్సింది అదే





చిక్కని, స్ట్రాంగ్
కాఫీ చికరి బ్లెండ్
క్షణంలో తయారౌతుంది!
సేద దీర్చి, ఉల్లాసాన్నిచ్చుటలో
దాన్ని మించినది లేదు.

బ్రూక్ బాండ్
బ్రూ **ఇన్‌స్టెంట్**
కాఫీ చికరి బ్లెండ్

[illegible] లాలనాటి, తన పెళ్ళిచూపుల ముచ్చట్లు చెబుతున్నారు.

'కలిసితే అలకగంటారువదినగారూ—'

'........................'

'ఉన్నమాట చెపుతున్నా వదినగారూ! మరీ గారాబం చేశారులెండి వాళ్ళ నాన్న. మీరు కడుపులో పెట్టుకుంటార వేళకే—'

'బంగారు తీగెలాంటి కుర్రాడండీ రఘుపతిగారూ'

'నాకు తెలియదుటలెండి?'

'పిల్లకూడా — అబ్బో! యిద్దరూ జోడూ — చూడటానికే ముచ్చటనిపిస్తుంటే—అదృష్టవంతురాలివిలే సీతమ్మత్తా— కుందనపు బొమ్మలాంటి కోడలు పిల్ల దొరికింది'

'అసలు అమ్మాయిని డాక్టరీ చదివిద్దామనుకున్నా. ఈ కోనేటిరావు నా కొంప ముంచాడు— ఆర్థికంగా తారుమారై— నిజం చెప్పొద్దూ. అందుకనే—పట్నమనే నరి...'

'కల్యాణ కాక్షమా అన్నగారూ?

మమత

కలకాలం వాళ్ళు సుఖంగా బ్రతకాలి కాని—'

ముహూర్తాలు పెట్టుకున్నారు.

తల వంచుకు కూర్చున్న పావనిని మరొకసారి చూశాడు స్వామి.

మరొకసారి 'అదృష్టవంతుణ్ణి' అనుకున్నాడు.

బయలుదేరి తిరిగి వెళ్తా అదేమాట అంది తల్లి సీతమ్మగారు. 'ఒరేయ్ స్వాములూ? పిల్లమాత్రం జ్యోతిరా. నువ్వు అదృష్టవంతుడివని నాకు తెలుసురా తండ్రీ. ఈ శుభముహూర్తం కోసమే కాదుట్రా నాయనా నే బ్రతికుంది? — ఆయనేవుంటే'— అంటూ మాట పెగిలి రాక — సంతోషంతో కరిగి, దుఃఖంలో మరిగిన కన్నీటిని తుడుచుకుని తృప్తిగా నవ్వింది.

ఎన్నాళ్ళ తర్వాతనో ఆ నవ్వులో మెరుపు కనిపించింది.

'ఏదో సామెత చెప్పినట్టు — కల్యాణ మొచ్చినా—కక్కొచ్చినా,

[illegible] గూడా జీవితసత్యాలమమేళవించి మాట్లాడుతూనే వున్నారు ఆ ముహూర్తం పెట్టించి సీతమ్మగారిని వెంట బెట్టుకు పోతున్న 'పెద్దదిక్కు' శాస్త్రిగారు.

పావనికి పాఠాలు చెప్పడం అలవాటై పోయింది ఈ మూడునెలలలోనూ. మర్నాటి ఉదయంకూడా నిద్ర లేవగానే ఆమెకోసం వెతికాయి స్వామికళ్ళు.

పావనికి బదులు శారదమ్మగారు కాఫీ గ్లాసు టేబిల్‌మీదపెట్టి 'తీసుకోబాబూ చల్లారిపోతుంది' అంటూ హెచ్చరించి వెళ్ళింది.

పొగలు చిమ్ముతున్న కాఫీ త్రాగినా—అందులో అలవాటైన వెచ్చని కమ్మదనం కనిపించలేదు స్వామికి. పావని జాడ కనిపించలేదు. అదే సమయంలో ప్రాణ స్నేహితురాలైన భారతిని కౌగలించుకుని ఆమె రోదిస్తున్న విషయం స్వామికి తెలియదు.

* * *

ఆ క్రితం రోజే తల్లి సీతమ్మగారిని బస్సు ఎక్కించడానికి వెళ్ళిన స్వామి యింటికి రావడానికి ఒకగంటపట్టింది.

ఈ గంట వ్యవధిలో ఒక రహస్యాత్మకమైన సన్నివేశమే జరిగింది రఘుపతిగారి యింట్లో. విజయనగరం వెళ్ళి ఆ మునసబు వారి సంబంధం కుదుర్చుకు వస్తానంటూ కంచుమింగు ఒక వద్దనోటు విలువగల పావని మెడలో మిగిలిన చివరి ఒంటిపూస బంగారపు గొలుసు పుచ్చుకుని వెళ్ళినా వెళ్ళక పేరయ్య పర్వతావధానిగారు వరిగా కూడని సమయంలో— ఏ సమయంలో జటువంటి మనిషి ఆ యింట్లో పాదంపెట్టకూడదో ఆ సమయంలోనే— ఆ యింట్లోనే—కాలుపెట్టాడు రెండు చేతులలో తలపట్టుకుని నిట్టూర్పులు విడుస్తున్న రఘుపతిగారు గుమ్మంలో కనిపించినా అంతకుముందు రాకుమారుణ్ణి లాంటి అబ్బాయిని కుదర్చగలనంటూ పంతులకు వందలు తఫాలవారీగా హరించి ప్రాణం విసిగిన రఘుపతిగారిచేత తమ్ములు పుష్కలంగా అక్షింతలు వేయించుకుని బయటకు గెంటించుకున్న పర్వతావధాని గారు—అలనాటి 'వాగ్దానం' నిలబెట్టు

అన్నానికి ఐదులు

బచ్చలాకు పూరీలు

లేత బచ్చలాకు, కొత్తిమీర, కొంచెం ఆవాలు, పచ్చిమిరపకాయలు, ఎండుమిరపకాయలు, కొంచెం యింగువ, తగినంత ఉప్పు, మూడు కప్పుల మైదాపిండి.

బచ్చలాకు శుభ్రంగా కడిగి పొడిగా ఆరేలా ఉంచాలి. ఈ ఆకు కొంచెం దబ్బాక; దానిలో కొత్తిమీర మిరపకాయలు, ఆవాలు, యింగువముక్క వేసి బాగా నూర్చేసి ఉల్లి పెట్టుకోవాలి. మైదాపిండి, ఉప్పు, పిటికెడు వంటసోడా, కొంచెం నెయ్యి వేసి కలుపుకోవాలి. దానితో బచ్చలాకు ముద్దకూడావేసి పూరీల పిండిలాగా బాగా కలియపెట్టుకుని, చిన్న చిన్న ఉండలుచేసి—పూరీలు వత్తుకోవాలి. ఈ పూరీలు నూనెలోగాని డాల్డాలో గాని వేయించుకోవాలి. ఇవి వేడిగా ఏ మామిడికాయ పచ్చడితోనో తింటే రుచిగా ఉంటాయి. పీటికి విడిగా కూరలేమీ అక్కరలేదు అదే సుఖం.

—కె. ఆర్.

ఉంటానికి తెలివిచ్చారు!

'మీ సొమ్ము నిష్కారణంగా తిన్నానని అంతేసి మాటలంటున్నారు బావగారూ. ఏనాటికైనా రాకుమారుడిలాంటి వరుణ్ణి తీసుకొచ్చి మీచేత కాళ్ళు కడిగించి కన్యాధారపోయిందే ఈజీవుడుపోడని గుర్తుంచుకోండి.'

అంటూ ప్రతిజ్ఞచేసిన పర్వతావధానిగారు 'అన్నమాట నిలబెట్టుకునే మీ యింట్లో అడుగుపెడుతున్నా బావగారూ ఈసారి' అంటూ ఆత్మరక్షణ విషయంలో అణుమాత్రం జాగ్రత్త తీసుకున్న తర్వాతనే రఘుపతిగారిని సమీపించటానికి సాహసించారు.

రఘుపతిగారు 'మళ్ళీ ప్రారంభించావుటయ్యా హరికథ' అంటూ ముందు విర్రెత్తి మాట్లాడినా, యిటువంటి 'సవాలక్ష' వ్యవహారాలలో నెగ్గుకువచ్చిన చాణుక్యుడు గనుక తట్టుకుని, కాలు నిలదొక్కుకుని, అంతకుముందు కనీ వినీ యెరుగని విధంగా అపూర్వకథాకాలక్షేపం ప్రారంభించారు పర్వతావధానిగారు.

'రఘుపతి బావగారూ! మీరు సావధానులైనా మొర ఆలకించవలె. మా తాతగారికి పెళ్ళి చేయించింది మీ తాతగారు. ఆ మహానుభావుని వితరణశీలానికి ఫలంగాపుట్టిన ప్రాణం నాది. తద్వారా మీకుటుంబానికి ఆ జన్మాంతం ఋణపడివున్నాననే మాట మరిచిపోలేక— సుసర్లవారబ్బాయి విషయం ఇంత గట్టి ప్రయత్నంచేసి కుదుర్చుకు రాగలిగాను. వివరముకున్నారు పెళ్ళికొడుకు. మన కరణంగారి షడ్డకుడి వియ్యంకుని కుమారుడు. తమకు కాబోతున్న వియ్యపురాలు కరణంగారి పెద్దకుమార్తె వివాహానికి వచ్చినప్పుడే, తమ కుమార్తెను— పావనమ్మను చూసి సంబరపడిపోయిందట. తత్ఫలితంగా మగపెళ్ళివారు పిల్లను చూచుకోవలసిన అవసరంలేకుండానే 'శుభం' అనడం జరిగింది. లాంఛనప్రాయంగా పెళ్ళిచూపుల ముచ్చట ఎలాగూ ఏర్పాటుచేసుకోవచ్చునుకోండి. చంద్రుడిలాంటి పెళ్ళికొడుకు. బంగారం పండే మాన్యాలు ఏడుతరాలకు పరిపడవారసత్వం పుచ్చుకోబోతున్న అదృష్టవంతుడు. పెద్ద ఇంజనీరింగు పరీక్షలో యావన్మంది

క్రికెటులో ఫస్టొచ్చి నోబెల్ ప్రైజ్ గవ ర్నరుగారిదగ్గర బంగారుపతకం అంది పుచ్చుకున్న మేధావిగానీ— అల్లాటప్పా వ్యవహారంకాదు. ఇతగాడువేసిన ఆనకట్ట ప్లానుచూసి అమెరికావాళ్లే ఆశ్చర్యపోయి 'వేలకువేలు జీతమిస్తాం మా దేశానికి ఉద్యోగానికి రావయ్యా స్వామి!' అంటూ రోజుకొక ఉత్తరం కాళ్లదగ్గరకు పంపిస్తున్నారట. తిరుగుతుంది చూడండి పావనమ్మ కార్లల్లోనూ విమానాల్లోనూ.'

రఘుపతిగారు కరుగుతున్నారు.

కాదు —

మూసలోపోసి లోహాన్ని కరిగిస్తున్నట్లు —అవధానిగారే కరిగిస్తున్నారు రఘుపతి గారిని. ఇద్దరి సయోధ్యతా చూసి—వంట యింట్లోంచి బయటకొచ్చిన శారదమ్మ గారు నివ్వెరపోయారు. కిటికీ అవతలినుండి ఈ హరికథ ప్రారంభంలో విసుగనిపించినా —పావని కూడా ఆసక్తిగా ఆలకించడం మొదలుపెట్టింది.

తనను అవధానిగారు చూడగానే—అవ తలికి నడిచి — దొడ్లో బాదం చెట్టు క్రిందున్న మంచంమీద పడుకుని ఆలోచ నల్లో మునిగిపోయింది పావని. పది నిమి షాల తర్వాత తల్లీ తండ్రీ తన పెళ్లి విషయంలో వాగ్యుద్ధం ప్రారంభించారని అర్థం చేసుకోవడంతో, మరొక లోకం నుంచి—మళ్లీ బాదం చెట్టుక్రింద మంచ మీదకొచ్చి లేచి కూర్చుంది. రఘుపతిగారు ఉగ్రుడై తల్లిమీద చేయి చేసుకోవడం మొదటిసారి చూసింది.

'తాంబూలాలు పుచ్చుకున్నామంటే— పెళ్లి అయినట్లే. బిడ్డలను కన్నాంగాని —వాళ్ల అదృష్టాలను కన్నామా? పెళ్లి పూలు, అంతా కుదుర్చుకుని—అందరం —శుభం — అనుకున్న తర్వాత మరొక సంబంధం విషయం ఆలోచించడం మహా పాపం.'

—ఇదీ శారదమ్మగారి వాదనలోని సారాంశం.

'ఒక్కగా నొక్క కూతురు. యింత బ్రతుకు బ్రతికాను. చివరకు దాని గొంతు కోయటానికా? పాపమే కానీ — కావలసింది నా బిడ్డ సుఖం నాకు. సుసర్లవారి సంబంధం కుదరాలేగానీ—'

—ఇది రఘుపతిగారి వాదనలోని సారాంశం.

'చేత రాగి పైసాలేదు. ఆస్తి అంతా మంగళం చేసుకున్నారు పాడు దావాల్లో పడి. ఎత్తలేని పై ఎత్తులకు ఎగిరితే— ఎక్కడనుంచి తెచ్చి యిస్తారు కట్నం? మన పల్లకీలమ్రోతల ముచ్చట ఊళ్లో ఎవరికి తెలియదు గనుక? నెత్తిమీద జుట్టున్న ఏ ఆసామీ యిస్తాడండీ మనకు అప్పు?'

—ఇవి శారదమ్మగారి ప్రశ్నలు.

చిల్లరకొట్టు వీరాస్వామి కూడా చివరకు పెళ్లివారొస్తున్నారని వెచ్చాలకు అప్పుకు పంపితే—చాలా బాకీ తేలిందంటూ తిరగ్గొట్టిన సంగతి గుర్తు చేసింది శారదమ్మగారు. 'ఇస్త్రీ బట్టలు వేసు కుని సమయానికి వచ్చి కూర్చున్నారు. చిల్లరకొట్టు వీరాస్వామి దగ్గర గుండిగ తాకట్టు పెట్టినట్టు మీకు తెలుసా? ఎక్కడ దొంగతనం చేసుకొచ్చి గడుపు తున్నాననుకుంటున్నారీ కొంప? పొయ్యిలో పిల్లి లేవకపోయినా—ఆ పాడు ఊరి లిటిగేషన్లు తప్ప—మీకు ఇంటి విషయం పట్టిందా?'

ఇలా పార్లమెంటులో ప్రతిపక్షంవారి సప్లమెంటరీ ప్రశ్నల మాదిరి— ప్రశ్నల వర్షం కురిపించింది శారదమ్మగారు.

ఒక్క ప్రశ్నకూ సమాధానం దొరక్క, ఈ విషయం సమగ్రంగా పరిశీలించటానికి కమిటీని వేస్తున్నాం—' అనే ప్రభుత్వం కంటె — ఆవంత అధికారదర్పం ఎక్కువ ప్రదర్శించిన రఘుపతిగారు–బలప్రయోగం ద్వారా—తన పౌరుషాన్ని నిలబెట్టుకుని ఆంధ్ర తేజాన్ని నిరూపించుకోవడం జరిగింది.

శారదమ్మగారు శోకాలు పెట్టకుండా వంటింట్లో చెంగు పరుచుకుని పడుకుంది.

పావని 'ఎంత పాపిష్టి బ్రతుకయింది ఆడజన్మ ఎత్తటంతో' అనుకుంటూ నిట్టూర్చింది.

జీవితంలో మొదటిసారి భార్యమీద చేయి జేసుకున్న రఘుపతిగారు దొడ్లోకి వచ్చి, పావని ప్రక్కన మంచంమీద కూర్చొని — కళ్లు తుడుచుకుంటున్న దృశ్యాన్ని పావని భరించలేక పోయింది.

'ఎందుకు నాన్నారూ నాకోసం యింత బాధపడతారు?'

పావని గొంతు వగిలింది.

ఎన్నడూ ఎరగనిది తండ్రిని కౌగ లించుకుని బావురుమంది, పావని. ఎంతటి రాతిగుండెగల మనిషికూడా — ఆయువు పట్టును ముట్టడించిన ఏదో ఒక అను భూతికి లొంగి కరిగిపోవడం జరుగుతుం దేమో.

రఘుపతిగారు తొలిసారిగా భార్యపై చేయి చేసుకుంటానికి కారణం—ఆమె పై ప్రకోపించిన ఆగ్రహావేశం మాత్రంకాదు. ఆనాడు శారదమ్మగారు గుప్పించిన ప్రశ్నల వర్షంతో ఆయన చిరకాలంగా కప్పుకుంటున్న, ఆత్మవంచనకు సుఖంగా సహాయంచేసిన పొగమూరిన గాజుతెర కరిగిపోయింది. ఆయన జీవితంనుండి విడి వడిన గతం — నిజరూపంతో బయటకు వచ్చి — ఎదుట నిలిచింది. గేలిచేస్తు న్నట్లు నవ్వింది. 'రఘుపతీ! నీ బ్రతుకు వ్యర్థం. ఓడిపోయావు నువ్వు. ఊరిని పరిపాలించాలని కలలు కంటున్న నువ్వు— నీయింటిని పరిపాలించుకోలేక పోయావు. కన్నబిడ్డకు, కన్నెచెర విడిపించి ఘనంగా అత్తవారింటికి సాగనంపి—ఋణం తీర్చు కోలేని అసమర్థుడివై పోయావు. పది వేలు కట్నమివ్వగలిగితే నీ బిడ్డకు స్వర్గాన్ని అందించగలవు. పది రాగి పైసలు—అప్పు కూడా — పుట్టించగల శక్తి లేకపోయింది నీకు. ఆస్తి తగల బెట్టావు. కోర్టులనూ ప్లీడర్లనూ బ్రతికించావు గాని—నీ కూతురుకు తగిన జీవితమిచ్చి బ్రతికించలేక పోతున్నావు. వోడిపోయావు రఘుపతీ భగవంతుడి కోర్టులో—బ్రతుకనే దావాలో నీ కూతురి జీవితం దానికి నష్టపరిహారం కాదం టావా?' అంటూ ముద్దాయిని కోర్టులో నిలబెట్టి నిగ్గదీసినట్లు అడిగింది ఆ రూపం.

ఒక్క ప్రశ్నకు సమాధానం చెప్పలేని నిస్సహాయత — పరాజితుణ్ణయ్యా నన్న కడుపుమంటకు రగిలి పెట్రోలై మండింది. భార్యను హింసించినా ఆ సెగల పొగలకు ఊపిరాడని రఘుపతిగారు —అందుకనే—ఎన్నడూ లేనిది–కుమార్తె ముందు కళ్లు తుడుచుకోవడం జరిగింది.



క్రూక్స్ ఇంటర్‌ప్రాస్ లిమిటెడ్, బొంబాయి-25

Iam.CIL.LC.15 TEL

[illegible]
చేయనమ్మా. ఏలాగైనా పుట్టిన తల్లి చల్లు.— విజయనగరం సంబంధం జరిగి తీరుతుంది, నువ్వు మాటిస్తే — కాకపోతే — నే బ్రతుకను— ఆ విజం— పాపిష్టిదాన్ని నీ విషయం గట్టిగా ఆలోచించ లేక పోయాను. ఈ దిక్కుమాలిన రాజకీయాల్లో పడి, గడ్డిపోచలా కొట్టుకు పోయాను తల్లీ: కార్లలోనూ విమానాల్లోనూ తిరగవలసిన కన్నతల్లివి నువ్వు'

తండ్రి కళ్లు తుడిచింది పావని.

ఆయనలోని—అలాగే మతి చలించినట్లు పెలవరిస్తూ—ఆవేశంతో ఊగిపోతూ — మైళ్ళున్నారు.

'ఎక్కడికి నాన్నా?'

'పుట్టిస్తానమ్మా డబ్బు. నీకోసం: 'చివరకు ఆ కోనేటిరావు కాళ్ళమీదపడి—ఆ! నీ జీవితంకంటె—నాకు ప్రపంచంలో ఏదీ ఎక్కువలేదు సుమా—'

ఆ రోజు శారదమ్మగారు తుడుచుకుంటున్న కళ్లు చూసింది పావని. రఘుపతిగారు తుడుచుకుంటున్న కళ్లు చూసింది. వెర్రి ఆవేశంతో గొడ్డును బాదినట్లు తల్లిని హింసిస్తున్న తండ్రిని చూసింది. అసహాయురాలై విరిగిపోయినట్లయిన శరీరాన్ని నిలుపుకోలేక వంటింటి గడపలో కూలిపడిన తల్లిని చూసింది.

చిన్ననాటినుంచీ తండ్రిపట్ల తన కున్న చనువూ — ఆపేక్ష—తల్లిదగ్గర లేకపోయాయి. తాను చేసిన ప్రతిపని తండ్రిని మెప్పించేది. తల్లిని విసిగింప చేసేది.

'తండ్రీ కూతుళ్లు ఒకళ్ల కొకళ్లు దొరికోయారు. నెత్తి నెక్కించుకోండి. ఆనక కొరకంచై నిప్పెడుతుంది' అంటూ సాధించేది తల్లి.

'చూడు గానిలే—ఇదుగో అమ్మి — కొరకంచై నిప్పు పెడుతుందో— మణిదీపంలా వెలుగుతుందో' అంటూ [illegible] పచ్చకర్పూరపు పరిమళంతో నుదుటా ముద్దుపెట్టుకునేవాడు తండ్రి.

ఆ రాత్రి యింట్లో ఎవరికీ అన్నాలు లేవు. స్వామి కిష్టారికంవల్ల నేర్చుకున్న వంటవండి తల్లిని పిలిచింది పావని. ఆమె మరి నాలుగుతిట్లు—మూలంగా దాని [illegible]

పావని

కోసెం విసురు చూసింది పావని.

రఘుపతిగారు యింటికి వచ్చేసరికి రాత్రి పదకొండుగంటలు దాటింది. అడగ వలసిన వాళ్ళందరినీ అడిగారు అప్పు.

ఒక్కొక్కళ్ళు ఒక రకంగా సమాధానం చెప్పారు.

'ఈమధ్య పెద్దాటలాడి—మనలో మన మాట—మరెవరితో అనకండి. మొన్న నెలరోజులు జింఖానా దెబ్బతో పాతికవేలు పోయింది. సర్కారు సొమ్ము పదివేలుం దండుతో. తల్లితోడు రఘుపతిగారూ' ఈసారి గుర్రపు పందెం కొడితేగాని ఈ అప్పులు తీరవండి. ఎవరన్నా—తాకట్టుదలా ఆ నల్లచెరువు కండం—పదివేలిస్తారేమో చూడండి. మావోడల్లుడు సన్నాసి అయిదురూపాయికట్టి—డెభ్భై వేలు—అది తాకుపాటు కొట్టాడండీ—పుగాకుముక్క లదుక్కునే సన్నాసి—కాదు కాని—వెంగళరావు రేసుల కెళ్ళొట్ట ఆ పంతులమ్మ పీనుగుని ఎంటేసుకొని—అది వరేగాని రఘుపతిగారూ— పుగాకు కాడలుంటే నాలుగు పంపండని వారి గాణ్ణంపా సందేశ—తమదగ్గరకు రాలా?' అంటూ ఆవలించాడు మున్సబు అతి పోయినదున్నను ఆపేక్షలేక చూస్తూ.

'కోనేటిరావు బాంకు సొమ్ము తిన్నాడని మీరు ప్రపంచమంతా అల్లరి చేశారు గానీండీ— ఆ మున్సబుమాట విని—నెత్తి మీదా వెంట్రుకలు లేని ప్రతిధ్వనిస్తూ

[illegible]— అన్న పేరూ ఊళ్ళపేరుపెట్టి తీసుకుని అంతా మున్నటే తగలేశాడు చీట్లాటలో' అంటూ తనబాధలు చెప్పుకున్నాడు కోనేటిరావు అన్నిమరిచిపోయి అంతటి మనిషివచ్చి సహాయం అర్థించినా.

'మొన్నేగదుటయ్యా అమ్మాయి పెళ్ళి చేసి కన్నబిడ్డ సుఖంకంటె ఈదిక్కుమాలిన జీవితాని కింకేం కావాలని—ఎత్తులేకపోయినా తెగించి — నిక్షేపంలాంటి సంబంధంచేశా. పట్టుబట్టలకే అయింది నుక్తో పదిహేను వందలకు పైచిలుకు. ఇదిగాక మోటారు సైకిలు లాంఛనం అప్పుతుని— పెళ్ళికొడుక్కి ప్రత్యేకంగా మూడువేలు ఏకాంత అప్పచెప్పి. ఏదో ఆరుగురు ఆడబిడ్డలుంటూ అర్థసూట్లు వదనోట్ల లాంఛనాల్లా—ఐందివేల కట్నం కాకముక్కో. మొత్తం ఇరవైదాకా లేకిందయ్యా. అయితేనేంలే. అల్లుడు బంగారు ముముక్కో. అమెరికా వెళ్ళి తేవ్వక్కా పోతున్నారు అల్లుడూ అమ్మాయిహో— కాని—యింకా బయటపడ లేదయ్యా నేను గూడా— చివరకు అల్లుడ్ని అప్పడిగి తీసుకోవలసి వచ్చింది. మనలో మాట అమ్మాయున్నా—మే మనం ప్రాణంతో అందాకా ఎందుకూ? మా వియ్యంకురాలు— కావేరమ్మంటే మాటలా. పెళ్ళికొవరం పెళ్ళికి వేసుకోనిచ్చా? ఉహూ! పాప కంటే ప్రపంచాలతయారై—దీన్ని నాకా తిప్పలూ పెట్టా అని ప్రయత్నంతో అల్లుడిదగ్గర ఈ ఆటలు సాగలేదనుకో. తన్నితరిమేశాట్ట ఏం తల్లయితే మాత్రం? అదేమరి—అంత చదువుకున్న వాడు గనకనే ఏప్పార్సియప్పంటే మాటలా ఏమిటి? 'అంటూ తన కూతురు సంసార వైభోవాన్నిగురించి ఏకరువు పెట్టాడు కరణంగారు.

తిరిగి తిరిగి యింటికిజేరిన తండ్రిని భోజనానికి లేవండినాన్నారూ' అంటూ పిలిచింది పావని.

'లేదమ్మా! కడుపు నిండిపోయింది. నా ప్రయోజకత్వానికి చెరువై నిండి పోతున్నదన్నదమ్మా కడుపు—ఓడిపోయాను తల్లీ—పాడుచేస్తున్నా నీ జీవితాన్ని'— వాపురుమన్నారు రఘుపతిగారు.

(ఇంకా ఉంది)

అందానికి చిట్కాలు

కొంచెం జుట్టు ఎక్కువగా పండిన వాళ్ళు జుట్టంతా డై చేసుకోవడం సుఖం. స్టిక్‌తో పట్టిస్తే ముఖానికీ, చేతులకీ రంగు అవుతూనే ఉంటుంది. పైగా తువ్వాళ్లూ తలగడ గలీబులూ పాడవుతాయి. డై అలా అంటుకోదు.

* * *

ఎంతో అందంగా డ్రస్ చేసుకునే అమ్మాయిలు తమ మోచేతులు మరిచి పోతారు. అసహ్యంగా నల్లగా ఉంటాయి. ఈసారి గమనించండి. కొంచెం నిమ్మకాయ ఒప్పుతో రోజూ తోమించండి. మోచేతులు కూడా రంగుమారి అందంగా ఉంటాయి.


లవ్ లెటర్
4
బొమ్మల కథ సీరియల్
శంకు
తెలివి తేటలు ప్రదర్శించమంటే బ్లేస్ పిన్ పట్టుకుని షర్టింగ్ క్లాత్ అంటారె ఎవరో!
నోర్ముయ్! నీ బోడి సలహే నన్నిలా అవమాన పర్చింది!
అసలు ఇంతమందిలో పరిచయం చేసుకోడం వీలు పడదురా! సుజాత ఒంటరిగా కనబడితే బావుణ్ణు!
సుజాతని ఒంటరిగా కల్సుకోడం ఎలా వీలుపడుతుందో ఆలోచిస్తున్న వాళ్ళకి ఉన్నట్టుండి ఓ సుజాత ఫ్రెండ్ మాటలు వినిపించాయి!
రేపొద్దున తొమ్మిదిన్నరకల్లా కాచిగూడా కొచ్చేయ్! అక్కణ్ణుంచి మనమంతా కల్సి మాధురి వాళ్ళింటికెళ్దాం!
COSMETICS
వచ్చేటప్పుడు నీ కెమిస్ట్రీ రికార్డు కూడా పట్రా సుజీ!
రేయ్! నా సుజాత కెమిస్ట్రీ స్టూడెంట్‌లా కనబడ్తోంది!
అదిసర్లేగాని! రేపు తొమ్మిదిన్నర యేసరికి సుజాత కాచిగూడలో ఉంటుందోయ్!
ఔన్రోయ్! నిజమే!
COSMETICS
కాచిగూడ ఏ బస్ వెళ్తుందిరా?
పంతొమ్మిదో నెంబరు!
SAYONARA COSMETICS
(ఇంకా ఉంది)

కిలిం గిలి గిలం

అవసరాల నారాయణరావు



హైదరాబాద్‌లో ఎక్కడికైనా వెళ్ళా లంటే ఆర్టీసీ బస్సులోనే వెళ్ళాలి!

ఆర్టీసీ బస్సులు మనిషికి సహనాన్ని నేర్పుతాయ్!

మూలుగుతూన్న అవయవాలను మొరాయించి నించోవటం వస్తుంది!

ఇంకోపాటి కూడా నేర్పుతాయ్.

పనికి రాకుండగా పోయిన కాలం విలువను కట్టుకోవటం తెలుస్తుంది.

ఆవేళ ఆదివారం;

ఆదివారం నాడు స్కూళ్ళా, కాలేజీలూ, ఆఫీసులూ దుకాణాలూ — వీట న్నింటికీ సెలవ్.

ఆర్టీసీ బస్సులు చాలా వాటికి కూడా సెలవ్.

యూనివర్శిటీలో మధ్యాహ్నం రెండు గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలేవో వున్నాయ్.

భోజనం చేసి, పాన్ నములుకుంటూ కోఠీదవాఖానాకు ఎదురుగా వున్న నంబర్ త్రీ బస్ స్టేజి దగ్గరకు వెళ్ళాను.

ఒక రైలు జనం వున్నారక్కడే.

రైలెక్కే వాళ్ళు క్యూలో నించోరు. నేనూ నించోలేదు.

'కాళ్ళా నడుం పడిపోతున్నాయ్; కాస్సేపు దిగుతల్లీ!' చంకనున్న రెండేళ్ళ పిల్లను కిందికి దింపి పేవ్‌మెంట్ దాటి కట్టు అంచుమీద ఉసూరొమంటూ చతికిలబడిందా పిల్లల తల్లి.

'పొద్దు పోతుంది పద్మరూ! ఎంత సేపని, పడిగాపులు పడతాం యిక్కడ' ముందూ వెనకా ఆడుతూన్న మధ్యతరగతి మొగుణ్ణి పెళ్ళాం రిక్షా బేరం ఆడమని కొరుక్కు తింటోంది.

'ఎల్లుండి కాని జీతాలు రావ్, రేపు పాలకో' పెళ్ళాం చెవిలో సోష లిజాన్ని వల్లించాడు మొగుడు.

'ధరమాత్ములు... వంటోడి పాలకు నయాపైసా దానం సెయ్యండయ్యా!' చంకనున్న ఏడాదిన్నర కుర్రాణ్ణి చూపించి ప్రణాళికలకు ప్రతిరూపంగా వున్న వో తల్లి మనిషి మనిషికీ వెళ్ళి చెయ్యి చాస్తోంది.

'ఫో...ఫో!' కూటికి గుడ్డకి కరువు లేని లోకాల్లో కూడా ఏమి టిదని కసిరి కొడుతున్నారు కొందరు స్వాప్నికులు.

సూటూ, బూటూ, హ్యాటూ వేసుకుని ఒక బిర్లా సోషలిజానికి అందకుండగా ఆ దరిద రోడ్డుమీద పారిపోతున్నాడు డాడ్జిలో!

'దగ్గం తర్వాత నీ కారును మా వెనుట్తో కడిగిపెడతాం లేరా! ... మాకు కొంచెం లిఫ్ట్ యివ్వరా బాబూ!' తెల్ల ప్యాంటూ, గళ్ళ లాల్చీ తొడుక్కుని నా ప్రక్కన నించున్న వో కాలేజీ స్టూడెంట్ చిన్న జోక్ విసిరాడు.

పదినిముషాల క్రితం తన మొగుడు బేరమాడి వొదిలేసిన రిక్షాలో, అంతవరకూ తమ ప్రక్కన నించున్న చిలకాగోరింకల కొత్త జంట చటుక్కున ఎక్కి కూర్చుని వెళ్ళిపోతూంటుంటే దిష్టి తగిలేలా చూస్తూ నించుంది మధ్య తరగతి వాడి పెళ్ళాం.

'యూనివర్శిటీలో ప్రోగ్రాం రెండు గంటలకే,'—

జ్ఞాపకం వచ్చి, ప్రక్కనున్న గళ్ళ లాల్చీ స్టూడెంట్‌ని టైమడిగాను.

'ఇంకో ఘంట మనం యిక్కడ నించుంటే, యూనివర్శిటీలో శ్రమపడి ఇంక కూర్చోనక్కర్లేకుండగా, వెళ్ళిపోయే వాళ్ళతో కలిసి మనమూ వెళ్ళిపోవచ్చు ఎంచక్కా!' - అన్నాడు రిస్టు పైకి తిప్పి చూసుకుని.

ప్రోగ్రాంకు వెళ్ళదలచుకున్న వాళ్ళం అంతా నవ్వుకున్నాం.

అంతలోనే...

'అదిగో మన డాడ్జి వస్తోంది!' గళ్ళ లాల్చీ స్టూడెంట్ అరిచాడు.

స్త్రీల కళాశాల కెదురుగా వున్న ట్రాఫిక్ ఐలాండ్ దగ్గర మలుపు తిరుగుతోంది ఆర్టీసీ బస్.

బస్సులో రెండు రెట్ల జనం!

మా వొంటిమీది గుడ్డల్ని రాసుకుంటూ ఆగింది బస్సు.

ఒక్క ఉరుకు ఉరికారందరూ బస్సు మీదికి.

ఫుట్‌బోర్డు ముందు వో చిన్న కురుక్షేత్రం!

నేనూ యుద్ధంలోకి ముందు వురికిన వాణ్ణే. కాని, చివరి క్షణంలో ఉత్తరకుమారుణ్ణై పోయాను.

వెనక్కు వచ్చేసి, తేనె పట్టులో ఈగల్లా ఒకరిమీద ఒకరు పడి తన్నుకుంటూ, ఫుట్‌బోర్డు మీద వేళ్ళాడుతూన్న జనాన్ని చూస్తూ నించున్నాను.

ఇంతసేపూ ఎక్కడుందో, ఇందాకటి ముసిల్ది, చటుక్కున వచ్చి, వో ముసలాయన్ని మోచేత్తో ఒక్క తోపు తోసి పడగొట్టి, కెవ్వుమని అరిచేలా ఇద్దరి పిల్లల్ని తొక్కేసుకుంటూ, కుమ్మరి పురుగు మట్టిని దొల్చుకుంటూ భూమిలోకి జొరబడినట్లు గుంపులోకి జొరబడింది.

ఎక్కుతూన్న జనం యింకా ఎక్కుతూండగానే, గంట లాగును గుంజేశాడు కండక్టర్.

కంచు చప్పుడు యింకా కప్పులో వుండగానే బస్సును ముందుకి వురికించేశాడు డ్రైవర్.

బరువుగా పోతూన్న బస్సును చూస్తూ అలాగే నించున్నానక్కడ.

పదిబారల దూరంలో, రోడ్డు మీద పిల్లాన్నెత్తుకున్న ఆ ముసిల్ది చటుక్కున కనిపించింది.

'అరే!...ఈ మనిషి యిక్కడే వుండిపోయిందే!' ఆశ్చర్యపోయాను.

వెనక్కి తిరిగి తిరిగి మరీ చూస్తూ, పేవ్‌మెంట్ వారే నడుచుకుంటూ నా వైపు వస్తోంది.

'ఏం అమ్మీ! జొరబడినట్లే జొరబడి ఆఖరికి దిగబడిపోయావ్?' అంటూ పరామర్శించాను, దగ్గర కొచ్చాక.

'ఏం సెయ్యాలయ్యా! సంటోడు వూపిరాడక బెక్కు బెక్కుమంటూ వున్నాడు. ఇంకో మోటర్లో పోవచ్చులే గందా అని దిగబడిపోయా.'

నాకు సమాధానం చెబుతూనే, పమిటి కిందనుంచి చీరకట్టు దగ్గర చెయ్యిపెట్టి,

'మంచి సేతిగడియారం ఒహటున్నాది, తీసుకుంటావా అయ్యా?' వోసారి అటూ యిటూ చూసి, పొదిని ముడతలను తీసి, తన గుప్పెట్లోవున్న గడియారాన్ని నాచేతిలో పెట్టింది.

గతుక్కుమన్నాన్నేను.

ఫ్యావర్‌లూబా స్టెయిన్‌లెస్ స్టీల్ క్యాలెండర్ వాచీ.

పొన్నచెట్టు ఆకుల మధ్యనుంచి సూర్యకిరణాలు నూరుంబరు నూలు దారాల్లా సన్నగా, నిటారుగా, నా చేతిలోవున్న గడియారంమీద పడి, అది తళ తళ మెరుస్తోంది.

సెకండుహ్యాండు చురుకైన గానుగెద్దులా తిరుగుతోంది.

కీ—రాడ్‌కి ముందు, డయల్ అంచున వున్న చిన్న చదరంలోంచి ఎర్రరంగులో ఇరవైరెండు అంకె కన్పిస్తోంది.

వాచీ లెదర్‌స్ట్రాప్ మాత్రం ఒక్కవక్క సగం తెగివుంది.

'ఎక్కడిది నీకీవాచీ?' వాచీ తిరగా మరగా తిప్పిచూస్తూ అడిగాను.

'ఆళ్ళ అయ్యదయ్యా!' చంకనున్న కుర్రాడివైపు చూపించింది.

'వీళ్ళయ్య ఏం చేస్తున్నాడు?' వాచీని వెలుగుకు ఆడించి పెట్టుకుంటూ అడిగాను.

'కలాసీ అయ్యా!'

వోసారి వెనక్కు తిరిగి చూసింది.

'వాచీ చేతికి కట్టుకుని మరీ కలాసీ పని చేస్తాడా వీళ్ళయ్య?'

ఆ అమ్మి ఉలిక్కిపడింది.

'కాదయ్యా!' అంతలోనే మళ్ళీ సర్దుకుని, అంది 'ఇశాకపట్నం వోడరేవులో ఈళ్ళయ్య పనిసేత్తా వుండేవాడు. అక్కడ వోదొర ఆళ్ళదేశం ఎల్లిపోతా, ఈడికి యిది బహుమతి యిచ్చేసి పోయిండట.'

'వారెవ్వా!...' నవ్వుతూ అడిగాను అది సరేగాని, ఈబెల్టు యిక్కడ ఇలా సగానికి తెగిపోయి వుందేం?'

'అఖ్ఖర్లేని బేరం ఎందుకు సేత్తావ్, తే!' గుడ్లురుముతూ చూస్తూ, నాచేతిలోవున్న గడియారాన్ని చటుక్కున గుంజేసుకుని చీరకట్టు దగ్గర దోపేసుకుంటూ, బస్సుపోయిన వైపు చరచర నడుచుకుంటూ వెళ్ళిపోతూంది.

పాతిక ముప్ఫయ్‌బారల దూరం వెళ్ళి వుంటుంది.

అంతలో పేవ్‌మెంట్‌మీద పెద్ద పెద్ద అంగలు వేసుకుంటూ అటునుంచి వో యువకుడు వస్తున్నాడు.

ముప్ఫయ్ ఏళ్ళు వుంటాయ్ బాగా ఒడ్డూ, పొడుగు వుంటాడు, నీలిరంగు నిలువుబారలున్న తెల్ల టెర్రిలిన్ షర్టును పలకరంగు వులెన్ ప్యాంట్‌లో టక్ చేసుకున్నాడు. క్రాఫింగ్ నున్నగా దువ్వుకున్నాడు. ఎండ కళ్ళద్దాలు పెట్టుకున్నాడు. ఎడంచేతిలో గోల్డ్‌ఫ్లేక్ సిగరెట్ ప్యాకెట్టూ, అగ్గిపెట్టె వున్నాయ్. పెద

సిగరెట్టు వేళ్ళాడుతోంది.

ఆ పెద్దమనిషి కళ్లకు అడ్డంపడి చిరకట్టుతో దోపుకున్న వాచీతీసి చూపించింది.

వాచీని చూస్తూనే అతగాడి మొహం వికసనవ్వుతో విప్పారింది.

హుషారుగా ఒక్కసారి దమ్ములాగి, సిగరెట్టును గుప్పున వదిలేస్తూ, వాచీని ఒకసారి పరీక్షగా చూసి, ప్యాంట్ జేబులో పెట్టేసుకుని, అదే జేబులోంచి నోటు తీసి ఆ ముష్టిదానిచేతిలో కుక్కి, హడావుడిగా పెద్ద పెద్ద అంగలు వేసుకుంటూ వచ్చేస్తున్నాడు.

'ఏటయ్యా?, అయిదు రూపాయలు సేతిలో పెట్టావ్?' నోటున్న చేతిని ముందుకిచాచి పరుగులాంటి నడకతో వెంటబడింది ముష్టిది.

'హా...హా!' కసిరి కొట్టాడా పెద్దమనిషి.

'నా గడియారం నాకిచ్చెయ్.'

అతగాడు పట్టించుకోలేదు, తన ధోరణిలో తాను వచ్చేస్తున్నాడు.

'ఏటి ఆఘరానా?' చటుక్కున ఆ పెద్దమనిషి చొక్కాపట్టుకుంది వెనకాతల్నుంచి ముష్టిది.

వేపలా గిరుక్కునతిరిగి, ముష్టిదాని చెంప పగిలేటట్టు తీసిపెట్టి ఒక్క లెంపకాయ కొట్టాడతను.

'గడియారం యిచ్చి మరీ కదులు!' నో(ప్రక్క చేతో చెంప తడువుకుంటూనే పురిమింది. చొక్కానుమాత్రం వదల్లేదు.

దాని ధోరణకు నేను నిశ్చేష్టుణ్ణి అయ్యాను.

'ఇంతలో చుట్టూ జనం మూగేయ్యటం మొదలుపెట్టారు.

'బీదముండ, పాపం, పోనీలే! ... పోయిందనుకున్న తన వాచీ మళ్లీ దొరికింది. అంతేచాలు అని, సంతోషంగా కొద్దీ అయిదు రూపాయలు చేతిలో పెడితే పోక. పైగా చొక్కా పట్టుకుంటావుటు బద్మాష్!' పిప్పు ఊడి పిమ్మాన్ని గుడ్లతో పట్టుకుని, వెనక నుంచి ముందుకి పూనికతో ఒక్క గుంజా గుంజి, నేలమీద విసిరికొట్టి, బూటు కాళ్ళతో పిక్కబలం కొద్దీ తన్నటం మొదలుపెట్టాడా పెద్దమనిషి.

నా చెయ్యికాస్త మించి, ఇంకా

తిమింగిలగిలం

వాట్టకు కరిచిపెట్టి పట్టుకునే పిల్లకోతిలా, తల్లి పదువులను గట్టిగా కౌగలించుకున్న ముష్టిదాన్ని కొడుకు ఒకటే ఏడుపు.

తన వాచీని కొట్టేసిన దానికి అయిదు రూపాయలు ధర్మం చెయ్యటంలో ఆ పెద్దమనిషి చూపించిన ఔదార్యానికి ముగ్ధుణ్ణై, అతడి ఉన్నత సంస్కారాన్ని ఆంతరంగికంగా అభినందించాను.

'ఈ మధ్య బస్సుస్టాండుల్లోనూ, రైల్వేస్టేషన్లలోనూ ఎక్కడ చూసినా యిలా మరీ ఎక్కువైపోయింది...

జనం రద్దీగా వున్నప్పుడు చూసి, నిజంగా ప్రయాణం చేసేవాళ్లలా గుంపులోకి జొరబడటం, జొరబడినట్లే జొరబడి అదను చూసుకుని జేబులు కత్తిరించి పర్సులు కాజెయ్యటం, గొలుసులు కోసి వాచీలు కొట్టెయ్యటం... ఒకటేవిటి?... ఏది అందితే అదీ.' చుట్టూ మూగిన జనంలోంచి ఎవరిదో కంఠం అక్కసు కక్కుకుంది.

'అలా చూస్తారేవిటి? తన్నండి బాగా బుద్ధి వచ్చేలా చావ తన్నండి!' ఆవేశంతో మరొక కంఠం.

అంతే. అక్కడ వున్న జనం అంతా మూకుమ్మడిగా ఒక్కసారిగా ఆ ముష్టిదానిమీద కొండ విరిగి మీద పడ్డట్టు, విరుచుకుపడ్డారు.

వాళ్ళా అలా విరుచుకు పడగానే, బట్టలకయిన మట్టిని వేళ్ళతో జాడిస్తుగా దులుపుకుంటూ జనంలోంచి బయటకు వచ్చి, ఆ దారిన ఖాళీగా వెళ్లిపోతూన్న ట్యాక్సీని ఆపి, చటుక్కున అందులో ఎక్కి కూర్చుని చక్కాపోయాడా పెద్దమనిషి.

అతనూ అలా వెళ్లిపోయిన కాస్సేపటికి తలో దెబ్బా వేసిన వాళ్లందరూ కూడా వెనరదారిన వాళ్ళు వెళ్లిపోయారు.

రెండు చేతులతోటి నడుం పట్టుకుని 'అమ్మో' అని బాధగా మూలుగుతూ లేచింది ముష్టిది.

దాని పెదవులు చిట్లి రక్తం కారుతున్నాయ్.

దవడమీద అయిదు వేళ్ళూ అచ్చులు కళ్ళమ్మట నీళ్ళు కారుతున్నాయి.

ఒళ్ళంతా కొట్టుకుపోయింది.

తాటికాయ పీసులావున్న తల నిండా మట్టి.

తొడుక్కున్న రవిక పేలికలై వేళ్ళాడుతోంది.

లేచి నిలబడుతూనే, 'చంకనున్న కుర్రాడిఒళ్లంతా నొసారితడిమి చూసింది.

పవిటి ప్రక్కకుతప్పించి, రొమ్మును వాడినోటి కందించింది.

కనుబొమలెత్తి, రెప్ప వెయ్యకుండగా తల్లి మొహంలోకి చూస్తూ, వాడు పాలు తాగుతున్నాడు.

తన తల వాళ్లా దులుపుకుంది:

రక్తం కారుతూన్న పెదవుల్ని పమిటి కొంగుతో ఒత్తుకుంది.

'ఎదవ సచ్చినోడు...ఈడిస్నేతులు పడిపోను...ఈణ్ణి పెద్దమ్మోరు మింగెయ్య...

యాసం సూసి సదువుకున్నోడికి మల్లే కానొస్తే, సూపించాం. నా ఉసురు ఈడి పెళ్లాం బిడ్డలకు తగలకపోదు...'

దెబ్బతగిలిన కాలును కుంటుకుంటూ, నా ముందునుంచి పోయింది ముష్టిది.

అర్ధగంట అయింది.

నే నింకా అక్కడే నించున్నాను.

బడీ చౌడివైపునుంచి నో ఆటోరిక్షా దూసుకుంటూ వచ్చి, హఠాత్తుగా నా ముందు ఆగింది, పేవ్‌మెంట్ అంచుకి మూరెడు దూరంలో.

తెల్లప్యాంటూ, గళ్ల షర్టూ తొడుక్కున్న కాలేజీ స్టూడెంట్ అందులోంచి అత్రంగా కిందికి వురికాడు.

పరీక్ష తప్పిన విద్యార్థి మొహంలా వుంది అతడిమొహం. ఇందాకటి ఉత్సాహం, ఉల్లాసం మరి ఏమైపోయాయో కిందికి ఉరుకుతూనే అతడు చుట్టూ నేలమీద అంతా పరీక్షగా చూడటం మొదలు పెట్టాడు.

'ఏమిటలా చూస్తున్నారూ?' అడుర్దాగా అడిగాను.

'ఎ...క్క...డ వే...డి...పో...యిం...దో, ఎ...లా...ప...డి...పో...యిం...దో కా...సే,' ఉంఖరాలు చేస్తూన్న వాడి స్వరంలా వుంది అతడి స్వరం 'నాకి...ష్ట...వా...చీ ప...డి...పో...యిం...దండీ!'

వేళ్ళు రెండూ స్వగ్‌లో పెట్టిపట్టి

వారఫలం

5-6-1970 శుక్రవారం మొదలు 11-6-1970 గురువారం వరకు

మేషం : వృత్తి వ్యాపారాల్లో మీ కార్య కలాపాలు చురుకుగా సాగుతాయి. రాజకీయ వ్యవహారాలు బాగా ఉంటాయి. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. విద్యావైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది. వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

వృషభం : భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. మిత్రులకు సహాయం చేస్తారు. ప్రయాణాలు ఫలిస్తాయి. వారం ఆఖరులో మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది. పోటివారిలో గౌరవం బాగా ఉంటుంది.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మిథునం : వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. నూతన వ్యవహారాలు లాభదాయకంగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. విద్యావైజ్ఞానికరంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరుతాయి.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. అలంకార వస్తువులు కొంటారు.

కర్కాటకం : కొన్ని వ్యవహారాల్లో మీరు శ్రమపడినా, ప్రయోజనం ఉండదు. అధికవ్యయం జరుగుతుంది. వారంమధ్యలో అన్ని వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. దైవకార్యాలు నెరవేరుతాయి.

సింహం : వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. వారంమధ్యలో ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. వారం ఆఖరులో తిరిగి అనుకూల పరిస్థితులు యేర్పడతాయి.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

కన్య : అన్ని వ్యవహారాల్లోను సౌకర్యసౌలభ్యాలు బాగా ఉంటాయి. ప్రయాణాలోచనలు చేస్తారు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం ఆఖరులో మీ తాలూకు వస్తువులు పోవచ్చును. అధికవ్యయం జరుగుతుంది.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. పుణ్యకార్యాలు చేస్తారు.

తుల: వృత్తిలో అనుకూల వార్తలను వింటారు. నూతన వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. స్థిరాస్థి వ్యవహారాలు బాగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. బంధుమిత్రులను కల్సుకొంటారు.

వృశ్చికం : సహాయం చేస్తామన్న వారు సమయానికి తప్పుకోవచ్చును. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారంమధ్యలో వ్యాపారంలో ఆదాయం బాగా ఉంటుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. సాంఘిక కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. సంతోషకరమైన వార్తలను వింటారు.

ధనుస్సు : అన్ని వ్యవహారాలు అనుకొన్నట్లుగా నెరవేరతాయి. ప్రయాణాలోచనలు చేస్తారు. వారం మధ్యలో ఆందోళన కలుగుతుంది. వృత్తిలో యితరులని విశేషంగా నమ్మడం తగదు. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉండదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మకరం : వ్యాపారంలో పోటీవారితో పోటీ పెరుగుతుంది. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడుతాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి. వారం ఆఖరులో మీరు అనవసరమైన శ్రమకు గురి కాగలరు.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.


కుంభం : వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. సాహిత్యకళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. పోటీవారితో మాటపట్టింపులు తగవు. ఉద్యోగంలో యితరుల నిమిత్తం శ్రమకు గురి కాగలరు. వారం ఆఖరులో ప్రయత్నించిన ప్రతిపనీ సులువుగా నెరవేరుతుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. దైవకార్యాలు నెరవేరతాయి.


మీనం : సామాన్యమైన పనులకు కూడా యెంతో కృషి చేయవలసి వస్తుంది. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. ఏ వ్యవహారంలోను యితరుల మీద ఆధారపడడం తగదు.

స్త్రీలకు—బంధువులకు సహాయం చేస్తారు. విలాస వస్తువులు కొంటారు.

—మహేష్



ఈ కథ ప్రచురించవద్దు!



'ఒరేయ్! నాయనా! కాస్త స్వప్నలోకం లోంచి ఉన్న లోకంలోకి ఊడిపడరా!' అంటూ వగరుస్తూ వచ్చిన వాసును చూడగానే రాస్తున్న కథను ఆపేసి తలెత్తి చూశాను.

ముఖమ్మీదికి పడుతున్న జుట్టు, రోషంతో ఎగిరెగిరిపడుతున్న ముక్కుపుటాలు, అవమానంలో రంగులు మార్చుకున్న చెక్కిళ్ళు, కోపాగ్నితో కాలిపోతున్న కళ్ళు వాసుగాడి వాలకం అందరికీ అర్థమయ్యే సినిమా భాషలో చెప్పాలంటే, హీరోయిన్ చేత పరాభవించబడినప్పుడు రాజనాల వదనం ఎలావుంటుందో అలావుంది వాసు గాడి వాలకం.

'ఇప్పుడేం కొంప మునిగిందిరా బాబూ!' అంటూ కుర్చీలోంచి లేచాను.

'కొంప మునగటం కాదురా నాయనా! నా పరువే గంగలో మునిగిపోయింది' అంటూ నీరు కారిపోతూ కుర్చీలో కూలబడ్డాడు.

అప్పటివరకూ కథాగమనంలో లీనమైన నా మనస్సుకు వాడి ఆందోళన అర్థంకాలేదు.

'ఒరేయ్! నా ప్రాణం తీయక విషయమేమిటో వివరించరా?'

'నీలాంటివాడికి చెప్పినా ఒకటే ఆ నిర్జీవమైన గోడకు చెప్పినా ఒకటే! అయినా అడిగావు కనుక చెప్తున్నాను. ఆదరిస్తావో, అసహ్యించుకుంటావో అంతా నీ ఇష్టం! అక్కడ...అదే ఆనందానికి ఆశ్రయమైన మన ఆఫీసులో, అంత మందిలో ఒక అబలచేత అవమానం పొందిన ఈ అసమర్థుడు 'ఆత్మహత్య చేసుకోవాల్సిన అగత్యం ఏర్పడినదంటే' నీవు నమ్ముతావా?'

వాడిమాటల్ని వెంటనే అర్థం చేసుకోలేకపోయాను. ఆఫీసంటున్నాడు, అబలంటున్నాడు, అవమానమంటున్నాడు...ఏమిటో? ఆడపిల్లల్ని ఎలా ఏడ్పించాలి అన్న విషయమ్మీద పి.హెచ్.డి. చేసి స్కాలర్ అనిపించుకుంటున్న వాసు అబలచేత అవమానింపబడటమా?

అర్థంకాని ప్రశ్నతో అలమటిస్తున్న నా మనస్సుకు మరింత పని కల్పించకుండానే వాసుగాడు చెప్పేశాడు. 'మన టైపిస్టు నాగమణి వున్న వల్ల[illegible]

నవ్వులపాలు చేసిందిరా!'

నేను నమ్మలేకపోయాను ఎందుకంటే నాగమణిని మావాడు ఎప్పుడూ ఏదో మాటలని ఏడిపిస్తాడన్నవిషయం అందరికీ తెల్సు!

'వీడు నాపాలిట యమునిలా తగలడ్డాడే!' అని రోజూ స్వగతంగా అనుకునే నాగమణి ఈవేళ వాసుగాణ్ణి అవమానించినదంటే నమ్మటం విషయం ఎలావున్నా ఆ హఠాత్సంఘటనకు నా పెదాలమీద చిఱునవ్వు చిందులాడింది.

'అంతేలేరా! మీరంతా మిత్రద్రోహులు! నువ్వేకాదు! మన డిపార్టుమెంట్లో పక్షులన్నీకూడా అలాగే పళ్లికిలించాయి. నేనో ప్రక్క అవమానంతో కృంగిపోతుంటే, మీరు ఖులాసాగా నవ్వుతున్నారా?'

'దానిక్కాదురా నేను నవ్వేది! విధి విధానానికి నవ్వొచ్చింది! కాకపోతే నాగమణిపాలిట విలన్‌లా తయారైన నీకు అవమానమేమిట్రా?'

'అదే బ్రదర్! అనుకోని అఘాతం తగలగానే నేను కూడా కొయ్యబారి బదులు చెప్పలేకపోయాను. గతంలో ఎన్నోసార్లు ఎన్నో పర్సనల్ అప్లికేషన్లు టైప్ చేయించాను. కాని ఎన్నడూ నేటిలా జరుగలేదు!'

'ఇంతకీ అసలేమైందో చెప్పరా!' అని ఆతృతతో అడిగాను.

'ఈ వేళ సాయంత్రం నాల్గు గంటలకు మన ఆఫీసరు వాళ్ల బామమరిది ఎవడో వస్తే మ్యాట్నీకి చెక్కేశాడు. ఆ ముసలాడు అటు పోగానే మన డిపార్టుమెంట్లో పక్షులన్నీ రెక్కలు దులుపుకుని సీట్లు వదిలి బాతాఖానీకి దిగాయి. నేను కూడా అందరిలాగానే దుకాణం సర్దేసి కుర్చీలోంచి లేచేసరికి టేబిల్ మీదున్న కవరు నా వైపు జాలిగా చూసింది. గబ గబా అందులోవున్న కాగితాల్ని తీసుకుని నాగమణి సీటు దగ్గరకు బయల్దేరాను. ఇంతకీ ఆ కాగితాలేమిటో చెప్పటం మర్చాను. మా తమ్ముడు ఏదో బ్యాంకుకు అప్లై చేస్తున్నాడంటే బయట టైపు చేయిస్తే అనవసరంగా అర్ధరూపాయి దండగవుతుందని ఆఫీసుకు తెచ్చాను. నాగమణికి లీజర్‌గా వున్నప్పుడు టైప్ చేయించవచ్చునని టేబిల్‌మీద పెట్టాను. నేను ఆమె దగ్గర కెళ్లేసరికి ఏదో డిటెక్టివ్‌నవల చదువుతూంది. నా దగ్గు విన్పించగానే తలెత్తింది. ముందు నా ముఖం వైపు, తర్వాత నా చేతిలోవున్న కాగితాలవైపు, ఆ తర్వాత ఆమె చదువుతున్న నవలలోని పేజీలవైపు శరవేగంతో పరిగెత్తాయి ఆమె చూపులు. అంతులేని నిర్లక్ష్యం చూపిస్తున్న నాగమణి ప్రవర్తన నాకు విపరీతమైన ఆశ్చర్యాన్ని అంతకుమించిన కోపాన్ని కల్గించాయి. చుట్టుప్రక్కల మనవాళ్లెవరైనా నన్ను గమనిస్తున్నారేమోనని చూసేసరికి వాళ్ల యిదు జతల కళ్లు ఏదో సినిమాలో రొమాంటిక్ సీన్ చూస్తున్నట్లు నా వైపే చూస్తున్నాయి. నేనా చూపుల్ని భరించలేక చేతిలోవున్న కాగితాల్ని టేబిల్ మీదపెట్టి 'కాస్త అవి వన్ ప్లస్ వన్ టైప్‌చేసి పెట్టండి, అర్జంటు' అంటూ రాబోయేసరికి 'ఆగండి' అన్న స్వరం విన్పించింది.

'ఆఫీసు కాగితాలా? లేక పర్సనల్ పేపర్సా?' అని అడిగింది నాగమణి ఎడమ చేత్తో బాగా అలసిపోయినదానిలా కర్చీఫ్ తుడ్చుకుంటూ.

'మా తమ్ముడి అప్లికేషన్ లెండి' అన్నాను ఆమె కళ్లల్లోకి చూస్తూ.

'అయితే తీసుకెళ్లి రేపు తెచ్చుకోండి' అంది టైపుమిషన్ వైపు చూస్తూ.

ఆ మాట విని నిశ్చేష్టుడనయ్యాను! కలా? నిజమా? వైష్ణవ మాయా? ఏమీ తెలియని అయోమయంలో పడ్డాను.

'ఇప్పే పోస్టు చేయాలి!' అన్నాను.

'ఆఫీసరుగారు అర్జంటు కాగితాలిచ్చారు! అంత అర్జంటయితే టౌన్లో టైప్ ఇన్‌స్టిట్యూట్‌లు చాలా వున్నాయి' అని నవలలో తల దూర్చింది. అదో పెద్ద జోక్‌గా తీసుకుని మన దద్దమ్మలంతా హాలు దద్దరిల్లేలా నవ్వారు. నాకు ఒళ్లు మండిపోయింది. ఆ సమయానికి కాళ్లకు చెప్పులు లేకపోయినాయికాని, లేకపోతే దాని పళ్లు రాలగొట్టేవాణ్ణి! ఆఫీసులో ఆడదానిమీద చేయిచేసుకోవటం సభ్యతకాదని సంశయించాను.' అని కథ ముగించాడు వాసు.

'అవమానం సంగతి ఎలావున్నా, నీ రన్నింగ్ కామెంటరీ బాగుందిరా! అసలు ఆ ఫ్టరాల్ అర్ధ రూపాయికి ఆశించి ఆడదాని దగ్గర ఆబ్లిగేషన్స్ ఎందుకోయ్ నీకు?'

'ఏడ్చినట్లుంది నీ ప్రశ్న! అసలే ఎన్. జి. వో. గాళ్లం! గవర్నమెంటు ఇచ్చే జీతం కాంపౌండు ఇంటరెస్టులు కట్టడానికే చాలకపోతుంటే, ఉన్న సౌకర్యాలు కూడా వృధా చేసుకోమంటావా? మన మెంత? మన జీతమెంత? అయినా అసలుదానికి అంత ధైర్యం ఎలా వచ్చినదంట? ఆనాడు అరిటాకని అరిచేతిమందాన అక్షరాలు టేబిల్‌మీద చెక్కినా ఆఫీసరుతో చెప్పలేని పిరికిదానికింత ధైర్యం ఎలా వచ్చింది?'

వాసుగాడి ఆర్గ్యుమెంట్లో అసత్యం లేదన్పించింది. 'అరిటాకు' అన్నది వాసుగాడు నాగమణికి ప్రసాదించిన నాజూకైన బిరుదు. అసలా బిరుదు ప్రదానం చేయటానికి ప్రధాన కారణం వేరేవుంది. నాగమణికి సాహిత్యంలో ప్రవేశమున్న సంగతి వాసు చెప్పేవరకు నాక్కూడా తెలీదు. ఇప్పుడు ప్రతి పత్రికలోకూడా స్త్రీల సమస్యలంటూ కొన్నిఏర్పడి ముందుపేజీల సమస్యలను ఆ తర్వాత మగవారి సమస్యలను పెంచుతున్నమాట అందరికీ విదితమే. ఏదో ఓ మారు మూల పత్రికలలో స్త్రీల సమస్యలగురించి వివరిస్తూ వో వ్యాసం రాసిందట నాగమణి. ఆ వ్యాసానికి 'అరిటాకులాంటి ఆడది' అని టైటిల్ పెట్టిందట. ఇంకేముంది? ఆ వ్యాసం మన వాసుగాడి ఎక్స్‌రే కళ్లకు కన్పడటమే తడవుగా ఆఫీసుకు తీసుకొచ్చి అందరికీ చూపించి చివరకు ఆఫీసరుక్కూడా చూపించి అల్లరిచేశాడు. ఆఫీసరు సీట్లోలేని సమయంచూసి డిపార్టుమెంట్లో స్టాఫంతా ఒకరితర్వాత ఒకరు వెళ్లి నాగమణిని దర్శించి కంగ్రాచ్యులేషన్స్ చెప్పారు. స్టాఫంతా లంచ్‌కు వెళ్లినపుడు ఆఫీసరుకూడా ఆ అమ్మాయికి కంగ్రాచ్యులేషన్స్ చెప్పాడట లెండి. చూపులకు ముసలాడైనా ఆఫీసరుగారికి సాహిత్య వేత్తలంటే తగని ప్రీతి. కారణం ఆయనకూడా ఎప్పుడో వయస్సులో వున్నప్పుడు పది ప్రేమకథలు పత్రికకు పంపాడట! అవి ఇప్పటికీ తిరిగి రాకపోయేసరికి ఎప్పటికైనా పత్రికలవాళు ప్రచు

ఈ కథ ప్రచురించవద్దు!

రిస్టారేమో నన్న ఆశ ఇంకా ఆయనలో మిగిలిపోయింది. ఇక్కడ ఇంతకుమించి ఆయన సాహిత్య సేవగురించి చెప్పటం సమంజసంగా వుండదేమో! ఇక అసలు విషయానికి వస్తే వాసుచేసిన పబ్లిసిటీకి నాగమణి ఆనందించే వుంటుంది. 'నీకు ఎంతో ఋణపడి వున్నాను' అని మనస్సులోనే వాసుగాడికి థాంక్స్ చెప్పుకుని వుంటుంది. కాని ఆ మధ్యాహ్నం అనుకోకుండా ఆమెకో ఆపద కల్పించాడు వాసు.

'ఈ శుభ సందర్భంలో సెక్షన్లో అందరికీ కాఫీలు పోయించాలండీ!' అందరూ ఆ అభిప్రాయాన్ని ఆమోదించి బలపర్చారు. నాగమణి తెలివిగా తప్పించుకోవా లనుకుంది. 'ఆఁ ... దీని దేమున్నదండి! మైనర్ థింగ్! చిన్న వ్యాసం'

'నో, నో, మిస్. నాగమణి! మిస్టర్ వాసు కోరినది కరక్టే' అని ఆఫీసరు అర్డర్ జారీ చేసేసరికి నాగమణికి నెత్తిమీద పిడుగుపడ్డట్లయింది.

'నెలాఖరు కదా!' అని నసిగింది ఆఫీసరుకు వినబడకుండా. ఆమె ముఖంలో క్రమంగా రంగులుమారాయి. వాసుగాడు బయటకెళ్ళి మరో పావుగంటలో ఓ పాతిక వేడివేడి పాకెట్లు, పాతిక కాఫీలతో సహా హాజరయ్యాడు. అందరితో పాటు నాగమణికూడా ఆశ్చర్యపోయింది. తనే ఇనిషియేటివ్ తీసుకుని అందరికీ సర్వ్ చేసి చివరకు బిల్ తెచ్చి 'మీ దగ్గరడబ్బు లేదన్న విషయం గమనించి మన క్యాషియర్ కామేశం దగ్గర అప్పుతీసుకుని అరేంజ్ చేశాను ?' అంటూ ఆమెటేబిల్ మీద పెట్టేసరికి నాగమణి ముఖం మాడిపోయింది. కొత్త హీరోయిన్లను తను తీస్తున్న కొత్త పిక్చర్లో బుక్ చేస్తానని ఫోన్ చేసి పిలిపించి, పాత హీరోయిన్లనే కొన్ని అనివార్య కారణాలచేత బుక్ చేయాల్సి వచ్చిందని వాపోతున్న నిర్మాతను చూసిన కొత్త హీరోయిన్లా చూసింది నాగమణి వాసువైపు. వస్తున్నకోపాన్ని దిగమ్రింగుకుంటూ, 'నేను పార్టీ తర్వాత యిస్తానంటే తొందరపడ్డా రెందుకు?' అనిఅడిగేసరికి 'ఈవేళ యిస్తేనే యింపుగా వుంటుందని అరేంజ్ చేశానండి!' అని తన సీట్లోకిపోయి కూర్చున్నాడు వాసు.

'ఎప్పటికైనా తప్పదు కదండీ!' అని గుర్తుచేశాడు ప్రక్కసీట్లోవున్న ప్రభాకరం. రుసరుస లాడుతూ వాసుగాడిమీదున్న కోపాన్ని, కసిని ఆ పూటల్లా పోల్చామిషన్మీద చూపించింది నాగమణి.

'ఏమిట్రా ఆలోచిస్తున్నావ్?' అని వాసు అడిగేసరికి, వాస్తవంలోకి వచ్చాను.

'మళ్లీ ఏదైనా కథలగురించి ఆలోచిస్తున్నావా? అన్నట్లు, ఒరేయ్! ఒక సహాయంచేసి పెట్టకూడదూ? ఆ నాగమణిని ఒక వాంప్గా సృష్టించి ఓకథ రాసి పారేయకూడదూ? అప్పుడు నాకసి తీరిపోతుంది. ప్లీజ్! ఈపూటనే రాయి గురూ! నీకేం కావాలోచెప్పు! ఫ్లాస్కులో చాయ్పోయించుకు రమ్మంటావా? నో ప్యాక్ గోల్డ్ఫ్లాక్ తెమ్మంటావా? నోదస్తా కాగితాలు తెచ్చిపెట్టనా?' గుక్క తిప్పుకోకుండా అడిగేస్తున్న వాసునుచూస్తే నాకు నవ్వాగలేదు.

ఉద్యమానికి పోయింత్రానికి ఎంత తేడా? మనిషి నిజంగా ఎంతటి స్వార్థపరుడో ఎంతటి అవకాశవాదో వాసు ప్రత్యక్షంగా నిరూపించాడు. పొద్దున్న వాసు వచ్చేసరికి తను పోస్ట్మాన్ ముందురోజున తిరిగొచ్చిన కథను పరిశీలిస్తున్నాడు. వాడు వచ్చి రావటంతోటే తిరిగొచ్చిన కథను చూసి హేళన చేస్తూ, ఏం నాయనా? నీకు తిరిగొచ్చిన కథలకు సీరియల్ నంబరు వేస్తున్నావా? దీని నెంబరెంత?' అని అడిగాడు.

'ఏడిశావు లేరా? నీలాంటి చేతగాని వాళ్లంతా అలానే ఏడుస్తారు?' అన్నాను. నేను కసితో నిరుత్సాహంగా కథను పెట్టా.

'నిజంగానే ఏడ్వాల్సి వస్తుందేమోరా! నీగురించి నీకు తిరిగొస్తున్న కథల గురించి మీ పోస్ట్మాన్ డాన్స్ టాం టాం వేస్తున్నాడు.'

నాకు వాడిమాటలు బాధను కల్గించాయి. పోస్ట్మాన్ చేతిలో తనంత చులకనై పోయినందుకు విచారమేసింది. ప్రచురణ కాకపోయినా కనీసం తిరిగి వస్తున్నందుకు సంతోషిస్తే ఇదా ప్రతి

ఫలం?

'అందుకనే ఎందుకొచ్చిన గొడవగని, హాయిగా ఆ కథలు రాయటం మానేసి మన డిపార్టుమెంట్ అకౌంటెంట్ మెట్లు కట్టుకో! ప్రమోషనయినా వస్తుంది నాల్గురాళ్లు సంపాదించుకో, పిచ్చి' అన్నాడు. వాడిమాటలు నాకు చిరాకన్పించి 'నీకెంతసేపు తిండి, డబ్బు తప్ప వేరే ధ్యాసలేదు. కథా రచనంటే కూర్చుని కాజాలు తినటమను కున్నావా? ఎంత అనుభవంకావాలో ఎంత విజ్ఞానం వుండాలో నీకేం తెలుస్తుంది? ఒక్కసారే పెద్దరచయిత అయిపోవాలంటే ఇదేమైనా మంత్రి పదవిలాంటి దనుకున్నావా, వోట్లుకొనుక్కుని పేరు సంపాదించటానికి? పెద్ద పెద్ద రచయితలమని చెప్పుకుంటూ కాలర్లెత్తుకుని రోడ్లవెంట తిరుగుతున్నవారంతా నాలాగానే పాట్లుపడినవాళ్లే!' అని నాల్గు మాటలు దులిపేసరికి వాసు మాట్లాడలేకపోయాడు.

చివరకు 'ఏమోరా! అనవసరంగా బోలెడు టైము వేస్టు చేస్తున్నావని పిస్తుంది. వృథాగా సి. యల్. పెట్టి మరీ రాస్తున్నావ్ కథలు' అని విచారించాడు.

'ఇలాంటి సి. యల్స్ పోతేపోయాయి. ఈరోజు ముచ్చటైన మూడు మంచి కథలు రాయటానికి పూనుకున్నాను. రేపు దీపావళి రిజల్ట్సు రానివ్వవోయి, చూద్దువు గాని మన తడాఖా!' అన్నాను. రచయితకు అహంకారం, గర్వం పనికిరావని తెల్సినా వాడిముందు అలా అనాలన్పించింది.

'అసలు విషయం చెప్పటం మర్చాను పత్రికలో మొదటి ప్రయిజు బందర్లో వచ్చినదట.'

పత్రికలో ప్రయిజు తథ్యం అన్న ధీమాలోవున్న నాకు నిరాశ ఎదురైంది. అందరూ అంటుంటారు 'విజయవాడ రచయితలకు ప్రసిద్ధి' అని విజయవాడలో పుట్టి అక్కడే కథారచన అలవర్చుకున్నందుకైనా అదృష్టదేవత కరుణిస్తుందనుకున్నాడు తను.

'పోన్లే! ఇంకా రెండు ప్రయిజులున్నాయిగా!' అన్నాను నవ్వును తెచ్చిపెట్టుకుంటూ.

'నీకూడా ఈ వారంలోపు తెలుస్తుందట! ఇపుడు ఏకంగా బ్యాంకు చెక్కులే పంపిస్తున్నారట.'

తన ముఖంలో చోటుచేసుకున్న నిరాశ, నిర్లిప్తతను గ్రహించిన వాసు 'ఆ కథలు రాయటమెందుకు? ప్రయిజు రానందుకు అలా దిగులుపడి కూర్చోవటమెందుకు? నామాట విని ఆకథలు మానేసెయ్' అని మెల్లగా మందలించాడు.

...వాసు ప్రొద్దున్నచేసిన బోధకు ఇప్పుడుచేస్తున్న అభ్యర్థనకు ఎంత తేడా? ఉత్తరానికి దక్షిణానికి వున్నంత దూరంవుంది. అమాటే వాసుదగ్గర అనే సరికి 'నీవలా ఆశ్చర్యపోవటంలో అర్థం లేదు గురూ! నిన్నటివాకా అరిటాకని ఏడిపిస్తుంటే తలవంచుకుని కిక్కురుమనకుండా తన పనిలో తాను నిమగ్నమయ్యే నాగమణి నేడు తలెత్తి సూటిగా నాకళ్లల్లోకి చూస్తూ నామాటకు ఎదురు చెప్తుందా? ఇదిమాత్రం అనుకోని మార్పు కాదూ? ఏ క్షణానికి ఎటువంటిమార్పులు వస్తాయో మనకే తెలీదు' అని వేదాంతం మొదలుపెట్టాడు.


'అయిందేదో అయిపోయింది! ముందు ఆ అప్లికేషన్ బజార్లో టైప్ చేయించి ఇంటికిపోయి స్నానం చేసిరా! రేపు ఆలోచిద్దాం, నాగమణి గర్వభంగం విషయం' అని నేను అనేసరికి వాసుముఖాన్ని గంభీరంగా మార్చేసి 'నేనంత అసమర్థుడననుకున్నావా? అప్లికేషన్ ఆఫీసులోనే పెట్టి వచ్చాను. రేపు స్వయంగా నాగమణి స్వహస్తాలతో అది టైప్ చేయించకపోతే నా పేరు మార్చుకుంటాను' అన్నాడు సన్నగా పెంచుకుంటున్న మీసంమీద చేయివేస్తూ.

'ఏడ్చినట్లుంది నీ ప్రతిజ్ఞ! అనవసరంగా ఆ అమ్మాయితో అల్లరిపడకు!'

'రేపు చూస్తావుగా నా తడాఖా! వస్తా! గుడ్ ఈవినింగ్' అంటూ వెళ్లిపోయాడు వాసు.

వాసు వెళ్లిన దిక్కే కొన్ని క్షణాలు చూస్తూ నిల్చుండిపోయాను.

మరో అరగంటలో స్నానాదులు ముగించుకుని బజారు వెళ్లి భోంచేసి వచ్చాను. వచ్చేటప్పుడు వో దస్తా కాగితాలు, వో ఇంక్ బాటిల్ తెచ్చుకున్నాను. తెల్లవారేసరికి మూడు కథలూ పూర్తిచేసి మూడు పత్రికలకు పంపించాలన్న పట్టుదల నానుండి ఇంకా సడలలేదు. అప్పటికే రెండు కథలు పూర్తి కావటం చేత మూడో కథను గురించి ఆలోచించ



కొగాజు: "ఏమిటో, వాసుగాడు వచ్చి వెళ్ళిన క్షణంనుంచి నా మూడ్స్ మారి పోయాయి. ఎంత ఆలోచించినా అంద మైన థీమ్ అంతు చిక్కటంలేదు.

మెల్లగా టేబిల్ లైటు ఆర్పేసి మంచ మ్మీద పండుకుని జీరోవాల్ట్ బుడ్డి వెలుతుర్లో పైన తిరుగుతున్న సీలింగ్ ఫేన్ వైపు చూస్తూండిపోయాను.

ఎన్నివిధాల కథారచన సాగించినప్పటికీ పత్రికలవారికి నచ్చకపోవటానికి కారణం నా దురదృష్టమా? లేక రచనా లోపమా? —అని ఆత్మ విమర్శన చేసుకున్నాను. నేను వ్రాసిన కథలు నా ఆత్మకు పూర్తిగా తృప్తినివ్వటమే కాకుండా తోటి స్నేహితు లైన ప్రభాకరం, కమలాకరం, వాసు, దాసు వగైరాలకు కూడా నచ్చాయి. రోజు రోజుకు పెరిగిపోతున్న రచయితల మధ్య పేరు సంపాదించటం సుళువుకాదు. పోటీ కథల్లో ప్రయిజు వస్తే మంచి పేరు రావటానికి అవకాశం ఎక్కువనే ఉద్దే శ్యంతో అహోరాత్రాలు ఆలోచించి అర డజను కథలు పంపించాను. కాని వాటి రిజల్ట్సు కూడా తనకు నిరాశను కల్గి స్తున్నాయి. ఇంకో రెండు ప్రయిజులున్నా యన్న సంగతి గుర్తుకురాగానే దూరంగా ఏదో ఆశ తళుక్కున మెరిసింది. ఈ వారంలోపు పోస్టుమాన్ దగ్గర్నుంచి రిజల్టు అందుకోలేకపోతానా, అని గుండెకు ధైర్యం చెప్పాను. ఈసారి పంపించిన కథలను సాధ్యమైనంతవరకు సహజత్వానికి సమీపంగా సృష్టించాడు తను ! కనుక ప్రయిజు వస్తుందనే ఆశ హృదయాన్ని విడిచి పెట్టలేకుంది. నా కథ ల్లోని నిత్యజీవితంలో తారసపడే పాత్రలు సజీవంగా కన్పిస్తాయని కామెంట్ చేశాడు కామేశం. ఆ సంగతి మాత్రం అక్షరాల నిజం!' అని వాసుగాడు కూడా సర్టిఫై చేసేవాడు. నా మీద, నా కథా రచన మీద నమ్మకం ఏర్పడటం మూలంగానే కదా, నేడు నాగమణి మీద నూతన కథా రచనను చేయమని ప్రోద్బలపడ్డాడు!

నిజమే! నా ఈ మూడో కథలో నాగమణికి హీరో పాత్ర ఇయిస్తే బాగుంటుందేమో! ఆ రకంగా చేస్తే వాసుగాడి కసి కూడా తీరిపోతుంది. కాని మరుక్షణమే నాగమణి పెళ్ళికాని పిల్లని, మా ఆఫీసులోనే పని చేస్తే అమ్మాయని గుర్తుకు రాగానే ఆమె మీద కథ రాయటం భావ్యంగా తోచలేదు. ప్రతిరోజూ ఒకరి ముఖం ఒకరు చూసు కోవాల్సిన అగత్యం వుంది కనుక ఆ అభి ప్రాయాన్ని అవతలకు నెట్టాను. నాగ మణిమీద కథ కల్పిస్తే సహజత్వం అడు గడుగునా ప్రతిబింబిస్తుందనటం అసత్యం కాదు. అయినా ఆ ప్రయత్నం అసభ్య కరంగా వుంటుందని నా మనస్సు పదేపదే హెచ్చరించింది. పోనీ నాగమణినే దృష్టిలో పెట్టుకుని ఆమె ఆకారాన్ని వర్ణిస్తూ వ్రాస్తే బాగుంటుందేమో! ఆమె గుణ గణాల సంగతి ఎలావున్నా, ఆమె ప్రవర్తన చేష్టలు వాసుగాడికి నొప్పి కల్గించినా ఒకటి మాత్రం నిజం! అదేమిటంటే, ఆమె నవ్వు ఎంతటి వాడినైనా కట్టే స్తుంది. పల్చటి పెదాలమధ్య దాక్కున్న తెల్లటి అందమైన పలువరుస మరింత ఆకర్షణీయమై ఆమె వదనానికి వన్నె తెస్తుంది. అటువంటి చిరునవ్వును చిందించే ముఖాలు కల్గిన యువతులు నాకు తటస్థపడిన వారిలో నాగమణి రెండోది. అదేనవ్వు ... అదేకళ ... అదే చూపు...తను ఈ ఉద్యోగానికి రాకపూర్వం తను వూళ్ళో ఎప్పుడూ చూసేవాడు. ఆ అందాలరాణి మరెవ్వరో కాదు, తను వీధిలో వున్న కరణం గారమ్మాయి కమల!

నా ఆలోచనలన్నీ నాగమణినివీడి కమల మీదికి మళ్ళాయి.

కమలను తల్చుకోగానే నా మనస్సులో ఒకరకమైన కసి ఏర్పడింది బహుశా వాసుగాడుకూడా ఇటువంటి అనుభూతికే గురయ్యాడేమో!

కమలకు నాతో స్నేహం చేయాలనే వుద్దేశం మనస్సులో లేపోయినప్పటికీ, కలపక తప్పలేదు! కారణం ఆమె విద్యా భ్యాసమే! మా వూరినుంచి హైస్కూలు మైలున్నర దూరానవుంది. మా వూళ్ళో ఆ సంవత్సరం హైస్కూల్లో జాయిన్ అయిన వాళ్ళం మేమిద్దరమే! హైస్కూల్కు వెళ్ళేదారి భీకరమైన చెట్లగుంపుల్లోంచి, పొలాల గట్లమీద నుంచి వుండటంచేత ఒంటరిగా వెళ్ళ టం కొంచెం భయంగానే వుండేది. అందులో ఆడపిల్లసంగతి అసలు చెప్ప వక్కర్లేదు. కరణంగారికి నేనంటే ఎనలేని అభిమానం. ఆ అభిమానమే వాళ్ళమ్మాయికి బాడీగార్డులా నన్ను నియ మింపజేసే చనువును కల్గించిందాయ నకు. కమలకు మనస్సులో ఇష్టం లేక పోయినా తండ్రి ఆనతి ననుసరించి నా ప్రక్కనే నడవాల్సి వచ్చేది. అప్పట్లో కమలను ఒక స్నేహితురాలినిగానే భావిం చాను తప్ప వేరే అభిప్రాయాలేవీ ఏర్ప రచుకోలేదు.

ఇద్దరికీ ఒకేసారి హైస్కూల్ చదువు పూర్తయింది. తిరిగి ఇద్దరం ఒకే కాలే జీలో చేరే అవకాశంమాత్రం కల్గలేదు. ఆమె లేడీస్ కాలేజీలో చేరి హాస్టల్లోనే వుండేది. రోజులు గడుస్తున్న కొద్దీ చదువు ధ్యాసలోపడి ఆమెతో పరిచయం సన్నగిల్లసాగింది. నేను ఆమె హాస్టల్కు కూడా వెళ్ళేవాణ్ణి కాదు, అప్పుడప్పుడూ పలకరించటానికి. కాని ఒకనాడు ఆమె నాకు హఠాత్తుగా గవర్నరుపేటసెంటర్లో వేరే ఒక అపరిచిత వ్యక్తితో రిక్షాలో వెళ్ళటం చూసేసరికి నాకు క్షణకాలం మతి చలించింది. చేతిలో సైకిలుండటం చేత వెంటనే వారికి కన్పడకుండా రిక్షాను వెంబడించాను. రిక్షా సరాసరి నౌరంగ్ టాకీస్ ముందు ఆగింది. ఆ తర్వాత ఆ వ్యక్తిగురించి ఆరా తీయగా పాలి టెక్నిక్ స్టూడెంటని తేలింది. వారిద్దరి మధ్య స్నేహంతోపాటు షికార్లుకూడా పెరిగి ఫస్టుక్లాసు స్టూడెంటయిన కమ లను థర్డ్క్లాసు స్టూడెంటుగా మార్చి వేసినందుకు బాధపడి నేనొకసారి వాళ్ళ హాస్టల్కు వెళ్ళాను. ఆ రోజు వాళ్ళ రూమ్మేట్సు లేకపోవటంచేత ఆమెను మందలించటానికి నాకు చక్కని అవ కాశం చిక్కింది. ఆ వ్యక్తితో స్నేహాన్ని ఇకనైనా ఆపుచేసుకోమని, అది లేనిపోని సమస్యలను సృష్టించవచ్చని, అనవసరంగా అల్లరికావద్దని హెచ్చరించాను. నేను ఎన్ని మాటలన్నా మారు మాట్లాడక పోవటం గ్రహించి ఆమెలో మార్పు వచ్చిం దని ఆనందించాను. కాని మూడోనాడు మళ్ళీ ఆ వ్యక్తితోనే నా ముందునుంచే గాంధీ హిల్మీదికి వెళ్ళింది. నేనిక కోపాన్ని భరించలేక ఆ మర్నాడే వాళ్ళ

హాస్టల్‌కు వెళ్ళాను. అప్పటికే చుట్టుప్రక్కల ఆడవాళ్ళు వుండటంచేత ఆమెను అంతమందిలో చివాట్లు వేయటం మంచిది కాదనుకుని 'కొంచెం మాట్లాడాలి బయటకు రమ్మని' అడిగాను. కాని వెంటనే కమల ఏమీ తెలియని అమాయకురాలిలా ముఖంపెట్టి, 'క్షమించండి! మీ రెవ్వరో నాకు తెలీదు!' అంది.

ఆ మాటలు నాకు విపరీతమైన ఆశ్చర్యాన్ని కల్గించాయి. చుట్టూ వున్న విద్యార్థినులంతా నా వైపే చూస్తున్నారు.

'కమలా? ఏమిటీ నాటకం? నే నెవరో నిజంగా నీకు తెలీదా?' అని సూటిగా అడిగాను.

'నాటకమాడేది ఎవరు? మీరా? నేనా? ఆడపిల్లను అల్లరి చేయాలనుకుంటున్నారేమో! వార్డెన్‌గారికి రిపోర్టు యిస్తే జాగ్రత్త!' అని అనేసరికి—

'ఏమైందే?' అంటూ మిగిలిన విద్యార్థినులంతా నన్ను చుట్టు ముట్టబోయే సమయానికి నేను మెల్లగా బయటకు వచ్చేశాను. ఆ సమయంలో అక్కడవుంటే అవమానంతోపాటు ఆడపిల్లలచేత సన్మానం కూడా జరిగేదే! కారణం, ఈ లోకానికి చెవులేకాని కళ్ళు లేకపోవటమే! అందులో ఆడది అబద్ధం చెప్పినా అతికినట్లుంటుంది కాబట్టి, ఈ లోకం ఆసక్తితో ఆలకిస్తుంది. అంతటితో ఆగలేదు ఆ అబల! నేను జరిగిన విషయాల్ని కరణంగారికి చెప్తానని ఊహించి ముందే జాగ్రత్తపడింది. ఫలితంగా నేను కరణంగారింటికి వెళ్తే, 'నీ విలాంటివాడి వనుకోలేదయ్యా! ఎంతో బుద్ధిమంతుడవనుకున్నా! రేపో మాపో డిగ్రీ తీసుకోబోతున్నావ్! నీకు జ్ఞానం వుండక్కర్లా? పట్నంలో చెడుసహవాసాలు పట్టి పాడవుతావనుకోలేదు.' అన్న కరణంగారి మాటలు నా కాళ్ళకు బంధాలువేసి వారి వీధి గుమ్మంలోనే నిలబెట్టాయి.


'మీరు నన్ను అపార్థం చేసుకుంటున్నారు!' అన్నాను స్పష్టంగా.

'నా కంతా తెలుసోయ్! అమ్మాయి అంతా చెప్పింది నీ వొక పెద్ద రవుడీ వయ్యావని, కన్పించిన ఆడపిల్లనల్లా ఏడ్పిస్తున్నావని, నో పదిమంది రవుడీ వెధవలతో రోడ్ల వెంట తిరుగుతున్నావని ...నీ గురించి అంతా తెల్సుకున్నాను. ఏదో మీ పెద్దల ముఖాలు చూసి వూరుకున్నాను గాని లేకపోతే నీవు చేసిన పనికి రిపోర్టు యిచ్చేవాణ్ణి!' అని అనేసరికి 'నేను చేసిన పని' ఏమిటో అర్థంకాక ఆశ్చర్యంగా ఆయనకేసి చూసేసరికి, పగిలిన కళ్ళద్దాల జోడును సవరించుకుంటూ, 'ఏమిటోయ్? ఏమీ తెలియనివాడిలా చూస్తావ్? పరాయి పిల్లల వెంటపడటమేకాకుండా మా కమలను కూడా ఏడ్పించటానికి ప్రయత్నించావటగ! మొన్న హాస్టల్‌కు వెళ్ళి అల్లరి చేసి మ్యాట్నీలకని, షికార్లకని రమ్మన్నావటగా! ఇదేమైనా సభ్యతగా వుందా? పెళ్ళికాని ఆడపిల్లను అల్లరి చేస్తావా?'

నాకు కోపం ఎక్కువైపోయింది. ఆ సమయంలో నా నిర్దోషిత్వాన్ని నిరూపించుకోటానికి ప్రయత్నించటం వ్యర్థమని నాకు తెల్సు! అందుచేత హెచ్చు స్వరంతో—

'కరణంగారూ! కమల కల్పించిన కల్లిబొల్లి మాటల్ని నమ్మి నన్ను అవమానించారు. ఎప్పటికైనా నిజాన్ని తెల్సుకుని పశ్చాత్తాపపడక తప్పదు! చేతులు కాలకముందే ఆకులు పట్టుకోటం మంచిది! మీ కమల వ్యవహారాలు ఓ కంట కనిపెట్టండి. వస్తా!' అంటూ వచ్చేశాను.

ఆ నాటినుండి కమల చేసిన మోసానికి ఆమె మీద కసి ఏ రకంగా తీర్చుకోవాలా, అని ఎదురు చూస్తున్నాను. కాని వేదు వాసుగాడు చెప్పేవరకు నా చేతిలోని విద్య దానికి వినియోగపడుతుందని తెల్సుకోలేకపోయాను. అంతేకాక చదువు పూర్తి కాకముందే దొరికిన ఈ గుమాస్తాగిరి బరిలో పడి బయట పడలేకపోవటంచేత ఆమెను గురించిన ధ్యాస వదిలేశాను. అయితే బ్రతుకుతున్నది బెజవాడలోనే కాబట్టి కమల గురించిన వివరాలు నాకు తెలియకపోలేదు. నాకు ఆ రోజు కన్పడిన ఆ అపరిచిత వ్యక్తిని రిజిస్టరు మ్యారేజీ చేసుకోవటానికి కమల ఒప్పుకుందని, అందుకోసమై ఇంట్లోవాళ్ళందర్నీ ఎదిరించే పరిస్థితికి వచ్చిందని నా స్నేహితులద్వారా తెల్సుకుని ఆశ్చర్యపోయాను. 'బరితెగించిన ఆడది', 'తేనె పూసిన కత్తి' — లాంటి పదాలు ఇలాంటివారికి చక్కగా అమరుతాయనిపించింది. కమల ఎంత ధైర్యం చేసినా అనుకున్న టైమ్‌కి ప్రకారం రిజిస్ట్రార్ ఆఫీసు దగ్గరకు ఆ వ్యక్తి రాకపోయేసరికి ఆమె భీతి చెందినది తెల్సుకుని చాలా విచారించాను. ఈ మధ్య కొత్తగా వచ్చిన వార్తలనుబట్టి ఆ అప



ఆ వ్యక్తి జాడలు కన్పించటంలేదని, హైదరాబాద్‌నుండి మాత్రం అడ్రసు ఇవ్వకుండా కమలకు వో ఉత్తరం రాశాడని, త్వరలోనే కల్యాణం చేసుకుంటానని కూడా వ్రాసినట్లు తెల్పింది. అప్పటికే వారి స్నేహం చేయిదాటి పోయినందుకు కరణం దంపతులు కన్నీరు మున్నీరై విలపిస్తున్నారట! కూతురి జీవితం నాశనమైపోయినందుకు కుమిలిపోతూ ఆ వ్యక్తి ఆచూకీ తీయటంకోసం మొన్నిమధ్యనే కరణంగారు హైదరాబాద్ వెళ్లారని తెల్సుకుని నేను బాధపడ్డాను. ఆ ముసలి దంపతులమీద నాకు అప్రయత్నంగా కరుణ, జాలి కల్గింది. కాని ఆ కరుణను కమలమీద చూపించలేకపోతున్నాను. కారణం కమల చేస్తున్న ప్రచారమే! తన జీవితం నాశనం కావటానికి ఆ వ్యక్తి దూరం కావటానికి కారణం, తను నల్గురిలో అల్లరి అవటానికి కారణం ప్రసాదే నని పదిమందిలో ప్రచారం చేస్తుందట. అందుచేతనే తన కామెను చూస్తే కరుణ బదులు పగ ఏర్పడింది. ఆమె అందరిలో అనే మాటలు నిజం చేయాలి! ఆమెను అందరిలో అల్లరి చేయాలి! కాని, ఎలా? ఎలా సాధ్యం?...తన మూడో కథ విషయం గుర్తుకు వచ్చింది. ఇంకేముంది?

వెంటనే లేచి లైటు వేశాను!

గబ గబా పెన్ తీసుకుని మూడో కథను మొదలుపెట్టాను!

మనస్సులో కమల గిర్రున తిరుగుతూంది!

కథ కమ్మగా సాగిపోతూంది!

పాత్రల పేర్లు ఉన్నవి వున్నట్లుగా పెట్టేశాను. ఊరు పేర్లు మాత్రం మొదటి సగం మార్చాను. మొత్తంమీదికి మంచి కథ తయారైంది!

పదిపేజీ లొచ్చిన కథను పదే పదే చదువుకున్నాను. కమల చదువుతుంటే తనకథే నన్న భ్రాంతి కల్గేటట్లు వచ్చిన కథకు నాలో నేనే మురిసిపోయాను. కథైతే వ్రాశానుకాని టైటిల్ మాత్రం ఏం పెట్టాలో బోధపడలేదు.

ప్రక్కనున్న ప్లీడర్‌గారి గోడ గడియారం పన్నెండు గంటలు కొట్టింది. టైటిల్‌కోసం మెదడు పాడుచేసుకోవటం ఇష్టంలేక లైటార్పేసి పక్కమీదవాలాను.

ఈ కథ ప్రచురించవద్దు!

బాగా అలసివున్నానేమో, అనుకోకుండా నిద్రపట్టేసింది.

* * *

'ఒరేయ్ ప్రసాద్! గుడ్‌న్యూస్! నీకేదో రిజిష్టర్ వచ్చినదట! విష్‌యు గుడ్‌లక్' అంటూ వాసుగాడు వచ్చేసరికి కంగారుగాచూస్తున్న కాగితాల్ని ఫైలులో కట్టేసి వాడివెనకాలే బయటకు వెళ్లాను. గుమ్మందగ్గర ఎవరికో మణియార్డర్ యిస్తున్న పోస్ట్‌మాన్ నా కంటికి అదృష్టదేవతలా కన్పించాడు.

'వారేనండి ప్రసాద్‌గారు' నన్ను కొత్త పోస్ట్‌మాన్‌కి పరిచయం చేశాడు.

'మీ కేదో రిజిష్టర్ రీడైరక్ట్ చేశారు చూడండి' అన్నాడు నాకో కవరు అందిస్తూ.

మా వూరినుంచి రీడైరక్ట్ చేయబడిన ఆ రిజిష్టర్ ఎర్రగీతలతో వికృతంగా తయారైంది. సంతకంచేసి కవరు తీసుకుని చించాను.

'పార్టీ యిప్పించాలి గురూ! తప్పకుండా నీ కథకు సెకండ్‌ప్రయిజు వచ్చివుంటుంది!' అని వాసుగాడు లొట్టలు వేస్తున్నాడు.

కవర్లోని కాగితాలు నా హృదయానికి గాయాన్ని కల్గించి, కంటికి కన్నీటిని కల్పించాయి.

'ఏమిట్రా, అలా మారిపోయావ్?' అని వాసుగాడి ప్రశ్నకు సమాధానంగా నా చేతిలోని కాగితాల్ని వాడి చేతిలో పెట్టి, కర్చీఫ్‌తో ముఖం తుడుచుకుంటూ నా సీట్లోకిపోయి కూర్చున్నాను ... ఎదురుగా ఆఫీసరు చూస్తున్నాడు!

కాగితాలు కదపకపోతే ఆయనకు కోపం రావచ్చు! కాని ఫైలుతెరిచినా, మనస్సు పనిచేయటంలేదు. ఏదో ప్రయిజు వచ్చిందని సంతోషపడి అందుకున్న కవరు, తన తండ్రి వుండగా అవతారం దగ్గర చేసిన అప్పుకు అసలు ఫాయిదాలతో సహా ఆరు వందలు దాటిన అప్పుకు కోర్టువారు యిచ్చిన తాఖీదుగా మారేసరికి మనస్సు మొద్దుబారి పోయింది.

వాసుగాడువచ్చి సానుభూతితో కాగితాలు నా చేతిలో పెట్టేవరకు నాకు అసలు విషయం గుర్తుకు రాలేదు. నేను పత్రికలకిచ్చింది మా అద్దె ఇంటిఅడ్రస్! 'స్మైల్ దేర్ ఈజ్ హోప్' అనుకుంటూ వో గంట పర్మిషన్‌పెట్టి ఆఫీసులోంచి బయటపడ్డాను.

నీరసంగా మెట్లెక్కి, రెండో అంతస్తులోవున్న నా రూమ్‌కువేసిన తాళం తీస్తుండగా ప్లీడర్‌గారి పాపవచ్చి 'మీకో రిజిష్టర్ వచ్చినదండి' అంది.

'కొంపతీసి ఇదికూడా ఇంకో కోర్టు నోటీసు కాదుకదా!' అనుకుంటూ ప్లీడర్ గారింటికి వెళ్లి 'ఏమండీ అక్కయ్య గారూ! నాకేదో రిజిష్టర్ వచ్చిందని పాప చెప్తూంది. నిజమేనా?' అని అడిగాను.

'నిజమేనయ్యా! మద్రాసునుంచి వచ్చినదట! ఏదో పత్రికాఫీసునుంచి వచ్చిందని చెప్తే నీవు పనిచేస్తున్న ఆఫీసు అడ్రస్ చెప్పాను. అయితే ఆఫీసుకు తీసుకు రాలేదన్నమాట!'

'లేదండి! రేపు తీసుకు వస్తాడేమో!' అని గబ గబా నారూమ్‌లోకి వెళ్లాను. హెడ్ పోస్టాఫీసుకు మారూమ్ దగ్గరే నన్న సంగతి గుర్తుకురాగానే, పోస్టాఫీసుకు ప్రయాణమయ్యాను.

అదృష్టవశాత్తూ పోస్ట్‌మాన్ కన్పించాడు. అతను ఇచ్చిన రిజిష్టర్‌ను సంతకంచేసి తీసుకుని విప్పేసరికి నా కళ్లు ఆనందంతో మెరిశాయి. నా మనస్సు సంతోషంతో గంతులు వేసింది. పత్రికలో నాకు సెకండ్ ప్రయిజు. ఆ మొత్తానికి చెక్కు పంపించారు. అంతే కాదు? నేను పంపిన కమల కథ... కాదు...కాదు...'అబల' అనే కథకూడా ప్రచురణకు అంగీకరించారట! కథపంపి వారంరోజులు కాకపోయినా వేసుకుంటున్నట్లు తెలియపర్చారు. ఎంత ఆశ్చర్యం! కాదు...కాదు...అదృష్టం!

ఆ శుభవార్త అందరికీ తెలియపర్చటం, బ్యాంకులో చెక్కు మార్చుకోవటం, డిపార్టుమెంటంతా పార్టీ యివ్వటం, నల్గురూచేరి సన్మానసభ ఏర్పాటుచేయటం సినిమా రీళ్లలా గిర్రున తిరిగాయి.

ఒక శుభక్షణాన 'అబల' కథ అచ్చయింది!

'రెండో రోజున మిత్రులంతా తన వివాహాన్ని పావనంచేసి తానిచ్చిన తేనీటి విందును స్వీకరించి వెళ్ళారు. కానివాసుగాడు మాత్రం పార్టీకి రాకపోవటం నాకు ఆశ్చర్యాన్ని కల్గించింది. వాడికోసం ఎదురు చూసేసరికి, మా వూరినుంచి మా పెద్దమ్మగారబ్బాయి ప్రేమకుమార్ ఎదురయ్యాడు. నన్ను చూడగానే బావురుమంటూ ఏడుస్తూ, 'బతేపని జరిగిందన్నయ్యా! నీవు కమలమీద కథ రాశావటగా! అది చదివి నూతిలో పడిందట! నీవు త్వరగా బయల్దేరు!'

నాకు తల తిరిగిపోయింది!

ఎక్కడ సామాన్లు అక్కడే వదిలేసి రూమ్‌కి తాళంవేసి ప్రేమ్ కుమార్‌ను అనుసరించాను.

రోడ్డుమీదికి వచ్చేసరికి వాసు ఎదురయ్యాడు. నన్ను చూడగనే, 'ఆలస్యమైనందుకు సారీ బ్రదర్! నీ కథపడిన సమయంలో నీకో ప్రజెంటు' అంటూ ఏదో ప్యాకెట్టు ఇవ్వబోయేసరికి కంగారుగా వున్న నేను 'అవన్నీ తర్వాత మాట్లాడ్దాం! పడింది కథకాదు...కమల...' అన్నాను.

'కమలేమిట్రా?' అన్నాడు అర్థంకాక.

'కమల నూతిలోపడింది' అని మారు పల్కకుండా ప్రేమకుమార్ ఏర్పాటుచేసిన టిక్కెట్లతో ఎక్కిపోనిమ్మన్నాను.

బస్సులో ఎక్కినమాటేకాని నా మనస్సంతా ఆలోచనలతో నిండిపోయింది. మావూరు అక్కడికి వుండటానికి పన్నెండుమైళ్ళే అయినా ఎన్నోమైళ్ళు ప్రయాణం చేస్తున్నట్లనిపించింది.

ఊళ్ళోకి వెళ్ళగానే కరణంగారింటికి పరిగెత్తాము. దొడ్డిదారిగుండా వెళ్ళటంచేత నా రాకను ఎక్కువమంది గమనించలేకపోయారు. నూతిలోపడిన కమలను బయటకు తీశారు. ఆడవాళ్ళ ఏడ్పులు... మగవాళ్ళ మాటలు...వాతావరణం అంతా కంగారుగా వుంది.

'తన కథంతా రాసి అందరిలో అల్లరిచేశాడని భావించి అవమానాన్ని భరించలేక ఆత్మహత్యకు దిగింది పాపం' స్కూల్ మాష్టారు సోమభూపతి.

'ఆ నచ్చినోడు రాసినకథ అమ్మాయి ప్రాణాన్నే బలికోరిందే!' ఓ ముసలమ్మ శాపనార్థం.

'పోనీ! పేర్లుమార్చి ఏదో రకంగా వ్రాయకపోయాడా? ఉన్నవి వున్నట్లుగానే రాయలా?' అవూరి కొత్తఅల్లుడి కామెంట్.

'పనిపాట లేకపోతేసరి కథలు రాస్తామంటూ బయల్దేరుతారు! కూడు పెడతాయా? గుడ్డ పెడతాయా? ప్రాణాలు తీస్తున్నాయి కదా?' ఓ రాజకీయవేత్త వ్యాఖ్యానం.

'వాణ్ణి వస్తే మక్కెలిరగ్గొట్టాలి!' ఓ కాడీ వెధవ చాలెంజ్.

'ఏమిటది? ఎవడో వేలుపెట్టి నన్ను చూపిస్తున్నాడు! అందరూ నావైపే వస్తున్నారు. ఇక ఇక్కడుండ కూడదు! పారిపోవాలి! అరె! కాళ్ళు ముందుకు పడటంలేదు! అయ్యయ్యో! అందరూ నన్నుచుట్టు ముడ్తున్నారు! అయ్యబాబోయ్! చచ్చిపోతున్నాను! రక్షించండి! రక్షించండి!

'ఏమైంది? ఏమైంది?' అంటూ ఎవరో తలుపు బాదుతున్నారు కళ్ళు తెరిచాను!

అప్పుడే కిటికీలోంచి ప్రవేశిస్తున్న ఉదయభానుని కిరణాల వెలుగులో వెలవెలా బోతున్న జీరోవాట్సు బల్బు కనిపించింది.

కళ్ళు నులుముకుని చూశాను!

'ఏమిటిదంతా?' అనుకునే లోగానే అక్కయ్యగారి కంఠం వినిపించింది. వెళ్ళి తలుపు తీశాను.

'ఏం నాయనా ప్రసాద్? కలవరిస్తున్నట్లున్నావ్?'


'కలవరింతా?' అంటూ ప్రక్కనున్న టేబిల్‌మీదికి చూసేసరికి రాత్రి రాసిన నా 'మూడోకథ' నవ్వుతూంది!

'అవునక్కయ్యా! ఏదో పీడకల వచ్చింది!' అన్నాను.

'పొద్దెక్కిపోతూంది! త్వరగా ముఖం కడుక్కుని మా ఇంటికిరా! ఈవేళ మా పాప పుట్టినరోజు! కాఫీ టిఫిన్ మాఇంటిదగ్గరే తీసుకుందువుగాని!' అని చెప్పి వెళ్ళిపోయింది.


నా కళ్ళకు, మనస్సుకు ఆవహించిన మైకం చెదిరిపోయింది. ఇంతసేపు నేను కనినదంతా కలేనా? పత్రికలో ప్రచురణా పోయినట్లేనా? కాని వెంటనే కమల... ఆత్మహత్య ... మనుష్యులు ... గుర్తుకు రాగానే రాత్రి జరిగినదంతా నిజం కాకుండా కలకావటమే క్షేమం అనిపించింది.

వెంటనే పేరుపెట్టని ఆ కథను ముక్కలు ముక్కలుగా చింపేసి వరండాలోకివెళ్ళి రోడ్డుమీదున్న మ్యునిసిపాలిటీ చెత్తకుండీలో పడేటట్లు విసిరాను. ●



గొలుసు నవల

అపరాజిత



నలుగురు రచయిత్రుల సంయుక్త రచన

నాలుగవ భాగం

నాయని కృష్ణకుమారి

జరిగిన కథ

శ్యామల రాధలతో పాటు మాధవిని కూడా స్వంత కూతుర్లాగే పెంచింది పరమేశ్వరి. శివ శాస్త్రికి మాధవి మీద కంటే మాధవి తెచ్చే జీతం మీద అభిమానం ఎక్కువ. శ్యామలకి రాజారావుతో పెళ్ళయింది. శ్యామల బిడ్డనికని కన్ను మూసింది. ఆ బిడ్డ భారం మాధవిపై పడింది. ఆ యింట్లోనే అద్దెకుంటున్న మధు మాధవిని ప్రేమించాడు. మాధవిని రాజారావు పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాడని తెలుసుకుని మధు కంగి పోయాడు. రాధ తిరుగుళ్ళ గురించి మాధవి హెచ్చరించవలసి వస్తుంది. రాజారావు ఉత్తరానికి మాధవి హతాశురాలవుతుంది. పాపని అతనికి అప్పగించడానికి పరమేశ్వరి ప్రయాణమవుతుంది. మాధవి మధుని వెతుక్కుంటూ వెళ్తుంది. నిరాశతో తిరిగివస్తుంది. రాధకి మధుకి గల సంబంధాన్ని తెలుసుకుని మాధవి ఆశ్చర్యచకితురాలవుతుంది.

14

రైలు హోరుపెడుతూ ముందుకు పరిగెత్తుతోంది. ఆకాశం నల్లటి మేఘాల ముసుగు కప్పుకుని రోగార్తుడైన మనిషి ముఖంలా మసక మసకగా కనిపిస్తున్నది. బయట నిర్విరామంగా పరిగెత్తే చెట్లూ, కొండలూ, మనస్సులో మరింత సంచలనానికి కారణమవుతున్నాయ్. మధు మనసు అస్థిరంగా ఉంది. తన పక్కన కూచున్న మనిషి రైలు కుదుపుకు అటూ ఇటూ వూగుతూ తన్మయత్వం అభినయిస్తున్నాడు. మధు మనస్సు కూడా ఆవేశంతో వూగిపోతున్నది. ఒక్కసారి కంపార్ట్‌మెంట్ తలుపు తీసుకుని బయటికి దూకేద్దామా అన్నంత ఉద్రిక్తత నరనరాల్లో విద్యుచ్ఛక్తిలా వ్యాపిస్తోంది. ఏం చేస్తున్నాను, ఏం కావాలి నాకు అనే ప్రశ్నలతో అతని మెదడు వేడెక్కి కుత కుత ఉడికిపోసాగింది.

మాధవి తన బ్రతుకులో బిడియంగా ప్రవేశించి, ఆరని చిచ్చు రగల్చగలిగిన సమర్థురాలెలా అయిందో అంతు పట్టడం లేదు. మాధవికీ రాధకూ ఎంత తేడా: ఒకరు నిత్య సంశయ మనస్సుతో తాను సుఖించలేక తన్ను ప్రేమించిన వ్యక్తిని కూడా నిరాశలో ముంచగలిగిన అవివేకి మరొకరు, తను ప్రేమించిన వ్యక్తి సుఖంకోసం వెనకా ముందూ చూడకుండా రాబోయే పరిణామాలనైనా వూహించకుండా తన సర్వస్వమూ చిరునవ్వుతో సమర్పించగలిగిన దేవత! అవును, రాధ నిజంగా దేవత!

దూర దూరంగా చరించే రాధ తన జీవితంలో కెంత చిత్రంగా ప్రవేశించింది! చిలిపిగా ఎప్పుడూ ఎండాకాలపు ఈదర గాలిలా దూసుకువస్తూ, వంటలూ వనితలూ అంటూ ఆడ వ్యాసాల గొడవతో వేధించే రాధ వ్యక్తిత్వం, హిమనగోన్నతం అనే విషయం తను ముందే ఎందుకు గుర్తించలేదు! అంత చిలిపి రాధలో ఇంత నిండు గుండె పరిపూర్ణ ప్రేమతో స్పందిస్తున్నదన్న విషయం గుర్తించడానికి తనకింత ఆలస్యం ఎందుకైంది? రాధ తన్ను ప్రేమించి ఆరాధిస్తున్న విషయం ఎంత నిర్భయంగా స్పష్టంగా చెప్పింది!

ఆరోజు ఒంటరిగా తన్ను కవ్విస్తూ తన మనస్సులో ముసురుకున్న విచార మేఘాల్ని పారదోలడానికి విశ్వ ప్రయత్నం చేసింది రాధ.

"నీ విక్కణ్ణుంచి వెళ్ళిపో రాధా! ఎనిమిది కావస్తోంది, కాసేపు ఒంటరిగా ఉండనీ నన్ను" కొంత విసుగ్గానే అన్నాడు తను.

"నే వెళ్ళాక నీ ఒంటరితనాన్ని పెద్ద భూతంలా చిత్రించుకుని వల పోసుకోడానికా! వీల్లేదు. ఆ మాటకొస్తే నే నిక్కణ్ణుంచి వెళ్ళనే వెళ్ళను"—

"వెళ్ళ కేం చేస్తావు: ఇంట్లో పెద్ద వాళ్ళ భయం కూడా లేదా నీకు: అయినా నే నెట్లాపోతే నీ కెందుకు! ఆ మాధవి పంపుతోందా వూరడించమని!

"మధూ!" ఇంచుమించు పిచ్చెత్తిన మనిషి అరిచినట్లే అరిచింది రాధ. ఆ అరుపుకు తన చిరాకూ పరాకూ గాలిలో కలిసి తాను నిర్విణ్ణుడైపోయాడు.

మాధవి ప్రస్తావన ఎందుకిక్కడ? ఆవిడ ప్రసక్తిలేందే నీవే విషయమూ వ్యక్తం చెయ్యలేవులాగుంది. మీ మగ వాళ్ళంతా మూర్ఖులు. స్త్రీల మనస్సులో అతి సున్నితభాగాల్ని నొప్పించి ఆడుకునే కిరాతకులు. నన్ను నీవు మాధవి చెల్లెలుగానే తప్ప పరిపూర్ణ స్త్రీగా చూడనే లేవా?

నా అనునయమూ, నీపట్ల నాకున్న శ్రద్ధా నీ స్థితికి నేనువడే తహతహా ఇవన్నీ బూటకంగా కనిపిస్తున్నాయా నీకు!"—

రాధ ఆవేశంతో ఊగిపోతోంది కళ్లు ఎర్రబారి, ముక్కు పుటాలు అదిరి అశ్రువులు చెంపలమీద జాలు కడుతున్న రాధ కట్టుకుంటున్న పిచ్చికగూడు కూలిపోగా నిస్సహాయంగా వావిడిచి రోదించే పసిపిల్లలా కనిపిస్తుంది అయోమయంగా తనేం చేస్తున్నాడో తెలుసుకోకుండానే ఆమె తలను తన రెండు అరచేతులమధ్యా అమర్చుకుని అలానే దాన్ని తన గుండెలమీద అద్దుకుని ఉండిపోయాడు అంతకు ముందెప్పుడూ తను చూడని అటువంటి శోక పరిదీన మూర్తిని మరెలా సమాశ్వసించాలో ఆ క్షణాన తనకు తెలియనేలేదు, ఈ రాధ ఇంతకుముందు తానెరిగిన రాధ కాదు ఈవిడ గుండెల్లో అగ్నిపర్వతాలు కదులుతున్నాయ్ మాడి మసిఅయిపోతానన్న స్పృహ లేశమైనా లేకుండా దీప శిక చుట్టూ తిరిగే శలభంలా రాధ తన చుట్టూ తిరుగుతోందా? తనకు తెలియదా, ఈ గుండెల్లో చిత్రించబడ్డ మాధవి రూపం ఎంతలా ప్రకాశిస్తున్నదో? ఆ క్షణాన తన మనస్సు విలవిల్లాడిపోయింది.

వెక్కి వెక్కి యేడుస్తున్న రాధ శరీరం తన శరీరానికి ఆనుకుని చిరుగాలికి చిగురాకులా చలిస్తోంది. ఆవిడ స్పర్శ అతనిలో కొత్త ఉత్తేజాన్ని నింపినది కేవలం ఆవిడను బుజ్జగించాలన్న ఉద్దేశంతోనే బలమైన తన చేతులు రాధ శరీరాన్ని పెనవేసుకోవడం మాత్రమే తెలుసు తనకు. అప్పుడే తను చుట్టూవున్న ప్రపంచాన్నీ, మనస్సులో నిలుపుకున్న మాధవినీ యుక్తాయుక్తాలనూ అన్నిటినీ విస్మరించాడు తానూ తన చేతుల్లో ఉన్న రాధా యీ యిద్దరే చరాచర ప్రపంచంలో సత్యమైన అంశాలనే దృఢనమ్మకం తన నర నరాలలో చిత్రంగా నిండిపోయింది "ఆ మాధవికాదు నీకు కావలసింది యీ రాధ" అని ఎవరో గుండెల్లో ఘోషపెడుతున్నట్లయింది అంతే! ఆ తరువాత స్త్రీ పురుషుల సాన్నిహిత్యం, అంత మత్తెక్కిన మనస్సులలో ఎట్లా ఆడుకోవాలో అట్లాగే ఆడుకుంది గది మధ్యలో ఉన్న తాము పక్కమీదకి ఎట్లా చేరారో తెలియదు వేరే శరీరమంటూ లేకుండా రాధ తనలో కరిగిపోవాలనే వెర్రి కోరిక తనలో ఎట్లా విజృంభించిందో కూడా తెలియదు—ఆ తరువాత తనువును ముంచెత్తిన మత్తుపొర విడి, పొంగుతున్న ఉద్రేకం చల్లారిన తర్వాతగాని, జరగకూడని పని జరిగిపోయినా తెలుసుకోలేకపోయాడు తను.



ఆ విషయానికి తనమీదే. తనకే అసహ్యం వేసింది. ముఖం ఎత్తి రాధ కళ్లవైపు చూడడానికి గూడా భయపడిపోయాడు. రాధ వాడిన కలువకాడలా ఉంది. అరమోడ్చిన ఆమె కళ్లల్లో ద్వేషంకానీ అసహ్యంకానీ ఏవీ కనిపించలేదు. పాల నురగలాంటి పక్క మీద అనిర్వచనీయమైన తృప్తి ముఖమంతా వెలిగిపోతుండగా కోరుకున్నది పొందగలిగిన పసిపిల్లలా ముగ్ధంగా కనిపించింది రాధ. ఆ రాధకు తనెంత ద్రోహం చేశాడు. చివరకు "నన్ను క్షమించు రాధా! నా వల్ల పెద్దపొరపాటే జరిగిపోయింది" అనిమాత్రం అనకలిగాడు. తన మాటలు అర్థం కానట్లు ఓ క్షణం వింతగా చూచి, "జరిగింది. పొరపాటే అయితే అందుకు నీతోపాటు నేనూ బాధ్యురాలనేకదా! ఇందులో ఒకరు క్షమించడం మరొకరు క్షమింపబడడం అనే ప్రసక్తి లేదు. ఒక్క విషయం మన స్ఫూర్తిగా చెప్తున్నాను. ఇప్పుడు ఎటువంటి పొరపాటయినా జరిగిందని నేను అనుకోవడంలేదు. నీకు నన్ను నేను అర్పించుకున్నాను. నాలో ప్రతి అణువూ నిన్ను కోరుతోంది. ఒక స్త్రీ, ఏడ్చి మొత్తుకుని ఎదుట నిలచిన పురుషుణ్ణి దుయ్యబట్టవలసిన స్థితిలో నిర్భయంగా ఇలా చెప్పడం నీ పురుషత్వం మెచ్చుతుందో లేదో నాకు తెలి

అపరాజిత


యదు. కాని నిజం మాత్రం అదే. నా యిష్టం లేకుండా ఏదీ జరగలేదు" అన్నది రాధ. తాను ఆ క్షణాన ఉక్కిరి బిక్కిరి అయిపోయాడు. ఇంత నిబ్బరంగా స్పష్టంగా ప్రవక్తకుమల్లే వచిస్తున్న ఈ వ్యక్తిని ఎలా అర్థం చేసుకోవాలో తెలియలేదు. తన కున్న అతి విలువైన వస్తువును, తన ప్రాణాధికుడైన భర్తకు అర్పించి తృప్తితో వెలిగిపోయే మహా పతివ్రతలా ఉంది రాధ. కాని తన స్థితి ఏమిటి? తల రెండు అరచేతుల మధ్యా తాపడంచేసి స్తబ్దంగా ఉండిపోయాడు.

రాధ మెల్లిగా దగ్గరకు వచ్చింది. చూపుడు వ్రేలి కొనతో అతని చుబుకాన్ని మృదువుగా పైకెత్తి రెండు కళ్లలోకీ నిండుగా చూచింది. ఆ చూపులో భయమూ నిస్సహాయతా, చిరాకూవంటి భావాలు మచ్చుకైనా లేవు. మమతా, జాలీ, ఒక రకమైన ధీమా—వీటిని రంగరించుకొని జగత్తునంతా గుప్పిటలో పెట్టుకున్న విజేత చూపుల్లా మెరుస్తున్నాయ్.

"మధూ! నా శరీరాన్ని నీ కిలా అర్పించడానికి నే నెందుకు విముఖంగా లేనో ముందు నీకు తెలియాలి. నిన్ను గురించి నా మనసు

ఆలోచించే తీరు కొంతలో కొంతయినా నీకు స్పష్టం కావాలి. నీవూ, మాధవీ పరస్పరం ప్రేమించుకున్నారు. కాని ప్రేమకు ఉండవలసిన లక్షణం ఆత్మార్పణ. అది మీ యిద్దరిలోనూ లోపించిందంటున్నందుకు నామీద కోపం తెచ్చుకోకు. సాంసారికమైన చిక్కులూ, కోరి తానై తనమీద వేసుకున్న బరువులూ ఈ వలయంలో నుండి తెగదెంపులు చేసుకుని ఇవతల పడి తన్ను తానై నీకు అర్పించుకోలేకపోయింది మాధవి. తాను రాలేక మరో దారి లేక నీ అంతట నువ్వు చేయి అందిస్తే ఆ బురదలోనుంచి బయట పడదామని ఆశగా ఎదురు చూచింది. నీ విషయంలో తాను చొరవ చూపలేకపోవడమూ, తెగింపు కనపరచలేకపోవడమూ నీలో అభిమానాన్ని పెంచుతుందన్న సత్యాన్ని గ్రహించలేకపోయిన మూర్ఖురాలు మాధవి. మధూ! ప్రేమకు గొడ్డలిపెట్టులాంటి లక్షణం స్వాభిమానం. ఆ లక్షణంవల్లనే తన డిప్పలోకి తాను కుంచించుకు పోతున్న తాబేలులా నీవు మాధవికి మరీ దూరంగా జరిగిపోయావు. నీ చేయూత అందకపోవడంవల్ల మాధవి ఏ ఆసరా కనిపించినా అందుకోవాలన్న స్థితికి వచ్చింది. అభిమానం చంపుకోలేకపోయావుగాని గుండెల్లో చెక్కుకున్నమాధవి రూపును రక్తం చిమ్మకుండా చెరిపేసుకోలేక పోతున్నావు. నిబ్బరంగా నీవా పని చేయడానికి నీకు సహాయం కావాలి. ఆ సహాయం నేను!" స్పష్టంగా, నిరుద్రేక స్వరంతో ఒక ప్రకృతి సత్యాన్ని విప్పి చెప్తున్నంత తాపీగా చెప్పుకుపోతోంది రాధ. తన చూపుల్లో అయోమయపు ఛాయలింకా సమసిపోలేదు. తాను రాధ కళ్లల్లోకి చూస్తున్నా ఆ కళ్లని దూసుకుని ఆవిడ ఆకారంలో ఇమిడి వెలుగుతున్న వ్యక్తిత్వాన్ని సాక్షాత్కరించుకోడానికే ప్రయత్నం చేశాడు. రాధ ఇంకా చెప్తూనే ఉంది.

"నిన్ను నేను ప్రేమిస్తున్నాను. నీ పట్ల అచంచలమైన, ప్రతిఫల రహితమైన ప్రేమ నా హృదయమంతా నిండి ఉంది. నా ప్రేమ నీవు నా కే విధంగా ఆధారంగా నిలవగలవా అని చూడడంలేదు. నేను నీకేవిధంగా మనశ్శాంతి నివ్వగలనో, ఆ తీరు తెన్నులు అన్వేషిస్తోంది. ఇప్పుడు




CIBA Cosmetics
మీ కోసమే కావలసినన్ని తీరుల్లో
టూత్‌బ్రష్‌లు కేవలం మీ కోసం
మీ పళ్ళకోసం...
మీ ఇగుళ్ళకోసం...
మీక్కావలసిన తీరుల్లో...
మీ వయసుకు జోడుగా...
ఒక్క బినాకా లోనే—
తీరుతీరులుగా,
వయస్సుకు జోడుగా
బినాకా టూత్‌బ్రష్ కొసలు గుండ్రంగా వుంటాయి—ఇగుళ్ళను
ఏమాత్రం గాయపరచవు
టూత్‌బ్రష్ బినాకా గనుక అయితే అది మీకెంతో మంచిది
Binaca®

అపరాజిత

జరిగిన సంఘటన నీ ఆలోచనా ప్రవాహాన్ని మంరోదారి పట్టించక తప్పదు. ఈ క్షణం నుండీ నీ గుండెల్లో ఆ మాధవితోపాటు ఈ రాధకు కూడా కొంత చోటు ఇవ్వకుండా ఉండడం నీవల్లకాదు. అది చాలు మాధవి గతమైన నీ విధుర ప్రేమయొక్క దుష్ఫలితాల తీవ్రత తగ్గడానికి!"

ఆ మాటల్లో ఎంతైనా సత్యముంది. ఇదివరకు తన్నొక దేవదాసులా ఊహించుకుని, మాధవితప్ప మరో అంశమేదీ తన వూహాల పరిధిలోకి రాకుండాచేసుకుని కుమిలిపోతున్న తను, ఇప్పుడు రాధను గురించే ఆలోచిస్తున్నాడు. మనస్సులో ఏనాటికీ చెరిగిపోదనుకున్న మాధవి బొమ్మ మసకమసకగా గతంయొక్క చివరి పొరల్లోకి జారిపోతోంది. అనుకోని యీ పరిణామానికి తట్టుకోలేక, తన కోసం అంత త్యాగం చేసిన రాధను వదిలేసి, పిరికిపందలా పారిపోయి వచ్చేస్తున్నాడు తను. తాను చేస్తున్న పని ఎంతవరకూ సమంజసమో తెలియడంలేదు.'

రైలు స్టేషన్ సమీపిస్తోంది. ఎర్రబట్టల కూలీల హడావుడీ, టీ కాఫీలు అమ్మే వాళ్లగోలా, ఇవన్నీ కలిసి భారతదేశంలో ఏ స్టేషనైనా ఒకలాగే ఉంటుందన్న అభిప్రాయాన్ని బలపరుస్తున్నయ్. మధు తల కిటికీలోంచి బయటికి దూర్చి ప్లాట్ఫారం ఆ చివరనుంచి యీ చివరకు కళ్లతో వెతకసాగాడు. అల్లంత దూరాన్నుంచి చేతులూపుకుంటూ పరిగెత్తుకు వస్తున్నాడు నరహరి. చాలా రోజుల తర్వాత, ఒకనాటి ప్రాణమిత్రుణ్ని చూడగానే మధు హృదయం ఆర్ద్రమై, ఇతరమైన చింతల నన్నిటినీ విస్మరించి, ఆనందంతో నిండిపోయింది. తానూ చెయ్యి వూపి, పెట్టె పట్టుకుని దిగిపోయాడు మధు.

* * *

అక్కయ్యా!

నిన్ను మాధవీ అని పిలవడమేకదా నా అలవాటు! కాని ఈ క్షణాన నిన్నిట్లాగే గౌరవమో, కృతజ్ఞతో, ఖచ్చితంగా చెప్పలేనుగాని, ఈ క్షణాన అటువంటి భావాలన్నిటిమించి, అంతులేని జాలి నీపట్ల నా హృదయమంతా నిండి ఉంది. ఈమాట చదువుతూ నువ్వుఅభిమానపడతావని తెలుసు. మెరుపులా వేసంటే ఒక చీదరింపు కూడా నీ మనో గగనాన మెరిసిమాయమవుతుందని కూడా నేను ఊహించగలను. నన్ను క్షమించు మాధవీ! జరిగినదాని కంతటికీ ఒక విధంగా నేనూ బాధ్యురాలనై నీ జీవితంలో అశాంతి రేకెత్తించాను. నన్ను మనస్ఫూర్తిగా క్షమించు. నీవు జీవితంలో ఓడిపోయావు. అలా నీకు నీ జీవితం ఆనందధామంకాకుండా పోవడానికి నేను నిర్వహించిన పాత్రకూడా కొద్దిగా లేదనను. కొంత నిన్ను సరిగా అర్థం చేసుకోని అజ్ఞానంవల్లా కొంత స్వార్థంవల్లా అలా జరిగింది.కొంత స్వయంకృతం కూడా నువ్వే చేసుకున్నావు మాధవీ!

నీవు తనదానివి కావాలన్న ఏకైకలక్ష్యంతో మధు ఎంతగా శ్రమించిందీ నాకు తెలుసు. శ్యామలక్కయ్య పెళ్లికోసం డబ్బు అతడు సర్దడంలో నీపట్ల అతనికున్న మమతను అర్థం చేసుకున్నాను. నీవు ఆ సంసారం నుండి విడివడి వచ్చేస్తావనీ తన చేయి పట్టుకుని సుఖమయ ప్రపంచంలోకి నిరాఘాటడగా నడిపించుకు తీసుకుపోతావనీచాలా వోపిగ్గా ఆశను చంపుకోకుండా ఎదురు తెన్నులు చూచాడు మధు. నీవంటే అంతులేని అంతులేకుండే మమత, నీ అడుగుల చప్పుడు వినిపించినా చాలు ఉత్సాహంతో పురివిప్పి ఆడే నెమలిలాంటి అతడి మనస్సు నేను గ్రహించకపోలేదు.

ఒకవిధంగా నువ్వంటే అంతులేని జలసీ పెంచుకోడానికీ నువ్వేది చెప్పినా వినకుండా కొట్ల కుక్కలా ఎదురుతిరిగి నోరు చేసుకోడానికీ నాకు కనిపించిన కారణం అదొక్కటే మాధవీ. నీ మధువిూద నాకు మొదటినుండీ మమత ఉందని చెప్తే నీవు ఆశ్చర్యపోకూడదు. నీవు అతని గది వూడ్చి,సామానుసర్ది, పత్యాలు వండీ, చేసిన సేవ వెనక ఏ ఆరాధనాభావం ఉందో, అతని గదిలోగంటల తరబడి కూర్చుని వూకదంపు ఉపన్యాసాలు వినిపించిన నా వోపిక వెనకా అదే ఆరాధన ఉండేది. కాని మధు నన్నెప్పుడూ నవ్వుతూ తుళ్ళుతూ తిరిగే బాధ్యతెరగని పడుచుపిల్లలా చూచాడేతప్ప, నా గుండెల్లో మండే మంటను గ్రహించలేకపోయాడు. నువ్వూ అంతే మాధవీ. నాలో తిరుగుబాటుతత్వాన్ని పెంచి పోషించడానికి ఒకవిధంగా మీరిద్దరూ కారకులయ్యారు. అమ్మకూ, నాన్నకూ తమ బిడ్డల సంగతి ఏనాడు పట్టింది గనక? విచ్ఛిన్నురాలైన అమ్మా, బాధ్యతా రహితంగా

బతికే నాన్నా నా జీవితంమీద ఎటువంటి ముద్రా వేయలేకపోయారు. మధుకూ నీకూ మధ్య దాగుడుమూతలాటగా సాగిన మా ప్రేమకథే లేకపోతే నా జీవితమూ సామాన్య మయిన అందరు కన్నెపడుచుల జీవితాలకు మల్లే సాగిపోయేదనుకుంటాను. నా మన స్సులో కసిని, నాకు దొరకని అవకాశాన్ని రక రకాలుగా వూహించి, నా చుట్టూ వున్న స్త్రీ జాతి మొత్తం నాలాగే అన్యాయాలకు లోనవుతున్నట్లుగా బాధ పడేదాన్ని. నా రచ నలు అంత ఘాటుగా ఉండడానికి అదే కారణం. ఆ ఘాటుదనమే నన్ను పాఠక లోకం దృష్టిలో విశిష్టంగా నిలబెట్టింది కూడానూ. ఏది ఎలా ఉన్నా, నా దృష్టిలో వివాహ బంధానికంటే ప్రాముఖ్యం ప్రేమకే. నలుగురూ ఆమోదించి అక్షింతలువేస్తేనే అది వివాహమై, ఎవరికీ తెలియకపోయి నందువల్ల అది కాకుండా పోలేదు. నా నడ వడికలో ముందంజనూ నా దృక్పథంలో కొత్తదనాన్నీ నీవు గ్రహించాలనే ఇంతగా వ్రాస్తున్నాను.


అక్కా! మధుకు కేవలం ఉద్రేకంవల్ల నా శరీరాన్ని అర్పించలేదు. అంత నిగ్రహమూ స్థిరత్వమూలేని మనిషినికాను నేను. అతని పట్ల నా హృదయమంతా నిండి వెలిగే ప్రేమ ముందు మరే విషయమైనా అల్పం గానే కనిపించింది నాకు. అతనికి నన్ను నేను అర్పించుకోడానికీ అతనిలో ఒదిగి కరిగి పోడానికీ సంఘమూ, సంప్రదాయమూ విధిం చిన వివాహాన్ని అడ్డంకిగా తలచడం తుచ్ఛంగా కనిపించింది నాకు. ఈ వివాహ బంధంవల్ల ఒక మనిషిని కట్టి పడేసుకోవచ్చును గాని, సుముఖంగా లేని మనస్సును సొంతం చేసుకో డానికి వీలులేదు కదా! నా మనస్సు ఎప్పుడో మధుకు అంకితం అయిపోయింది. ఏ అపూర్వ క్షణాన అతని భావగాఢత నా చుట్టూ కాంతి చక్రంలా సుళ్ళు తిరిగిందో, ఆక్షణాన్నే శరీరమూ, మనస్సు అనే తర్క వితర్కాలకు లోను కాకుండా నన్ను నేను అర్పించు కున్నాను. సంఘం దృష్టిలో అతి విలువైన వివాహబంధం ఆ క్షణాన నాకు కలిగిందని నమ్ముతున్నాను. దీనికి బహుశా ఎవరూ సాక్షులు లేకపోవచ్చు. ఏకైక సాక్షిగా వ్యవహ రించే నా అంతరంగస్ఫూర్తిని ఎవరూ గుర్తిం చకపోవడం అటుంచి మీదు మిక్కిలి విశపించవచ్చు. మధు కూడా ఆ క్షణాని కంత ప్రాముఖ్యాన్నిచ్చి నన్నే తన జీవిత సహచారిణిగా గ్రహించకపోవచ్చు, నేను దేన్న యితే అద్భుతమైన వరంగా స్వీకరించి తన జీవితంతో నా జీవితాన్ని ముడివేసుకుని ఆనందిస్తున్నానో దాన్నే అతడు కేవలం ఉద్రేక మైన అవిమృశ్యత చేష్ట గా భావించి నిరసించవచ్చు. అయినా నాకు కలిగే నష్టం ఏమిటి మాధవీ! మధు ఎవరికో స్వంతం అయిపోతాడనీ, నన్ను ఆదరిస్తాడో లేదో అనీ వాపోవడం నా లక్షణం కాదు. నాలో సుదర్శనాయుధంలా, మధుమీది ప్రేమ గిరగిరా తిరుగుతూ అంచులు తొక్కు తున్నంతసేపూ నా జీవితానికీ ఎటువంటి లోటూ ఉన్నదనుకోను అతను చెంత లేనిదే, అతను నన్ను అనుగ్రహించందే, అతని చేయూతలేందే నేను నాశనమైపోతాననీ, నా భవిష్యత్తు మంట కలుస్తుందనీ నేను భావించడంలేదు. అతను చెంతే లేకపోతే మనస్సు శూన్యమవుతుందేమోకాని లౌకిక మైన నా జీవనవ్యాసంగానికీ, నేను మనిషినై పుట్టినందుకు విధిగా నిర్వహించవలసిన నా బాధ్యతలకూ ఎటువంటి లోపమూ రాదు. అతను నా హృదయానికి రాజు. నా మానసిక జగత్తుకు సార్వభౌముడు. కాని లౌకికప్రపం చంలో నేను నిర్వహించవలసిన బాధ్యతలను అతని నెత్తిమీదికి నెట్టేసి నిరామయంగా నేను ఉండలేను. ఎవరి బాధ్యతలు వారివి. నా గర్భ కుహరంలో పెరిగే అతనిమూర్తి యొక్క ప్రతిరూపానికి అంతులేని ఆప్యాయ తతో ప్రాణం పోస్తున్నాను. దాన్ని అన్ని విధాలా విశ్వకళ్యాణమూర్తిగా తీర్చిదిద్దు తాను. నా అకలుష ప్రేమ ఫల మిదీ అని లోకానికి సగర్వంగా చూపించి మురిసిపోయే క్షణాలు వస్తాయని తరగని ఆశతో ఎదురు చూస్తాను. ఇంత బరువైన బాధ్యతను ఎవరిమీదా నెట్టను మాధవీ! నా జీవిత మంతా ఈ ఆదర్శాన్ని సఫలం చెయ్యడానికే మీదుకట్టుకుంటున్నాను.

ఏదో ఆవేశంలో చాలా వ్రాస్తున్నాను. నీ మనస్సుకు దీనివల్ల ఎంత గాయం కలుగు తుందో నే నూహించగలను. అయినా నీ తత్త్వం నాకు తెలుసు మాధవీ! ఎక్కడి కక్కడకు పరిస్థితులతో రాజీపడుతూ నిర్లి ప్తంగా బ్రతకగలిగే శక్తిగలదానివి. అందు వల్లనే జీవితంలో ఎటువంటి క్లిష్ట పరి స్థితులూ నిన్ను కదిలించలేవు. ఆ విష యంలో నీవు అపరాజితవు మాధవీ!

ఇక ప్రస్తుతానికివస్తే, మా కస్తూరి అక్కగారు నన్ను చాలా ఆప్యాయంగా చూచు కుంటున్నారు. ఒక చిన్న యిల్లు కుదుర్చుకో వాలనుకుంటున్నాను. నేను చదివిన బి. యే. డిగ్రీ లెక్కలు, నా కింత కూడు పెట్టే సూచనలే కనిపిస్తున్నాయ్. రెస్క్యూహోమ్ లోనే టీచరు ఉద్యోగం దొరకవచ్చు. పరి స్థితులు ఒక కొలిక్కి వచ్చాక మళ్ళీ వ్రాస్తాను. అప్పుడు జీవిత ప్రవాహానికి ఎదు రీతలుకొడుతూ అలసిపోతున్న నీ చెల్లెల్ని చూడడానికి వద్దువుగాని ఉంటాను.

నీ ప్రియమైన రాధ.

(ఇంకా వుంది)



హైద్రాబాద

దూపాటి సంపత్కుమారాచార్య



ఒక్కో అప్పుడు మనం దేన్ని పెద్దను కుంటామో అదే అపసవ్యమై కూర్చుంటుంది; కాకపోతే ఏమిటి చెప్పండి! అంతక్రితం 'ఎవరన్నా నోరు తెరచి 'అవధానిగారూ! మన అబ్బాయి ఏం చేస్తున్నట్టూ?' అనో మన పెద్దబ్బాయి కేడనున్నాడనో?' అనో అడిగితేచాలు అమాపురం అవధానిగార్కి ఒళ్ళు మండి పోయేది. ఎవరికన్నా కొద్దామన్నంత కోపంవచ్చి అవతల వాళ్ళా అంతపనీ చేయకపోరనే భయంవల్ల తన వళ్ళానే పోయేలా లోలోపలే కొరుక్కొని ఆ కోపమంతా చల్లారిన కాఫీని, ధర్మాసుపత్రిలో యిచ్చిన మందును ఒక్క గుటకలో మింగినట్లు దిగమింగేసి తన గొంతంతా విప్పి ఖంగుమనేట్లు.

'మా అబ్బాయా! ఏం చేస్తున్నాడా అనేనా? అనటూ నువ్వు అడిగేది? మూడు పూటలా భోంచేస్తున్నాడు. తెచ్చేందుకు వెధవ పీనుగుని వేసున్నానుగా' అనో, 'వాడా! ఎత్తుభారం వత్తికట్టా! రెండెకరాలు పండే పొలాన్నమ్మి యీ ఎదవ ఎదాన్నెట్టాను. 'ఉద్యోగం లేదు' అనే పంచాక్షరీ మంత్రం పారాయణం చేస్తున్నాడు. 'అనో' ఆ-ఆ-వున్నాడు లేకం!, అనటూ అని నిక్షేపంలావున్నాడు. జవట పీనుగువా ఏవిట్రా! నువ్వు ఆ చదువుచెప్పిన వాళ్ళనే అడక్కపోయావ్! చవలాయి వెధవ్వి అనటూ వెవలాయినవి! నేనంటుంటే విన్పించు కుంటాడా ఏమన్నానా?' అనో మావాడా? హా-హా-మా ఖుంటో అనటూ గుడ్డిగుర్రాలుంటేను; వాటికంత కచ్చిపెట్టి పళ్ళుతోమేస్తున్నాడు మూడుపూటలాను! అనో అనేస్తే అవధానిగార్కి యిప్పుడు వాళ్ళబ్బాయి గురించి ఎవరన్నా అడిగితే తాపుండునే! అవి! ఇప్పు డెవరన్నా అడక్కపోతే ఆయనకు చచ్చేకోపం! చివరకు ఎవరూ అడక్కపోయినా సరే! తానే కల్పించుకొని అబ్బాయి విషయం ఎత్తుటానికి ఏంతో తిప్పలు పడతాడు.

పైన తెలిసివాళ్ళకూ తెలిపేవాళ్ళా తెలిపిటివాళ్ళకి చెప్పినట్లు—గట్టిగా వారెత్తి పౌరాణిక నాటకాలలో కృష్ణ భీమాదులు హార్మోనిష్టు వంక తిరిగి అరువుస్వర అవి గొంతెత్తి వద్యం ప్రారం

భిరువిసలట్లు — వి లా గో తలా ? మా అబ్బాయి హైద్రాబాదులో కన్పించలేదు టయ్యా! చెవలాయిలా వున్నావేం? అవటా చెవలాయిలాగా అనో!

'మిరియాల బండిలోనో — వీర్రవుంజిలంలోనో, ఉన్నాడట! అబ్బాయిని చూపిరానయ్యా; హనుమంతయ్యా అంటే — అవటా తోకా తొండమూ లేకుండా వున్నావేం?' అనో—

'పళ్ళు రాలగొడ్తాను? అవటా అని! చెప్పనోడెవరయ్యా హయిద్రాబాదులో మా వాడి సంగతి' అనో అనేసి వాళ్ళ కొడుకు హైద్రాబాదులో బాధపడే జనాభాలో ఒకడని తేల్చిపారేసి ఆయన అడ్రసు అదీ అడక్కపోయినా చెప్పేసి తన వేళ్ళ ఉంగరాలు కన్పించేలాగా చేసేవాడు చేతులు త్రిప్పుతూ!

అవధానిగారి పెద్దబ్బాయి అంజనేయులు (తోక ఒక్కటే లేదట!) హయిద్రాబాదులో ఉద్యోగం దొరకగానే యిండ్ల వేట ప్రారంభించాడట! ఆయన అనుభవాలన్నీ మచ్చుకి కొన్ని ఆయన డైరీలో రాసుకున్న ప్రకారం యీ రచయితగాడు అందించాల్సి వచ్చింది. ప్రతిదానిముందూ వో యింటి యజమాని ఎవరో అన్నాడని, అష్టోత్తరశత పూజలో ప్రతి నామానికి ముందు 'ఓం' అనుకున్నట్లు అనుకోవాలి మరి!

(1) ఇదిగో యిది కామన్ లెట్రిన్! యిటేపు మీరు వస్తే మా ఆడవాళ్ళూ వాళ్ళ స్నేహితులూ (వాళ్ళూ ఆడవాళ్ళేనా?) యిటు తిరుగుతుంటారు గాబట్టి పాయఖానా అమాంఖానా యింకోచోట చూసుకోండి!

(2) నీళ్ళనల్లా తొమ్మిది దాకానే వస్తుంది! చూస్తున్నారుగా కిర్సనాయిలుకు క్యూలోలాగా నీళ్ళకు క్యూ—మా వాళ్ళ వంట పని నాకు ఒప్పగించేసి నీళ్ళ పనే తాను చూసుకుంటోంది. అవతల పది గంటలకల్లా ఆఫీసుకు పోకపోతే మా ఆఫీసరు తన గ్రాండ్ ఫాదర్ సొమ్మంతా పోయినట్లు యేడొస్తాడు! నాక్కూడా ఎక్కడన్నా ఒక్క గది చూడండి! ప్లీజ్. ఒక యింట్లోని గుమాస్తాగారి అభ్యర్థన!

(3) పిల్లలున్నాక ఎక్కడ పోతారూ? కొలకృత్యాలు తీర్చుకోటానికి? లెట్రిన్ మొరటు క్యూలో విరక్తిపుట్టుంటారు గనుక? మా వారికి యిల్లూ ఆఫీసూ ఒకటే! కలవరించినా ఆఫీసు లెక్కలే! కలల్లోనూ డ్రాఫ్టులే! ఇలా వుండండి - అన్నగారూ. మీరెలాగూ యింకో యిల్లు చూడదలచుకున్నారా?—మాకు మీకూ కల్పి మరి చూడండి. వో విశాంటంటూ విశాంబరంగారి భార్య రిక్వెస్టు.

(4) మీరి గదిలో వుండచ్చు. కాని మీరు మరీ పొడుగుగా వున్నారే! చూరు తగులుతుంది—తలకు! పడుకొనేప్పుడు ముడుచుకొనే పడుకోవాలి! కాళ్ళు జాపితే గోడలకు దెబ్బ! యీ యింట్లో యిది వరకు ఉండే ఆయన ముడుచుకొని పడుకోవటంలో కొత్త ఆసనం కనిపెట్టి సూక్ష్మ శరీరం ఎలా ధరించాలో ప్రదర్శనలు యిండియా అంతా యిచ్చి అమెరికా ప్రదర్శనలో వున్నారు. మరి మీ యిష్టం. యీ గదికీ 40 రూ. చొప్పున మూడు నెలల అద్దె అడ్వాన్సు యిచ్చేయాలి! మరి!

(5) మీరు త్వరలో ఫామిలీతో దిగేయండి. ఈ గదిలోవున్న ఒకాయన యిప్పటికి ఆరునెలలుబట్టి ఖాళీచేయలేదు...ఆయన గురించి వాకబుచేస్తే దానికన్నా మీబోటి వాళ్ళు నల్గురివచ్చిన తాళం బద్దలు కొట్టేస్తాను. ఫామిలీని తేవటం! మర్చిపోకండి!

పడుచుభార్యను కల్గివున్న వో ముసలి భర్త ఉవాచ.

(6) రండి. రండి. మీరు మూడో వారే! ఈ కాయితంమీద మీ అడ్రసూ. మీ ఆఫీసూ. రాసేయండి. అద్దె ఒక్కటే ఎక్కువవుతుంది ప్రతినెలా మీరు అద్దె యివ్వటానికి అభ్యంతరం వుంటుందేమో! మీరు మీ ఆఫీసరుగార్నే డైరెక్టుగా మీ జీతంలోంచి అద్దెయిమ్మని ముక్త్యార్నామా (పవర్ ఆఫ్ లెటరు) రాసి ఉంచండి. మీపై వాళ్ళిద్దరూ వరసగా తీసుకొని ఖాళీచేశాక మీవంతు వస్తుంది!

(7) మీరేనా ఈ గదిలోకి వస్తామని యిందాకణ్ణుంచి యింటివాళ్ళతో మాట్లాడేది—నాకు ఖాళీ చేసేందుకేం అభ్యంతరం లేదండి! యిది ఫైనలీయరే! కాస్త రిక్రియేషన్ లేకుంటే క్లాసురాదు. ఈ యింటి యజమానికి యమధర్మరాజు పోస్టుకు సరిపోయిన క్వాలిఫికేషన్లన్నీ వున్నాయ్! తర్వాతా యముడు ధర్మరాజూ అక్కడ ఉన్నాయి యిక్కడ పోస్టులు వుంటాడు. ఈయన కూతురుందే! ఆమె బెంగాలీ వాళ్ళకు రసగుల్లాలాంటిది. ఆమె అలా కిటికీ ముందు నిల్చుంటే చాలు 'చూపెద వేలనే ప్రణయ సుందరి!' అవే సినీ పద్యాలు వచ్చేస్తాయి నాకు! అంచాత బాబ్బాబు! నాకు అడ్డురాకండి మార్గినాక! ఈలోగా నేను వాళ్ళ అల్లుణ్ణి కాలేకపోతే. ఖాళీ చేస్తాను.

(8) ఈ గది మారుమూలగా వుంది. ఆరుగంటలు సాయంత్రం అయితేచాలు! రాత్రి అయినట్లే — సింహద్వారం మూసేసి — బిల్లాకంటాంటి కుక్కను కాపలా పెట్టుంటాం! అది దివడలు దగ్గర పడేలా ఈలవేసినా — కండ పీకిగాని వదలదు మరి! ఆ కుక్కకు రాత్రిళ్ళు రేజీకటి! కొత్త పాతా ఏది తెలీదు!—ఫ్రెండ్సురావటం. సినిమాలకి తిరగటం మానుకోవాలి. రాత్రిళ్ళు గాలి లేదని చక్కెర్లు కొట్టటం—ఇలాంటివేం కుదరవన్నాయి.

శ్రీమతి సీతామహాలక్ష్మమ్మగారు పెట్టిన సవాలక్ష కండిషన్లు.

చివరకు ఒకే ఒకగది తడికలతో మూడుభాగాలు చేసుకొని—ఒకటి పడక్కి ఒకటి వంటకీ—యింకోటి క్రోపగృహానికి చేసేసుకుని — మనిషిపాలిటీ (మ్యునిసిపాలిటీ) ధర్మమా అని నల్లప్రొద్దుటే బందయితే బజారు నల్లాలోంచి తెచ్చుకుంటూ కాలక్షేపం చేస్తున్నాడు అంజనేయులు యింటికి మూడు స్టేజీల దూరంలో ఆఫీసూ, ఐదుస్టేజీలదూరంలో. ఉందిట. (ఇప్పుడు దూరాన్ని ముందు మైళ్ళలోగాని, కిలో మీటర్లలోగాని కొల్వరట హైద్రాబాదులో బస్సుస్టేజీల లెక్కల్లో చెప్పుకుంటారు)

హయిద్రాబాదులో బస్సు జనానికి డ్రయివరుతో పనిలేదట! అతడు దాన్ని ఆపినా ఆపకపోయినా ఎక్కి దిగటంలో కావల్సినంత స్వేచ్ఛ వుందిట! అసలు యిలా నడుస్తున్న బస్సులోంచి దిగటం— ఎక్కటం—స్కూల్లో కె. జి. క్లాసులో చదివే పిల్లల దగ్గర్నుంచి అందరికీ నేర్పిపెడతారుట! అందుకని బస్సుకు నంబరు

హైద్రాబాధ


ఢీంచి ఊడిరాని ఏ ఊచనైనా సరే అలా పట్టుకొని ఎంతదూరమైనా త్రిశంకు స్వర్గంలో వూగుతూ ప్రయాణం చేస్తుంటారట! హైద్రాబాదులో! అసలు కొందరు రక్షలేని బస్సు ఎక్కరుట బస్సు స్టేజీ దగ్గర అసలు హైద్రాబాదుకు చెందిన ఏ నరుడూ వెయిటూ చేయడుట! ఆ స్టేజీకి అరమైలు ముందో వెనకో తప్ప ఏ తెలివిగల డ్రయివరూ బస్సును ఆపడట!

ఆంజనేయులుగారు బసుకోసం స్టేజీలో నిలబడి విసుగెత్తిపోయారు. బస్సులు రావటంలేదని కాదు! ఊరేగింపుకుమల్లే రావటం!...ఆగకుండా పోవటం! ఆంజనేయులుకు ఆశ్చర్యం వేసింది. తనతో నిల్చున్న నల్లకళ్ళద్దాలమ్మాయి, ఎదురు చూసిన వాలుజెడ వయ్యారి, ఆ కదలిపోతున్న బస్సులోకి ఎలా! బట్టలు కూడా నలగనంత సునాయాసంగా ఎక్కేశారు. అంచేత ఆంజనేయులుగారు వస్తున్న వో బస్సు బయటికి నల్లగా ఊచలాగా కన్పడుతున్న వో ముసలమ్మ చెయ్యి బలవంతంగా పుచ్చుకొని పాణిగ్రహణం లాంటిది చేయటంతోటే ఆ ముసలమ్మ తాను క్రింద పడేప్పుడు తన మూట మాత్రం పైనెందుకని మరో చేత్తో ఆ మూట పుచ్చుకోబోయింది. అందులోని తినుబండారాలన్నీ ఎప్పటినుంచో తింటున్న వో ఎలకపిల్లకి ఆ ముసలమ్మ చేసిన దురాక్రమణం సహించక ఒక్కసారే బయటికి రాబోయి మెత్తగా తగిలింది.

దాంతో ఆ ముసలమ్మ 'చచ్చాను బాబోయ్' అని ఒక్క అరుపు అరిచింది. దాంతో ఆ ఎలకపిల్లకి ఏం చెయ్యాలో తోచక ఎగిరి గంతేసి, నోటినిండా జర్దా కిల్లీ తాలూకు లాలాజలం నింపుకొని ఎక్కడ ఎప్పుడు ఉమ్మెయ్యాలో తెలీక బాధపడుతున్న బోసిదవడల బుచ్చెయ్యకోటు జేబును తన కన్నం అనుకొని ప్రవేశించబోయిందిట. బుచ్చయ్యగారికి రెండు వస్తువులంటేనే భయంట. ఒకటి పాము రెండోది ఎలకాను! ఆయన చెయి విదిలించుకొంటే ఆ చెయి పొరపాటున వెళ్ళి ఆయన వెనకే నుల్చుని యిటు తిరిగి పక్కచూపులు చూస్తూ వో పడుచును ఊరిస్తున్నట్టు పాంటు ధరించిన మెడికల్ కాలేజీ స్టూడెంటు చంద్రకాంత ముక్కుకు సూటిగా తగిలింది. దాంతో ఆ ముక్కు కాస్తా అందుకోసమే వెయిటు చేస్తున్నట్లు ధారాపాతంగా రక్తాన్ని బయటికి చిమ్మేసింది. దాంతో ఆ కుర్రాడు తనమీద దండయాత్రచేసిన బుచ్చెయ్యగారిని పళ్లు రాలగొడ్దామని చూస్తే ఆయనకి పళ్లు లేవని జ్ఞాపకం వచ్చి, ప్రక్కనే కర్ర ఊతంగా ఉంటేనేగాని నిలుచోలేని కాంతయ్యగారి కుడిచేతిలో ఆధారంగావున్న — ఆ వాకింగ్ స్టిక్‌ను గుంజుకోబోతే ఆయన తలెత్తి రక్తమండలం అయిన చంద్రకాంత మొగాన్ని చూడలేక ప్రక్కకు వున్నవారిమీద మూర్ఛోయి పడ్డాడట!

దాంతో ఆ ఎలక ఎవర్ని చూస్తే వాళ్లే కొంపమునిగేలా అల్లరి చేయటంతోటే డ్రయివరు చక్రపాణిగారి జేబులో నన్నా దూర్దాం అని — ఆయన కోటు జేబులోకిపోయి సురక్షితంగా కూర్చుందిట.

ఆ చక్రపాణిగారికో దురలవాటట! ఆయన జేబులో తినుబండారాలుంటేనే గాని ఆయన డ్రయివ్ చేయలేరట! — అందుకని ఆయన జేబులో చెయి పెట్టంగానే ఎలకగార్కి చక్కిలిగింతలెత్తి గంతేసింది — దాంతో జేబులో వున్నది పామో — అంతకన్నా పెద్ద విషజంతువో తెలీక — ఆయన కోటు విప్పి వెనక్కి గిరవాటేస్తే, తాను దిగాల్సిన చోటేమోనని చూస్తున్న శాస్త్రులుగారి మొగాన్ని ఆ కోటు కప్పేసింది. ఇంత హఠాత్తుగా తన నెత్తిన విరుచుకపడ్డ ఆ కోటునేదో ఆకారం అనుకొని శాస్త్రులుగారు చచ్చాన్రోయ్ అని అరచి ఆ ముసుగులో చేసిన క్రొత్త రకం డ్యాన్సుకు హడిలి ఆ ఎలక తిన్నగా యిద్దరి ముగ్గురు నెత్తులమీద మంచి ప్రయాణం చేసేసింది. ఈ కంగారులో చక్రపాణిగారు ఎటు త్రిప్పాలో తెలీక రోడ్డు ప్రక్కనే తల్పులు తీసివున్న వో గవర్నమెంటు హాస్పటలులోకి



త్రిప్పేస్తే ఆ బస్సు యిక పేషంటు వార్డు దాకాపోయి అప్పుడు సడెన్ బ్రేకు వేశాడన్న సంగతి జ్ఞాపకం వచ్చినదాని లాగా చటుక్కున ఆగిపోయిందిట!


దాంతో ఆ హాస్పటలులో ఎన్నాళ్ళకి రోగం తగ్గకపోయినా చావుకే ఎదురు చూస్తున్న రోగులు తమ తమ బెడ్లను వదిలేసి పారిపోయి సురక్షిత ప్రాంతాల్లో దాక్కున్నారట.

దాంతో ఆంజనేయులుగారు ముందు క్రింద పడ్డారట. కొప్పులో ఏదో కదులుతున్నట్లు అన్పించిన వో కోమలాంగి కొప్పు సర్దుకోబోగా ఆమె కొప్పులో పూలదండతో బాటు ఎలకపిల్లా రావటం తోటే — ఆమె హఠాత్తుగా వెనకవారి మీద విరచుక పడటంతోటే తతిమా వాళ్ళు వో అరడజను మంది క్రింద టపా టపా రాలిపడటం తోటె—క్రింద పడ్డ ఆంజనేయులుగారు తాను తప్పకుండా చనిపోయి వుంటానని — లేవదీయటానికి వచ్చినవాళ్ళు యమధర్మరాజా దూతలై వుంటారని అనుమానంతో.

ఎంతవరకూ వచ్చాం? వైతరణి దాటామా! అని అడిగాడు. వైతరణో— వల్లకాడో—బస్సు హాస్పటలు దాటందే! డ్రయివరు చాలా మంచివాడు. గాబట్టే హాస్పటల్లో బెడ్డులదగ్గరే తెచ్చి పడేశాడు—

అవి కొంతమంది నసిగారు. అసలింత జరగటానికి వో ఎలకపిల్లే కారణం అని తెలిపినప్పటినుంచీ అందరితో పాటూ డ్రయివరూ నవ్వేశాడు.

ఆంజనేయులు యిదంతా అవధాని గార్కి రాసేస్తే ఆ వృత్తాంతం తాలూకు అసలు కాపీ ఈ రచయితగాడు సంపాయించి ఈ కథ రాసి పారేశాడు. ఇంత బాధ హాయిద్రాబాధలో వుందని అప్పుడు గాని తెలిసిరాలేదు మరి! ●



రంగుల రాట్నం

జువ్వి కోనేటిరావు

ప్రపంచంలో అన్నిటి కన్నా ముదుసలి జీవి ఏది అంటే సెక్వోయా చెట్టు అని చెప్పుకోవాలి. శ్రీరాముడు, శ్రీకృష్ణుడు ఎన్ని సంవత్సరాల క్రితం నివసించారో చెప్పలేము కాని [4, 5 వేల సంవత్సరాల క్రితం ఉండేవారని అభిజ్ఞుల అభిప్రాయం] బహుశా క్రైస్తు, బుద్ధుడే కాక శ్రీకృష్ణుడు బహుశా శ్రీ రామచంద్రుడు కాలం నించి ఉన్న చెట్లు వి.

సెక్వోయా రెండు జాతు లున్నాయి. సె. సెంపర్‌వైరెన్సు అనే 'ఎర్రచెక్క', సె. జైగాన్‌షియా అనే రాక్షస వృక్షం.' ఈ రెండు అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రం లోని పసిఫిక్ మహాసముద్ర తీరాన ఉన్నాయి. ప్రస్తుతానికి ఈ ప్రాంతానికే పరిమితమై ఉన్నాయి. కోట్ల సంవత్సరాల క్రిందట ఆసియా, యూరపుఖండాల్లో కూడా చాల చోట్ల ఉన్నట్లు శిలాజాల ద్వారా తెలిసింది.

ఇప్పటి కొన్ని జైగాన్‌షియా చెట్లవయసు కనీసం 4 వేల సంవత్సరాల వరకు ఉంటుంది. ఆ జాతిలో ఒకానొక చెట్టు "మొదట" చుట్టు కొలత 100 అడుగులు మించి ఉంది. కనీసం 20 మంది, చెయ్యి చెయ్యి పట్టి దానిచుట్టు నిలబడొచ్చు. ఎత్తు 270 అడుగులు. 130 అడుగుల ఎత్తున ఉండే ఒక కొమ్మ వ్యాసం 6 అడుగుల మించి ఉంటుంది. అంటే ఒక పెద్ద మర్రిచెట్టు అంత కొమ్మ ఉంటుంది. మొత్తం చెట్టు బరువు 6,167 టన్నులని అంచనా వేశారు. సెంపర్ వైరన్సు చెట్టు లావు తక్కువ అయినా పొడవు ఎక్కువగా ఉంటుంది. ఆ జాతిలో ఒకానొకదాని ఎత్తు 364 అడుగులు! ఈ జాతి చెట్టు కలప చెడిపోకుండా చాలకాలం ఉంటుంది. దీనినుంచి సుందరమైన కలప పరికరాలు చేస్తారు. (అందుకే ఎర్రచెక్క అంటారు)

కనీసం 2,000 సంవత్సరాలైనా వివసించగల్గే ఈ చెట్లు ఈ రోజుల్లో చిన్న వయసులో— అంటే 6, 7 వందల సంవత్సరాల లోనే— చనిపోతున్నాయని శాస్త్రజ్ఞులు ఆందోళనతో కారణాలు అన్వేషిస్తున్నారు ఆదేమో కాని రాక్షసి పరిమాణం పొందిన జంతుజాతులకు ఇదే గతి పట్టి నాశనమై పోయినట్లే ఇవి కూడా నిశ్శేషమై పోతాయేమోనని శాస్త్రజ్ఞులు అనుమానపడడం, ప్రభుత్వాలు జాగ్రత్తలు తీసికోవడం జరుగుతోంది. సుమారు 50, 60 ఏళ్ల బట్టి ప్రత్యేకం శ్రద్ధ వహిస్తున్నారు. కాని అప్పటికే చాలమట్టుకు కలపకోసం వీటిని నాశనం చేశారు. మరో విషయం పసిఫిక్ మహాసముద్ర తీరం వెంబడి 450 మైళ్ళ పొడవునా ఎక్కడా సముద్రానికి 30, 40 మైళ్లకు మించకుండానే ఇవి ఉండడం ఆశ్చర్యకరమైనదే. ఈ మహావృక్షాలకి ఆ మహా సముద్రానికి అవినాభావ సంబంధం ఏదైనా ఉండేమోనని శాస్త్రజ్ఞులకు అనిపిస్తోంది.

చెట్లలోనించి కారులో పోవాలని సరదా ఉండేవాళ్ళు కాలిఫోర్నియాలోని ఈ చెట్లుండే ఒక పార్కుకి పోవాలి. అక్కడ ఈ చెట్ల లోంచి దొలిచి ఏర్పరచిన మార్గం ఉంది. దానిలోంచి కారు నడుపుకొని పోవచ్చు. ఐతే ఎందుకైనా మంచిది, కారుటాపుతీసి కొద్దిగా తలవంచుకొని పోతే క్షేమం అంటారు!



(గత సంచిక తరువాయి)

పెద్ద పెద్ద అంగలువేస్తూ నడు స్తున్న రాజును బేతాళుడు చూచి నవ్వు కొని ఇలా అన్నాడు.—

'రాజా, రాత్రి గడిచే లోపుగా మరొక కథ చెబుతాను విను.'

తంకోలక దేశంలో లవపురం ఉంది. దానిని రాజధానిగా సూర్యప్రభుడనే సార్వభౌముడు పాలించేవాడు అతని యశస్సు దేశమంతా పూవులలాగ విచ్చి వ్యాపించడం వల్ల, అతడు కీర్తిపుష్ప వనంలాగ వుండేవాడు

ప్రసిద్ధ పరాక్రమం గల ఆ సార్వ భౌముడు భూమిని పాలిస్తుండగా, ఒక విచిత్రం జరిగింది. తామ్రలిప్తలో ధన వంతుడయిన ధనదత్తుడనే వర్తకు డున్నాడు. ఆయన భార్యపేరు హిరణ్యవతి. ఒక విద్యాధరి శాపవశాత్తు అతనికి కుమార్తె అయి పుట్టింది. ఆమె పేరు ధనవతి చక్కని కన్నులు గలది ఆమె దేహకాంతి అనే మధువును తాగి మన్మ థుడు మదించి, ప్రబలుడై విజయవంతు డయాడు. ధనవతి క్రమంగా యౌవన వతి అయింది

కొంతకాలానికి తండ్రి ధనదత్తుడు మరణించాడు. రాజాశ్రయం గల ధన దత్తుని వంశం వారు అతని ధనం అప హరించడం కోసం అతని భార్య హిరణ్య వతిని దూషించడం ప్రారంభించారు. ఆమె, భయపడి ఆ దుఃఖం సహించలేక, తన నగ నట్రా మూటగట్టుకొని, కుమార్తె ధనవతితో పాటు ఒక రాత్రి ఎవరికంటా పడకుండా, బయలుదేరింది.

వెలుగులేదు తన దుఃఖంలాగే చీకట్లు కమ్మాయి. చీకట్లో ఏమీ కనిపించలేదు. అక్కడ ఒక మనిషిని శూలం ఎక్కిం చారు అది వారికంట పడలేదు చీకట్లో వెళ్తుండగా, హిరణ్యవతి భుజం శూలం మీద ఎక్కిన వాడికి తగిలింది.

శూలంపై వున్నవాడు దొంగ హిరణ్య వతి బుజం తగిలినందున అతనికి చాల బాధ కలిగింది. 'అయ్యో చచ్చాను' అంటూ ప్రాణాలు ఎగిరిపోతున్న బాధతో గద్గద స్వరంతో కొన ఊపిరితో అరిచాడు. హిరణ్యవతి ఆ అరుపు విని తిరిగిచూచింది. 'నేను, పాపం చేసిన దొంగను. నన్న

'శూలం ఎక్కించి ఇప్పటికి మూడు నాళ్ళయింది, ఎంతో బాధగా వుంది. పూర్వ సంచిత పాపంవల్ల ఇంకా బతికి వున్నాను. పాపం చేసిన నావంటి పాపకర్మునికి ప్రాణాలు కష్టం లేకుండా ఎలా పోతాయి?' అని దొంగ తన దుఃఖాన్ని వివరించాడు.

'మీరెందుకు పట్నం వదలి వెళ్ళ తున్నారు?' అని దొంగ ప్రశ్నించగా, ఆమె తన దుఃఖ కారణం, భర్త మరణించడం, మొదలయిన విషయాలు తెలిపింది.

ఇంతలో పెద్దగా చంద్రుడు ఉదయిం చాడు. కపోలాల ముక్కలలాగా మెరిసిపోతూ పైకి వస్తున్నాడు. తన మిత్రునికి (వెలికి, సూర్యునికి) ఇష్టమయిన దినమనేది మరణించి, సంధ్య అనే చితాగ్ని శమించగా, తారలనే అస్థులను సంచయనం చేయ డానికి తన చేతులు చాచుతున్నట్టుగా కనిపించాడు చంద్రుడు. వెన్నెలలు వ్యాపిం చగా, దిక్కులు సూర్య మరణానికి దుఃఖంతో తెల్లని గుడ్డలు కట్టుకొని పూవులతో తెల్లగా పాలిపోయి కుసుమ రసమనే పవిత్రోదక – తర్పణం – చేసినట్టు అనిపించింది.

ఆ వెన్నెలవెలుగులో దొంగ హిరణ్యవతి కుమార్తె ధనవతిని చూశాడు. 'నీకు కావలసినంత బంగారం ఇస్తాను. ఈ కన్యను నాకు ఇవ్వు. చావబోయేవాడు ఏమిటి వినోద పడుతున్నాడని అంటూ విస్మయపడకు. నీవు తల్లివి. నీవు ఈమెను నాకు దానం చేశావంటే, నా ఆజ్ఞతో, ఈ కన్య ఎవరితో నయినా సంబంధంతో పుత్రుణ్ణి పొందనీ, అప్పుడు పరలోకంలో నాకు రక్షగా వుంటుంది. నాకు లక్ష బంగారు నాణేలు ఉన్నాయి. కనుక నాకు నీ కన్యను ఈ' అన్నాడు శూలమెక్కి వున్న ఆ దొంగ.

హిరణ్యవతికి ఆ దొంగమాటలు సహే తుకం అనిపించాయి. తన కుమార్తెను, అతనికి వాక్ధారతో ధారపోసింది. ఆ దొంగ ఆమెకు ఒక చెట్టు మొదట్లో దాచిన ధనం సంగతంతా చెప్పి, వారికి దానంచేసి, తనకు ఉత్తర లోకప్రాప్తి కోసం సంతానం పొందమని ధనవతికి అను మతియిచ్చి మరణించాడు.

తర్వాత, హిరణ్యవతి తన కుమా ర్తెతోపాటు తనభర్త మిత్రుడు కుమార దత్తుని యిల్లు చేరి, యుక్తితో ఆ దొంగకు దహన సంస్కారం జరిపింది. కొంత కాలా నికి ఆ దొంగ ధనమంతా గ్రహించి, సూర్యప్రభ సౌర్యక్షామని నగరం చేరి, సుఖంగా గడుపసాగింది.

యౌవనవతి అయిన ధనవతి ఒక నాడు తన మేడమీద విహరిస్తుండగా, మన్మధునిలాగ సుందరుడయిన ఒక బ్రాహ్మణుడు కనిపించాడు. అతడు, ఆ నగరానికి ఒక యజ్ఞంకోసం వచ్చాడు. అతని పేరు సోమస్వామి. అతనికి ఆ నగ రంలోని ప్రసిద్ధ నర్తకి హావభావలలిత అతని మనస్సును హరించింది. అతడు యౌవనోన్మత్తుడు, విలాస రసికుడు. ఆ నర్తకిని పొందడానికి తగినంత ధనం లేనివాడు. కనుక, మనస్సులోనే పెట్టు కొని ఉన్నాడు.

వణిక్పుత్రి అతనిని చూచినప్పటినుంచి స్మరక్రాంత అయి, అతనినే ధ్యానిస్తూ, కదలిక మెదలిక వుండిపోయింది. ఇక సిగ్గువలన ప్రయోజనంలేదని, అనుకొని అంతా తనతల్లికి తెలిపింది. తల్లి, దొంగ అనుమతి ఎలాగూ వుంది గనుక, ఆ బ్రాహ్మణ యువకుణ్ణి పిలుచుకొని రావ డానికి తన చెలికత్తెను పంపింది.

ఆ బ్రాహ్మణుడు, నర్తకిని కలుసు కొనే దానికి తగిన ధనం లభిస్తుందనే ఆలోచనతో ఊరికేనే, పుత్రకాంక్షిణి అయిన ఆ చెలికత్తెతో 'నాకు దినానికి ఐదువందల దీనారాల రూపాయల 'స్వర్ణాభరణాలిస్తే ఆ పాటి యిస్తే, వస్తాను' అన్నాడు. ఆ చెలికత్తె ఒకరాత్రికి రెండువందలు ఇచ్చి, అతనిని ఒప్పించి, బ్రాహ్మణ యువకుణ్ణి రహస్యంగా పిలుచుకొని వచ్చింది.


అతడు ధనవతి శయ్యాగృహం చేరాడు. ధనవతి తను కోరిన ప్రియుడు తన పడక టిల్లు చేరడం చూచి, సంతోషంతో పొంగిపోయింది. అతడు వేశ్యాశత విలాసం రతి రహస్యాలు తెలిసినవాడు. రతిలో ప్రౌఢుడు. అలాటివాడు, ధనవతిని అదృష్ట పూర్వ సుఖంలో వోలలాడించాడు. ధనవతి అపూర్వమయిన సంతృప్తి పొందింది.

తెల్లవారగానే, సోమస్వామి రహస్యంగా వెళ్ళిపోయాడు. ధనవతికి ఒళ్ళు పడలి పోయింది, ముఖం వాడింది, చిక్కి పోయింది, కన్నులు మూతలుపడ్డాయి.

కొంతకాలానికి ధనవతి, కుంతిలాగ సూర్య వర్చస్సుగలిగి, సంపూర్ణ బాల లక్షణ లక్షితుడయిన కొడుకును కన్నది.

ఆ రాత్రి వణిక్పుత్రి ధనవతికీ, తల్లి హిరణ్యవతికీ స్వప్నంలో శివుడు కనిపించి 'మీ కుమారుణ్ణి ఈ రాత్రి రాజాంతః పుర ద్వారంలో పట్టు పీతాంబరం కప్పి ఒక మంచం మీద పడుకోబెట్టి రండి. పక్కన వేయి బంగారునాణేలు పెట్టండి.' అని ఆదేశించాడు. తల్లి కుమార్తె లిద్దరూ, శివుడు చెప్పినట్లే చేశారు.

రాజుకు శివుడు స్వప్నంలో కనిపించి, 'నీ అంతఃపుర ద్వారంలో ఎవరో కుమారు



డున్నాడు: 'పుత్రునిగా స్వీకరించు' అని ఉపదేశించాడు. రాజు దిగ్గున లేచి, అంతఃపుర ద్వారానికి పరుగెత్తి, కౌశేయవసనస్పన్నుడు, దివ్యరూపుడు, బంగారు నాణేలతోపాటు వున్నవాడు అయిన శిశువును చూచి, చంద్రప్రభుడనే పేరు పెట్టి పెంచసాగాడు.

చంద్రప్రభుడు పెద్దవాడై, సకల కళా విద్యా విశారదుడయ్యాడు. యౌవనవంతుడు, సకల గుణ సంపన్నుడు అయ్యాడు.

అలాటి తన కుమారుణ్ని చూచి రాజు తన చక్రవర్తి పదవిని అతనికి అప్పగించి వారణాసికి వాన ప్రస్థం వెళ్ళాడు. కొంతకాలం తపోనిష్ఠుడై

బృహత్కథామంజరి

శాశ్వత పదం పొందాడు. చంద్రప్రభుడు ఆ సంగతి తెలిసి, తండ్రికి తర్పణాది క్రియలు చేశాడు.

పితృవత్సలుడయిన అతనికి తండ్రికి గయాశ్రాద్ధం చేద్దామనే బుద్ధి కలిగింది. తన రాజ్యం మంత్రులకు అప్పగించి, బ్రాహ్మణులతో పాటు గయకు బయలుదేరాడు. సౌహార్దానికి, ఉపకారానికి, గురుభక్తికి, కులానికి, గొప్పవారి వియోగానికి గయాశ్రాద్ధంతోనే ప్రతిక్రియ.

చంద్ర ప్రభుడు రథ గజాశ్వాదులచే వెళ్ళడం వల్ల దిగంతాలు వాటితో నిండిపోయాయి. అతడు ఆ విధంగా వెళుతూ, మందాకినిని చేరడంతో అక్కడ తండ్రికి యథోచితంగా ఉత్తరక్రియలు జరిపాడు. ఈ విధంగా దారిపొడుగునా సకల తీర్థాలలోను ఎంతో ధనం దానం చేస్తూ, ఆ కుల విభూషణుడు పుణ్యమయిన గయ చేరాడు.

మూడునాళ్ళు ధర్మారణ్యంలో వుండి, శాస్త్రోక్తమయిన కర్మలు చేసి, రాజు కూపంలో పిండాలు వేయబోయినప్పుడు పురోహితుడు చంద్రప్రభుని వంశంలో సూర్యప్రభుని పేరు చెప్పగా, పురోహితుని ముందు మూడుచేతులు లేచాయి.

అది చూచి చంద్రప్రభుడు ఆశ్చర్య పడి, క్షణంసేపు నిశ్చేష్టుడయిపోయాడు. 'ఏమిటిది?' అని వృద్ధ గురువులను ప్రశ్నించాడు.

శ్రుతి స్మృతి విచక్షణులయిన ఆ గురువులు శుభం బాగా ఆలోచించిచూచి, ఇలా అన్నారు:—'రాజా, ఈ చేతులు మూడింటిలో ఒకటి దొంగది. ఎందు కంటే, దీనికి శస్త్రపు గుర్తువుంది. రెండవది పవిత్రాలంకృతమయింది, బ్రాహ్మణునిది. ఇది పద్మంలాగనున్నది, కంకణ ధారితము, రాజుది. ఎవరికి పిండం ఇవ్వాలో స్పష్టంగా తెలుసుకోలేక పోతున్నాము.'

రాజు ఆ బ్రాహ్మణుల మాటలువిని సందేహాకులితు డయ్యాడు.

బేతాళుడు ఈ కథ చెప్పి, 'రాజా, ఎవరికి ధర్మం ప్రకారం పిండ ప్రదానం చేయాలి?' అని అడిగాడు.

'బ్రాహ్మణుడు అతని తండ్రికాదు. అతడు డబ్బు పుచ్చుకొని, ఒకరాత్రి అతని తల్లితో గడిపాడు. రాజు కూడా బంగారు నాణేలు తీసుకొని, అతనికి సంస్కారాలు చేసినవాడే కాని, తండ్రి కాదు. కర్మ సంబంధం వల్ల అతని రాజ్యాన్ని చంద్రప్రభుడు పొందాడు. దొంగే అతని తండ్రి. అతడు బంగారు తల్లికి, కుమారుడికి ఇచ్చి, కన్యను పొందినట్టివాడు. అతడే పిండానికి, తర్పణానికి అర్హుడు.' అని రాజు అన్నాడు.

ఈ మాటలు వినగానే బేతాళుడు అతని భుజాలమీద నుంచి ఎగిరిపోయి శింశుపావృక్షం పట్టుకొని వ్రేలాడినాడు.

(ఇంకా ఉంది)

కూరలూ గుణాలూ:

బీరకాయ

పథ్యానికి వాడే కూరలలో యిది తో ప్రశస్తమైన కూర. ఇది చలవచేసి సిరు పెడుతుంది. పొట్టకు మృదుత్వాన్ని కలుగ జేస్తుంది. పొట్టకు సంబంధించిన రోగాలను ఉపశమింప జేస్తుంది. సులభంగా జీర్ణమవుతుంది. వీర్యాన్ని వృద్ధి పొందిస్తుంది.

వాత శరీరులకు తప్ప మిగిలిన వారందరికి యిది ఎంతో పథ్యమయిన కూర.

వాత శరీరులకు కఫాన్ని పుట్టిస్తుంది.

బీరకాయ పచ్చడి అరుచిని పోగొడుతుంది. జఠర దీప్తినిస్తుంది. కాస్త కాకచేస్తుంది.

ఎండించి నూనెలో వేయించిన పొట్టు రుచిగా వుంటుంది. కాని కడుపులో (వాతాన్ని బంధించి) నొప్పిని కలుగజేస్తుంది.

బీరాకు రసం పైత్యాన్ని హరిస్తుంది. రక్తంలోని మలినాలను తొలగించడానికి తోడ్పడుతుంది. మోతాదు పెద్దవాళ్ళకు పూటకు ½ చెంచా, పిల్లలకు ¼ చెంచా. బీరాకు కషాయం కూడా యివ్వవచ్చు. మోతాదు పెద్దవాళ్ళకు ఒక చెంచా, పిల్లలకు ½ చెంచా. బీరకాయయొక్క దుర్గుణాలకు విరుగుళ్ళు:—1. గరమసాలా 2. నెయ్యి 3. మాంసము.

నేతిబీరకాయ:— ఇది వీర్యపుష్టి నిస్తుంది. ఎక్కిళ్ళు, ప్రమేహం, పైత్యం, దాహం గలవారికి మేలు చేస్తుంది. దేహతాప్యాన్ని సౌమ్య పరుస్తుంది. కఫ పైత్యాలను హెచ్చిస్తుంది. కొద్దిగా వాతం చేస్తుంది, పొట్టకు నీరసాన్ని కలుగ జేస్తుంది. కడుపులో వాతాన్ని బంధిస్తుంది.

దీనికి విరుగుడు:—గరమసాలా.

సేకరణ:—ఆకుండి నారాయణమూర్తి

ఎన్నో సమస్యలు! ఒకే పరిష్కారం!

ప్రియమైన సుధాకర్,

గుంటూరు–2,
15–5–70.

నీ ఉత్తరానికి వెంటనే జవాబివ్వనందుకు అన్యథా భావించవద్దని మనవి. చూడు, రోజూ చాలా ఉత్తరాలు రావటం, ప్రతిదానిలో ఏదో ఒక సమస్య ఉండటం. వాటిని పరిష్కరించటం. ఈ బాధలు నీకు తెలుసు. ఒక తండ్రి వ్రాశాడు. 'మా వాడికి బడికెళ్ళే అలవాటు లేదు. ఎన్నో రకాలుగా ప్రయత్నించినా వాడు దారికి రావటం లేదు. మీరేమైనా సలహా ఇవ్వగలరా?'' అంటాడు. ఇంకోతల్లి వ్రాస్తుంది. 'మా అమ్మాయికి అన్నీ మంచి అలవాట్లున్నాయి. బడికి శ్రద్ధగా వెళుతుంది. తిరిక లేకుండా చదువుతుంది. అయినా మంచి మార్కులురావు. ఏంచేయమంటారు?' అంటుంది. మరో కుటుంబరావుగారు వ్రాస్తారు. 'మా వాడికి క్లాసు రావాలి. ఎంతైనా ఖర్చు పెడతాం. మీరేమైనా సహాయం చేయగలరా?' అని; మరో సీతాపతిగారు ''నేనేమో పనిమీద వెళ్తాను. మా ఆవిడకేమో చదువురాదు. మా వాడు అబద్ధాలాడి డబ్బులు తీసుకొని, సినిమాలకని, కాఫీ హోటళ్ళకని ఇంకా ఇంకా తిరుగుతూ వాడి జీవితాన్ని, మా గౌరవాన్ని మంటగలుపుతున్నాడు. వాడ్ని మీరేమైనా దారిలో పెట్టగలరా? ఖర్చును లెక్కచేయం. వీలుంటే వ్రాయండి'' అని. ఇంకొకతండ్రి వ్రాస్తాడు. ''మా వాడి వయసు పెరుగుతోంది. మాకు ట్రాన్స్‌ఫర్స్‌వల్ల వాడికి అనారోగ్యం చేత చదువుకుంటుపడ్డది. మీరేమైనా చేయగలరా?' అని. ''సారా నండి, మావాడేమైనా మంచి ఉద్యోగం చేస్తే చూడాలని ఉన్నది. ఇప్పటికి చాలామంది ప్రైవేటు చెప్పారు చాలా స్కూల్సులో చదివించాం. కాని మేము నిరాశ చెందాం. మాకేమైనా దారి ఉన్నదా?'' అని.

ఇలా రకరకాల ఉత్తరాలు. రకరకాల సమస్యలు. కాని ఇవన్నీ ఒక సమస్యలేనా? అపోలో 13 భూమికి తిరిగి వస్తుందా అని ప్రపంచం తహతహలాడింది. కాని లోవెల్ అంత గాబరా పడలేదు. అలాగే ఇవన్నీ సమస్యలుగా తోచటం లేదు. తల్లిదండ్రులకు పిల్లలయెడ శ్రద్ధ తీసుకొనే తీరికా, ఓపికా, మార్గం ఉండదు. ఎందుకంటే కుటుంబ పోషణకోసం ఎవరి పనిలో వారుంటారు. పైగా బాధ్యత తొలగించుకోటానికి, ప్రైవేట్లను పెట్టిస్తారు. ప్రేమ గారాబం ఒకవైపు, అభివృద్ధిలోనికి రావాలనే ఆందోళన ఒకవైపు వారిని నొక్కుకపెడుతుంటాయి. అందువల్లనే వారికిన్ని సమస్యలు. కొన్ని సందర్భాలలో మానసిక లక్షణాలను గురించి తెలియక పోవటంచేత, నివారణోపాయం గూడా తెలియక కాలం వ్యర్థం చేస్తుంటారు. ఈ విషయాలలో పూర్తిగా ఆలోచించి, సరియైన మార్గం చూపగల వారి సలహా, సహాయం పొందితే వారికే బాధలుండవు గదా! కొన్నివేల మంది యువతీ యువకులను చూచిన తరువాత ఇవి సమస్యలుగా భావించటం లేదు.

విద్యార్థికి వయసుతోబాటు అనేక సమస్యలు, ఆలోచనలు, ఆశయాలు, పెరుగుతుంటాయి. అతడెన్నో బయటి ప్రభావాలకు లోనౌతూంటాడు. వాటన్నిటినుండి ఎలా బయటపడగలడు? అతన్ని చదువుపైనే కేంద్రీకరించేటట్లు చేయటం ఎలా? స్కూలులో ఎటువంటి వాతావరణం సృష్టించాలి? ఎలా బోధించాలి? ఎంత ప్రేమించాలి? ఎంత శిక్షించాలి? ఎలా ప్రోత్సహించాలి? ఇవన్నీ తెలుసుకుంటే ఏ తల్లిదండ్రులకు తమ పిల్లల భవిష్యత్తు సమస్యగా వుండదు. అందువల్లనే మాకెప్పుడూ సమస్యలు ఎదురుగా లేవు. అందువల్లనే నీకు తెలుసు 1600 మంది విద్యార్థులు, భారతదేశం నలుమూలలనుండివచ్చి చదువుతున్నారని. ఎక్కడాలేని క్రమశిక్షణ, పరీక్షా ఫలితాలు ఇక్కడే గలవని. అందుకే తీరిక లేకపోవటం, నీకు జవాబు ఆలస్యంగా వ్రాయటం. అయినా మనం చేస్తున్నది చాలా చిన్నపనిఅని, ఇంకా ఎంతో చేయాలని ఆరాటం. గుంటూరు బ్రాడీపేటలోని రవికళాశాలకు సాటి మరొకటి లేదనిపించుకోవాలని ప్రయత్నం. కనుక అన్యథా భావించకు. నీకేదైనా అవసరమైనపుడు 20917, 21192, 21545 లలో దేనికైనా ఫోనుచేసి, డైరెక్టరును పిలవమను. మనము వివరముగా, వేగముగా మాట్లాడుకోవచ్చు. ఇకవుంటా. మన వారందరిని అడిగినట్లు చెప్పు. నా శుభాకాంక్షలందజేయి. శలవు.

నీ
సి. వి. యస్. ధన్.

GEMINI

ఐ లవ్ యూ!

వి. సుజాత



ఇద్దరం డాబా మీద కూర్చున్నాం. రాత్రి ఎనిమిదవుతోంది. మామిడిచెట్లు, కొబ్బరిచెట్లు శిఖరాల మధ్య నించి పౌర్ణమి చంద్రుడు ప్రకాశవంతంగా కనిపిస్తున్నాడు. మేం కూర్చున్న కుర్చీలు పక్కపక్కనే ఉన్నాయి.

'సుజా!' అన్నాడు ప్రేమనాథ్.

అతని కంఠం ఎంత తియ్యగా ఉందో నేను వర్ణించలేను. మెల్లిగా అతనివైపు చూశాను. గుండ్రటి మొహం. పక్క పాపిడి క్రాపు. నల్లటి మీసాలు. అతని కళ్లల్లో ఏదో ఆకర్షణ ఉంది.

ప్రేమనాథ్ నా చెయ్యి పట్టుకున్నాడు. నా కళ్లల్లోకి ఆప్యాయంగా చూశాడు. మామిడిచెట్టు మీదనుంచి ఏదో పక్షి విచిత్రంగా పాడుతోంది. చల్లని గాలి వీస్తోంది.

'సుజా, మనం ఎప్పుడూ ఇలాగే ఉండాలి. ఈ లోకంలో ఎవ్వరూ మనల్ని విడదీయలేరు. ఎంతమంది ఎదిరించినా, లోకం ఒక్క కంఠంతో వద్దన్నా నేను నిన్నే పెళ్లాడతాను. మన ప్రేమ చిరస్థాయిగా నిలవాలి!' అన్నాడు ప్రేమనాథ్.

నేను జవాబివ్వలేదు. నా గుండె దడ దడ కొట్టుకుంటోంది. ఏదో చెప్పాలని నోరు తెరిచాను. కాని నోటమ్మట మాట రాలేదు. ప్రేమనాథ్ మాటలు వింటూంటే నా హృదయం ఆనందంతో నృత్యం చేస్తోంది. అతని వైపు చూస్తూ ఉండిపోయాను.

అతని వయస్సు ఇరవైఏళ్లు. నాకంటె రెండేళ్లు పెద్ద. గత సంవత్సరం నించీ ఇద్దరం కలుసుకుంటున్నాం. అప్పుడప్పుడు బీచ్‌కి, సినిమాలకి వెళ్తూ ఉంటాం.

'సుజా నువ్వు ఎప్పుడూ మౌనంగా ఉండిపోతావ్ నీ మౌనముద్ర గమనిస్తూ ఉంటే నేనొక పసపిట్టనేమో అనిపిస్తుంది.' అన్నాడు ప్రేమనాథ్.

'ప్రేమ్, అలా అనకు నీలామాట్లాడే శక్తి నాకులేదు. నీ ఆలోచనలకు పదాలతో చక్కటిరూపాన్ని నువ్వు ఇవ్వగలవు. నేను మాట్లాడేకంటే నీమాటలు వింటూంటే ఎంతో హాయిగా ఉంటుంది.'

'సుజా!' ప్రేమనాథ్ మెల్లిగా పిలిచాడు. నా చేతివేళ్లను ఆప్యాయంగా ముద్దెట్టుకున్నాడు. అతని కుడిచెయ్యి నా భుజంమీద లాలనగా వాలింది. నా పొడుగాటి జడను పట్టుకుని కొంటెగా లాగాడు.

'సుజా, రేపు సినిమాకి వెళ్దామా?' అడిగాడు. నవ్వి ఊరుకున్నాను. ప్రేమనాథ్ కుర్చీలోంచి లేచాడు. నేనూ లేచాను. నా కళ్లలోకి తీక్షణంగా చూశాడు. అతని చూపులమూలంగా నా కనురెప్పలు అల్లల్లాడాయి.

'రేపు రెండింటికి కొస్తాను. సిద్ధంగా ఉండాలి సుజా, కళ్లకు బాగా కాటుక పెట్టుకో!'

'అలాగే' అన్నాను. ఇద్దరం మేడ మెట్లు దిగాం. ప్రేమనాథ్ వెనకనే గేట్‌వరకూ వెళ్లాను. ఇద్దరం పేవ్‌మెంట్ మీద నిలబడ్డాం. రోడ్డుదీపాలు వెలుగుతున్నాయి కార్లు, లారీలు రోడ్డమ్మట స్పీడుగా వెళ్తున్నాయి.

'సుజా, నిన్ను విడిచి ఇంటికి వెళ్లాలనిపించడంలేదు. కాని వెళ్లక తప్పదు!'

'ప్రేమ్!' అని ఊరుకున్నాను. వీధి దీపం కాంతిలో అతని ముఖం విచిత్రంగా కన్పిస్తోంది. కళ్లు మెరుస్తున్నాయి. అతడి పెదిమలు ఎందుకో అల్లల్లాడుతున్నాయి. అతను చటుక్కున నా చెయ్యి పట్టుకున్నాడు. నా శరీరంలోకి ఏదో విద్యుచ్ఛక్తి ప్రవహించినట్లనిపించింది. క్షణకాలం నా వైపు చూసి గుడ్ నైట్ చెప్పి వెళ్లిపోయాడు. దీపస్తంభం సమీపంలో అలాగే నిలబడి ఉన్నాను. అతను వెళ్లిన వైపే చూస్తున్నాను. అతని రూపం దూరంలో అదృశ్యమైనదాకా నేను కదల్లేదు.

మేడ మెట్లెక్కాను. హాల్లోకి ప్రవేశించాను. పిల్లలందరూ వంటింట్లో అన్నం తింటున్నారు. నా అడుగుల చప్పుడు విని అమ్మ నన్ను భోజనానికి రమ్మంది. అమ్మ మాట నాకు వినిపించనట్టు గబ గబా డాబా మీదకు వెళ్లాను. పక్క కుర్చీ ఖాళీగా ఉంది. కళ్లు మూసుకున్నాను. ప్రేమ్‌నాథ్ రూపం నా మనోఫలకం మీద ముద్రించినట్టు కనిపిస్తోంది. అతని కంఠం శ్రావ్యంగా వినిపిస్తోంది. కళ్లు తెరిచాను. పౌర్ణమి చంద్రుని ఆకాశయాత్ర సాగుతోంది. నక్షత్రాలు తళ తళ మెరుస్తున్నాయి. గతంలోంచి ఏవేవో సంఘటనలు నాకు జ్ఞప్తికొస్తున్నాయి.........

సంవత్సరం క్రితం...కాలేజీకి బైము యింది. పుస్తకాలు పట్టుకుని గబ గబా మేడ మెట్లు దిగుతున్నాను. బూట్ల చప్పుడు వినిపించింది. కిందనించి ఒక యువకుడు మెట్లెక్కుతున్నాడు. అతని ముఖంలో నవ్వు లేదు. సీరియస్సుగా ఉన్నాడు. నావైపు వోరగా చూసి తల దించుకుని గబాగబా కిందకు వెళ్లిపోయాడు. నేను మెట్లుదిగి వీధి వైపు నడిచాను. ఒకప్పుడు అతనూ, నేనూ ఇంత దగ్గరవుతామని అప్పట్లో నేనూహించలేదు.

మా కాలేజ్ వార్షికోత్సవం జయప్రదంగా సాగుతోంది. ఫ్లడ్‌లైట్ల కాంతిలో నృత్యం చేసి ఉషారుగా గ్రీన్ రూమ్ చేరుకున్నాను. బయటి నుంచి నాన్న కంఠం వినిపించింది. గుమ్మం దగ్గరకు వెళ్లాను. నాన్నవైపు నవ్వుతూ చూశాను. పక్కనున్న ఆ యువకుడి మీదకి నా దృష్టి మళ్లింది. అతను మాట్లాడలేదు. కాని అతని కళ్లు ఏదో సందేశాన్ని నాకు అందివ్వడానికి తాపత్రయ పడుతున్నాయి.

ఆరోజు ఆదివారం. తలంటుకుని నీళ్లు పోసుకున్నాను. నా జుట్టు మహాపొడుగ్గా ఉంటుంది. జుట్టు ఆరబెట్టుకుంటూ డాబామీద పచార్లు చేస్తున్నాను.

'అమ్మాయ్,' నాన్న పిలిచాడు.

నవ్వుతూ నాన్న కూర్చున్న గదిలోకి వెళ్లాను. నాన్న ఒంటరిగా లేడని గ్రహించాను. నాన్న పక్కనే సోఫాలో చతికిలబడ్డాను. ఎదురుగా ఆ యువకుడు కూర్చుని ఉన్నాడు.

'అమ్మాయ్, ఇతని పేరు ప్రేమనాథ్. ఎమ్. ఎ. లిటరేచర్ చదువుతున్నాడు,' నాన్న పరిచయం చేశాడు.

ప్రేమనాథ్ వైపు చూసి 'నమస్తే' అన్నాను నవ్వుతూ.

'ప్రేమనాథ్, నాతో చెప్పినదంతా దీనితో చెప్పు' అన్నాడు నాన్న.

ప్రేమనాథ్ నా వైపు విచిత్రంగా చూశాడు. అతనిముఖంలో ఏదో భయం ఆదుర్దా గోచరిస్తున్నాయ్. క్షణకాలం మాట్లాడకుండా, తల దించుకుని

ఐ లవ్ యూ

కూర్చుండ బెట్టాడు.

'మరేం ఫర్వాలేదు—చెప్పు' అన్నాడు నాన్న.

ప్రేమనాథ్ మెల్లిగా నావైపు తిరిగాడు.

'సుజాతా' నిన్ను నేను హృదయపూర్వకంగా ప్రేమిస్తున్నాను మీ నాన్నగారితో అంతా చెప్పాను. బస్టాపుల్లో అమ్మాయిలతో రహస్యంగా మాట్లాడ్డం నా కిష్టంలేదు. అందుకే తిన్నగా ఇక్కడికొచ్చాను. రెండేళ్లలో నా ఎమ్. ఎ. పూర్తవుతుంది. నా కాళ్లమీద నిలబడ్డాక నిన్ను పెళ్లిచేసుకుంటాను. ఈ విషయంలో నీ జవాబుకోసం ఎదురు చూస్తున్నాను.' అన్నాడు ప్రేమనాథ్.

సిగ్గుతో నా బుగ్గలు ఎర్రబడ్డాయి. నేను ఏం జవాబిచ్చానో నాకే గుర్తు లేదు. నాన్నమాటలు మాత్రం నాకు జ్ఞాపకం ఉన్నాయి.

'అమ్మాయి, నువ్వు వెంటనే జవాబివ్వనక్కర్లేదు. ఇద్దరూ కలుసుకోండి. మాట్లాడుకోండి. ఒకళ్ళనొకళ్ళు అర్థం చేసుకోండి. అటుపైన ఒక నిర్ణయానికి రావచ్చు, అన్నాడు నాన్న.

ఆనాటి రాత్రి నాకు నిద్రపట్టలేదు. ప్రేమనాథ్ ముఖం జ్ఞప్తికొస్తోంది ఏవేవో ఊహలు! ప్రేమరూపం ఎలా ఉంటుందో నాకు తెలియదు, అయినా ఏ స్వప్న సీమలోనో విహరిస్తున్నట్టు అనిపించేది. ఒక యువకుడు నా అందాన్ని గుణాన్నిచూసి ప్రేమిస్తున్నాడు. పదిహేడేళ్ల యువతికి ఇదొక నూతన అనుభవం!

వారం రోజులు గడచిపోయాయి. ప్రేమ్‌నాథ్ మా ఇంటి కొచ్చాడు. నన్ను బీచ్‌కి తీసుకెళ్లాడు. ఇద్దరం సముద్ర పొడ్డున ఇసుకలో కూర్చున్నాం. సముద్ర కెరటాలు దూసుకుంటూ ముందుకి వస్తున్నాయి. అర్ధచంద్రుడు, బీచ్ దీపాలు దేదీప్యమానంగా ప్రకాశిస్తున్నాయి. నేను చాలా ఉత్సాహంగా ఉన్నాను. ఇంత కాలానికి ఒంటరిగా ఒక యువకుడితో బీచ్‌కి వెళ్లాను. నా హృదయం ఉరక లేస్తోంది. ప్రేమ్‌నాథ్ చూపుడు వేలుతో ఇసుకలో ఏదో రాసి నాకేసి చూశాడు.

'సుజా, నేనేం రాశానో చెప్పు,' అన్నాడు.

అర్ధచంద్రుడి కాంతిలో అతను రాసింది కనపడటం లేదు. కిల కిల నవ్వాను.

'నువ్వే చెప్పు!' అన్నాను.

'సుజా, కాంతివంతమైన నీ కళ్లతో చూస్తే నేను వ్రాసిన 'ఐ లవ్ యు' స్పష్టంగా కనిపిస్తుంది.'

అతని వైపు సూటిగా చూశాను. నలువైపులనుంచీ ఏవో ధ్వనులు వినిపిస్తున్నాయి. కెరటాల ముందు నిలబడి కాళ్లు కడుక్కుంటున్న పిల్లలు అరుస్తున్నారు.

మల్లెపూల పరిమళం మా సమీపంలో వ్యాపించింది. ప్రేమ్‌నాథ్ ఒక పెద్ద మల్లెపూల దండను కొని నా చేతికిచ్చాడు.

జడలో తురుముకున్నాను.

'నువ్వు మల్లితీగలా ఉంటావు!' అన్నాడతను.

విశాలమయిన సముద్రంకేసి చూశాను. ఏదో ఓడ ప్రయాణం చేస్తోంది. ఓడ లైట్లు ప్రకాశిస్తున్నాయి. మల్లెపువ్వులా వున్నాననుంటే ఇంకా సంతోషించేదాన్ని.

'సుజా, మన ప్రేమ ఒక ప్రబంధంగా రూపొందాలి. మన ప్రేమ రోమియో, జూలియట్లను మరిపించాలి!' అన్నాడతను.

ఇంటికి తిరిగొచ్చేసరికి ఎనిమిదయింది. నన్ను ఇంట్లో అప్పగించి ప్రేమ్‌నాథ్ వెళ్లిపోయాడు.

మాసాలు దొర్లిపోయాయి. ఒకనాడు ఇద్దరం డాబా మీద కూర్చున్నాం. రెండు జడలు వేసుకున్నాను. ప్రేమ్‌నాథ్ నా వైపు సీరియస్‌గా చూశాడు.

'సుజా, నీరూపం బాగాలేదు. రెండు జడలు నాకు నచ్చవ్!' పిస్టల్లా మ్రోగిందతని కంఠం.

రెండుక్షణాలు అతని కళ్లల్లోకి తీక్షణంగా చూశాను. గబగబా లోపలికి వెళ్ళాను. అమ్మ తొందరగా జడలువిప్పి అల్లింది. నవ్వుతూ డాబా చేరుకున్నాను. అతనిముఖం ఆనందంతో మెరిసింది. ప్రేమ్‌మాట నెగ్గాలి!

కాలేజీనుంచి ఇంటికి వస్తున్నాను. ప్రేమనాథ్ నా కోసం బస్టాపులో నిలబడ్డాడు. ఇద్దరం టాక్సీ ఎక్కాం. ఎకౌంట్‌రోడ్డులో టాక్సీ దిగి బహారీ హోటల్‌కి వెళ్ళాం.

సర్వర్ రాగానే అతను ఆర్డరిచ్చాడు. నా వైపు నవ్వుతూ చూశాడు.

'నీ జాకెట్ మహా పల్చగా ఉంది. అవయవాలన్నీ కనిపిస్తున్నాయి!' ఆశ్చర్యంగా జాకెట్‌ని పరీక్షించుకున్నాను. ఎర్రటి టూ బైటు గుడ్డ. అంత పల్చగా లేదు అతని ముఖంలో ఏదో బాధ!

'ప్రేమ్, ఇది అంత పల్చగా లేదే!' అన్నాను ధైర్యంచేసి.

'నీ మాత్రం నాకు తెలియదంటావా!' నేను జవాబివ్వలేను.

'సుజా, నువ్వు నా ఇష్టదేవతవి.



నిన్ను పూజిస్తున్నాను. నువ్వు జాగ్రత్తగా ఉండాలి, నీ అందాన్ని కప్పుకోవాలి పల్చటి దుస్తులు నీకు తగవు!'

ఆరోజు నాకు చాలా కోపం వచ్చింది. నాకు స్వేచ్ఛలేదు. అతను గీసిన గీతల మధ్య నేను పడిఉండాలి. అతని పాటకు తాళంవేయాలి! నేను తివాసీలూ, గోనె గుడ్డలూ ధరిస్తే అతను తృప్తిపడే వాడేమో!

మరో రోజు నేను నా స్నేహితురాలు సావిత్రిని చూడడానికి వెళ్ళాను. గుమ్మం బయట టాక్సీ ఆగింది. ప్రేమ్ నాథ్, నా చెల్లెలు జయ సావిత్రి ఇంట్లోకి వచ్చారు. సావిత్రిని అతనికి పరిచయం చేశాను. అతనితో వెళ్ళి టాక్సీ ఎక్కాను. టాక్సీ కదిలింది.

'సుజా ఈ సావిత్రి ఎవరు?'

'నా క్లాస్ మేట్;'

'నువ్వు దానింటికి వెళ్ళొద్దు!'

'ఎందువల్ల?'

'దానిముఖం చూస్తే మంచిది కాదని పిస్తోంది.'

నాకు కోపం వచ్చింది. 'నువ్వు తప్ప మరెవ్వరూ మంచివాళ్ళే లేరంటావ్ ప్రేమ్,' అనుకున్నాను మనస్సుకి.

'సావిత్రి చాలా మంచిదీ,' అన్నాను.

'సుజా నువ్వు అమాయకురాలివి. మొహంచూసి మోసపోతున్నావ్. అది నిన్ను పాడుచేస్తుంది.' ఆలోచిస్తూ కూర్చున్నాను. అతను మినహా అందరూ నన్ను పాడుచేస్తారు!

'సుజా. నాచేతిలో చెయ్యివేసి చెప్పు—ఇటుపైన దాని ఇంటికి వెళ్ళనని.'

'వెయ్యలేను.' అన్నాను.

'సుజా, అలా అయితే ఇకమీదట నేనిక్కడికిరాను. నిన్ను కలుసుకోను'' అన్నాడు ప్రేమనాథ్.

బాధగా అతనివైపు చూశాను.

చేతిలో చెయ్యివేశాను. కాని చెప్పడానికి నోరు రాలేదు.

సావిత్రిది వెన్నలాంటి హృదయం. అతని తృప్తికోసం ఆమెను వదిలేయడం ఆత్మవంచన అవుతుంది!

అటుపైన కొంతకాలంపాటు ఇద్దరం కలుసుకోలేము.

ఒకనాడు అతనూ, నేనూ డాబామీద కూర్చున్నాం.

'సుజా, నీకు కోపం వచ్చిందా?'

'ఎందుకు?'

'సావిత్రి ఇంటికి వెళ్ళొద్దన్నందుకు.'

'లేదు. అయినా ప్రేమ్, నీకు సావిత్రి గురించి తెలీదు. ఆమె ఎంతో మంచిది. నా కోసం ప్రాణం ఇస్తుంది,' అన్నాను బాధగా.

అతని కళ్ళలో నీళ్ళు తిరిగాయి. నా వేళ్ళని నిమురుతూ నా కళ్ళల్లోకి చూశాడు.

'సుజా, నన్ను క్షమించు నీకు ఎందరో స్నేహితులున్నారు. నాకు నువ్వుతప్ప ఈలోకంలో ఎవ్వరూలేరు. నువ్వు లేకుండా నేను బ్రతకలేను. నా పెళ్ళి నీతోనే అవుతుంది. అలా కాకపోతే బ్రహ్మచారిగా ఉండిపోతాను. నా జీవితానికి ఉన్నది ఒకేబాట!'

ఆ క్షణంలో అతనిమాటలువిని ఎంతో ఆనందించాను. అతని సమక్షంలో యుగాలు నిలబడి ఉండగలనని పించింది. ప్రేమనాద్ అపూర్వ ప్రేమకు నేను అర్హురాలిని కాదేమో అనుకున్నాను.

కూర్చీలోంచి ఉలిక్కిపడి లేచాను.

'అమ్మాయ్' అన్నం తిన్నావా?' అంది అమ్మ.

అమ్మతో వంటింట్లోకి వెళ్ళాను. అమ్మా, నేనూ భోజనం చేశాం.

ఉగాది పండుగ కొత్తచీర కట్టుకుని వీధిలో నిలబడ్డాను. ప్రేమనాద్ మెట్లెక్కి వచ్చాడు. నాకొక టెలిగ్రామ్ అందించాడు.

'విష్ యు ఎ హేపీ న్యూఇయర్—జాక్' అని ఉంది. టెలిగ్రామ్ని ప్రేమ్నాద్ కి అందించాను. అతను చదివి నావైపు సీరియస్గా చూశాడు.

'ఎవరితను?'

'నాకు తెలీదు.

'నీకు తెలినివాడు టెలిగ్రామ్ ఎలా పంపాడు?'

'నాపేరూ అడ్రసూ కనుక్కొని పంపి ఉంటాడు మీ మగళ్ళకి అదోకష్టమా!' అన్నాను.

— వీడిమీద కేసుపెట్టాలి.'

'ఎందుకు?' అడిగాను అమాయకంగా.

'ఇలా ఎవరు టెలిగ్రామ్లు పంపినా నోరు మూసుకుని కూర్చుంటావా?'

'దాని మూలంగా నాకు పోయేదేమిటి?'

'ఆలోచించి కనుక్కో నేను వెళ్తొస్తాను!'

అతను మెట్లవైపు వడివడిగా అడుగు వేశాడు. వెళ్ళి చెయ్యి పట్టుకున్నాను.

'ఇవాళ ఉగాది మనం పోట్లాడుకోవద్దు!' అన్నాను.

'సుజా, ఈ జాక్ నీకెంత కాలంగా తెలుసు?

'అతడిని నేను చూడలేదు.'

'నేను నమ్మను!'

ప్రేమనాద్ మెట్లుదిగాడు నేను ఆగమనలేను. రోషావేశంతో లోపలికి పరిగెత్తాను. పరుపుమీద పడుకుని వెక్కి



వెక్కి ఏడ్చాను. ఉగాది పండుగనాడు కన్నీళ్ళు కార్చవలసి వస్తుందని నేననుకో లేదు.

* * *

పదిరోజులు గడిచిపోయాయి. సాయంత్రం ఆరయింది. సంగీతం నేర్చుకుని బస్‌స్టాప్ చేరుకున్నాను. ప్రేమనాద్ నావైపు నవ్వుతూ చూశాడు క్షణంలో నవ్వు మాయమయింది.

'సుజాతా నీతో చాలా మాట్లాడాలి. ఏదేనా హోటల్ కెళ్దామా?'

'అక్కర్లేదు ఇంటికి నడిచివెళ్దాం. దార్లో మాట్లాడుకోవచ్చు' అన్నాను.

రోడ్డమ్మట ఇద్దరం పక్కపక్కనే నడుస్తున్నాం.

'సుజాతా, సంవత్సరంపాటు నువ్వు నాదానివని ఆశించాను. కాని మనదోవలు వేరు. మనిద్దరం కలిసి జీవించడం సాధ్యంకాదు. మనం విడిపోదాం. నేను మా మేనత్తకూతుర్ని పెళ్ళిచేసుకోవాలని నిశ్చయించు కున్నాను,' అని ఆగడతను. అతనివైపు అయోమయంగా చూశాను. నా గుండెల్లోకి ఒక్కసారి వెయ్యిబల్లాలు దిగినట్లని పించింది. 'మొన్నటిదాకా అత్తకూతుర్లే లేరని చెప్పిన ప్రేమ్‌కి, ఇంతలోనే వో అత్తకూతురు ఏదివినుండి దిగివచ్చింది?' అని ఆశ్చర్యపోయాను.

'ప్రేమ్, నీకు కావలసినట్టు నేనుండ గలను—మన పెళ్ళయ్యాక!'

'నాకు నమ్మకంలేదు.'

'నాలో లోపాలుంటే చూపించు ప్రేమ్—దిద్దుకుంటాను.'

'దిద్దడం సాధ్యంకాదు. మరోజన్మ ఎత్తాలి.' మెల్లిగా నడుస్తున్నాం. నా కళ్ళమ్మట నీళ్ళు కారుతున్నాయి. తొలిప్రేమ బలమైన దన్నారు. ఇది అతనికి తొలిప్రేమ కాదేమో!

'ప్రేమ్, నీ మాటలు జ్ఞాపక మున్నాయా? మనప్రేమ రోమియో జూలి యట్లను మరిపించాలి అన్నావ్! నువ్వు ఇంత హీనస్థితికి దిగజారుతావనుకో లేదు. ఇదేనా ప్రేమ!'

'సుజాతా, మనిద్దరికీ సరిపడదు.'

'మనం సరిపెట్టుకోవాలి నువ్వెలా అన్నా నేను సర్దుకుపోవడం లేదూ? ప్రేమకు పునాది త్యాగం, విశ్వాసం. నీ కోసం నేను ఏదైనా చేయగలను, వదలగలను. ప్రేమ్, నా మనస్సుతో అడకు 'మనప్రేమ చిరస్థాయిగా ఎల వాలి!'

అతను వెటకారంగా నవ్వాడు.

'సుజాతా, నన్ను మర్చిపో!'

'అవసరమైనప్పుడు తప్పకుండా చేస్తాను ఆపని. ప్రేమ్, నువ్వు ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్స్‌తో బాధపడు తున్నావ్. నీ నుంచి నన్నెవరో లాక్కు పోతారను కుంటున్నావ్. చక్కని సిల్కు బట్టలు ధరిస్తే నా అవయవాలు కనపడతాయంటావ్. ముక్కూ, మొహమూ తెలియని వాడు పలకరిస్తే బెంగపెట్టు కుంటావ్. నా ప్రాణ స్నేహితురాలైన సావిత్రి ఇంటి కెళ్ళినా నువ్వు అనుమానిస్తావ్. నన్ను ఆరాధిస్తానన్నావ్. పూజిస్తానన్నావ్. ఇదేనా నీ ప్రేమ!'

మా ఇంటికి దగ్గరయ్యాం. అతను రోడ్డు మలుపులో ఆగాడు.

'సుజాతా, నువ్వు నీ ఇంటికి నేను ఈ రోడ్డమ్మట!' అన్నాడతను.

అతనివైపు కన్నీళ్ళతో చూశాను. అతనిముఖం కారుమబ్బులు కమ్మినట్టుంది. కళ్ళల్లో కాంతిలేదు.

మాసిన గెడ్డం.

'ప్రేమ్, ఇంకమనం కలుసుకోమా?'

'కలుసుకోవడం మంచిది కాదు.'

'నేను చేసిన తప్పేమిటి?'

'నువ్వు నా కోసం జీవించలేవు. ఊరమ్మట తిరుగుతూ ఉంటావ్. నీకు స్నేహితులు కావాలి. నీకు ఎన్నోకావాలి.'

'ప్రేమ్, నువ్వు పొరపాటు పడుతున్నావ్. నాకు నువ్వే కావాలి. నేను కాలేజీకి, సంగీతం క్లాసుకి తప్ప మరెక్కడికీ వెళ్ళడంలేదు. స్నేహితుల ఇళ్ళకి అసలు వెళ్ళడమే లేదు. ఇంకా ఏం చెయ్యాలో చెప్పు.'

'కాలేజీకి వెళ్ళొద్దు. సంగీతం మానెయ్యి. ఇల్లుదాటి బయటకు కద లకు. ఆ జాన్‌గాడినిగురించి పోలీస్ రిపోర్టియ్యి. తుంటరి వెధవలకు బుద్ధి చెప్పాలి. అవయవాల వంపులు ప్రదర్శించే దుస్తులు ధరించకు!'

'ప్రేమ్, నన్ను జైల్లో కూర్చోమంటావ్!' అన్నాను.

'నువ్వు నన్ను ప్రేమిస్తే రాతిగోడలు జైలు కాలేవు!'

అతనివైపు తీక్షణంగా, అసహ్యంతో చూశాను. అది నా ఆఖరి చూపు!

'ప్రేమ్, నీకు పిచ్చి. బానిసత్వంలో ప్రేమ నిలవదు, పెరగదు. స్వేచ్ఛతో ఆప్యాయతతో హృదయాలు అతుక్కుని లీనమవుతాయి. వెళ్ళు, నీ ఆదర్శాలను పట్టుకుని వేళ్ళాడుతూ సుఖంగాజీవించు!' అన్నాను. గిరుక్కున వెనక్కుతిరిగి మా ఇంటివైపు నడవసాగాను.

వీధిదీపాలు వెలుగుతున్నాయి. ప్రజలు నడుస్తున్నారు. కార్లు దూసుకు పోతు న్నాయి. నా హృదయాన్ని ఏదో అంధ కారం ఆవరించింది. నా కళ్ళు చెమ్మ గిల్లాయి మేడమెట్లెక్కాను. నాగది చేరుకున్నాను. టాయిలెట్ టేబుల్ మీదున్న ప్రేమనాద్‌ఫోటో నన్ను వెక్కి రిస్తున్నట్టు చూసింది. పరుపుమీద వాలాను.

ఆకలిలేదు రాత్రి పరుపుమీద దొర్లుతూ ఉండిపోయాను. గదిలో చీకటి. ఏదో చప్పుడయి కింద కురికాను. లైట్‌స్విచ్ నొక్కాను. నల్లపిల్లి టాయిలెట్ టేబుల్ మీదనించి కిటికీవైపు దూకింది.

ప్రేమనాద్ ఫోటో గచ్చునేలమీద పడి, అద్దం తునాతునకలైంది!

బలమైన తొలిప్రేమ బూడిదలో పోసిన పన్నీరైంది. ●

ఇది మీకు తెలుసా?

* పంచదారకాని, సోడాగాని కూరలకి జతచేయకూడదు. ఉడికే టప్పుడు కొంచెం ఉప్పు కిస్తే చాలు.

* ఎంత తక్కువ వీలైతే అంత తక్కువ నీరు వాడాలి — కూరలు వండేటప్పుడు. ఉడికిన తరువాత నీళ్ళు పారపోయకుండా ఏ చారుకో, సూపు చేయడానికో వాడవచ్చు.

* కూరగాయ లెప్పుడూ గట్టిగా మూతపెట్టి కలియపెట్టకుండా ఉడికించాలి.



'మా మంచి అక్కయ్య'లో శోభన్‌బాబు, కె. ఆర్. విజయ.

సినిమా

మళ్ళీ జానపదాల జోరు

జానపద హీరోగా కాంతారావుకు ఆంధ్రదేశంలోనే గాక, తమిళ, కర్ణాటక దేశాల్లోకూడా మంచి మార్కెట్టు వుంది. తెలుగు జానపదం సెట్స్‌మీద వెళ్లడమే తరువాయి, ఓగరా ఏరియాలకు బిజినెస్ అయిపోతుంది. అందుకే కాంతారావుకు 'ప్రతిజ్ఞ' దగ్గర్నుండి నటవరంకు స్టాండర్డు మార్కెట్టువుంది. జానపదాలపై ప్రజలకు మోజు తగ్గినట్లే తగ్గి మళ్లీ పెరిగిందనిపిస్తుంది. జూన్‌లో కాంతారావు హీరోగా నటిస్తున్న రెండు జానపద చిత్రాలు సెట్స్‌కు వెళుతున్నాయి.

శ్రీ వ్యారాజ్యలక్ష్మీ ప్రొడక్షన్స్ నిర్మించనున్న జానపద చిత్రం జూన్ 21న సెట్స్‌కు వెళుతోంది. బి. కె. మూర్తి కథ, మాటలు వ్రాస్తున్న ఈ చిత్రాన్ని బి. వి. శ్రీనివాస్ డైరెక్టు చేస్తారు. కాంతారావు, అంజలీదేవి, రాజనాల, విజయలలిత



'[illegible]' [illegible] కళ్ళపరిమళ్‌లో ఉత్తమనటిగా ఎన్నికయిన కుమారి [illegible]

చిత్రసమీక్ష

మా మంచి అక్కయ్య

మంచి తారాగణము, చక్కని కథ వృత్తమూ, పొందిగ్గైన చిత్రీకరణ కలిసివున్న చిత్రం ఎ. ఎం. ప్రొడక్షన్స్ వారి 'మా మంచి అక్కయ్య.'


త్యాగశీలానికి సంపూర్ణత్వ బహుమతి అవమానం! పాటవారి మెప్పుకోలును అంగీకరించకుండా సర్వస్వాన్నీ కుటుంబ శ్రేయస్సుకోసం అంకితం చేసిన ఒక ఒంటరి అసాధారణ చరిత్ర ఇది.

వన్నెవేశాల పొందిక, చిత్రీకరణలో సహజత్వం చిత్రాన్ని ప్రజలకు మరీ దగ్గరగా తీసుకువచ్చి వారి ఆదరణకి పాత్రమయ్యే విధంగా రూపొందించాయి. కాని, మరీ సినిమాటిక్ కష్టాలు సృష్టించకుండా కథ సుఖాంతం చేసివుంటే ప్రేక్షకులు ఆనందంగా ఇంటికి తిరిగి వెళ్లడానికి అవకాశం వుండేదేమో!

అపోహలు అవమానాలు అతిగావున్న జానకి పాత్రకి కె. ఆర్. విజయ ప్రాణం పోసింది. అద్భుతమైన ఆమె నటన ప్రేక్షకుల సానుభూతి బాగా చూరగొంటుంది. వాణిజ్యాల తర్వాత కాంతారావు ఈ సాంఘిక చిత్రంలో కనిపించి మురిపించారు. ఆతని నటనలో ప్రత్యేకత ప్రేక్షకుల్ని బాగా ఆకర్షిస్తుంది. శోభన్‌బాబు అందంగా నటించి కథకి తగిన ఉత్సాహాన్ని నింపారు. మరో మంచి పాత్రలో కృష్ణ నటన ప్రేక్షకుల్ని ముగ్ధుల్ని చేస్తుంది. రాజశ్రీ పాత్రోచితమైన నటన చిత్రానికి రక్తి కట్టించింది. ప్రభాకరరెడ్డి, నాగభూషణం, పద్మనాభం అల్లు రామలింగయ్య, బాలకృష్ణ, సూర్యకాంతం, గీతాంజలి ఆదిగా ఇతర ముఖ్యపాత్రల్ని పోషించి చిత్రాన్ని రసభరితం చేశారు.

ఎ. రామచంద్రరావు దర్శకత్వంలో తయారయిన ఈ చిత్రానికి జొన్నమంత్ర రామకృష్ణ సంభాషణలు రాశారు. యస్. పి. కోదండపాణి సంగీతం చిత్రానికి హైలైట్. జనపేశ్వర్, కౌసల్య పాడిన 'బుల్లెమ్మా బుల్లెమ్మా' మళ్ళీ మళ్ళీ వినాలనిపించే పాట. సకుటుంబంగా చూడతగ్గ 'మా మంచి అక్కయ్య' నిర్మాత కె. ఆనందమోహన్.

— పిక్‌రాజా



"ఆడజన్మ"లో మాలతి, జమున

గీతాంజలి, ధూళిపాల ముఖ్య భూమికలను ధరిస్తున్న ఈ చిత్రానికి టి. వి. రాజు సంగీతాన్ని సమకూరుస్తారు. జూన్ మొదటి వారంలో పాటల రికార్డింగు ప్రారంభమవుతుందని నిర్మాత కె. శ్రీరామమూర్తి చెప్పారు.

* * *

'రణభేరి' 'లక్ష్మీకటాక్షం' చిత్రాలను నిర్మించిన పింజల సుబ్బారావు మరొక

సినిమా

జానపదాన్ని ప్రారంభించే సన్నాహాలను పూర్తిచేశారు. ఈ జానపదాన్ని ఛాయాగ్రాహకుడు హెచ్. ఎస్. వేణు డైరెక్టు చెయ్యడం గమనించదగ్గ విషయం. చిల్లర భావనారాయణ రచన, కోదండపాణి సంగీతం సమకూర్చే ఈ చిత్రం యొక్క షూటింగు జూన్ 7 న ప్రారంభమవుతుంది. ముఖ్యపాత్రలను కాంతారావు, రామకృష్ణ, సత్యనారాయణ, ధూళిపాళ, త్యాగరాజు, దేవిక, విజయలలితలు పోషిస్తారు. పాటల రికార్డింగు మే 25, 26, 27 తేదుల్లో జరుగుతుంది.

స్లో మోషన్

మద్రాసు స్టూడియోల్లో షూటింగు కార్యక్రమాలు మందకొడిగా సాగుతున్నాయి. ప్రముఖతారల్లో చాలా మంది అవుట్‌డోర్ షూటింగులకు వెళ్ళారు. కొంతమంది జపానుకు 'ఎక్స్‌పో 70'ని చూడడానికి వెళ్ళారు. శ్రీ నాగేశ్వరరావు కొడైకెనాల్‌లో వున్నారు. జమున శ్రీశైలం వెళ్ళారు. వాణిశ్రీ గోవాలో వున్నారు. హరనాథ్, విజయలలిత, శోభన్‌బాబులు కాకినాడలో బసచేశారు. 'షావుకారు'జానకి జపాన్ టూర్‌లో వున్నారు. శ్రీ గుమ్మడి, రామానాయుడు పద్మనాభం, రాజబాబులు 'ఎక్స్‌పో 70'ని చూడడానికై ప్లెషర్‌ట్రిప్ వెళ్ళారు. ఎండల పుధృతం ఎక్కువగా వుండడం వల్ల సకాలంలో యేపనీ జరగడంలేదు.

చిత్రనిర్మాణం కూడా ఆశాజనకంగా లేదు. సంవత్సరానికి యాభై చిత్రాలు విడుదలయితే, అందులో డజను పిక్చర్లకు మాత్రమే డబ్బులు వస్తున్నాయి. ఒకప్పుడు [1967-69] లో చిన్న తారలతో పిక్చరు తీస్తే, సూపరుహిట్టయ్యేది. ఇప్పుడు అయిదారు లక్షలు వెచ్చించినా, పూర్తవడంలేదు. ఇంతఖర్చుపెట్టి పిక్చరు తీసినా, వసూళ్ళలో గ్యారంటీ కన్పించడంలేదు. 'కొత్త ఒక వింత, పాత ఒకరోత' అనే సామెతని మన ప్రేక్షకులు తలక్రిందులు చేసేశారు. కొత్త చిత్రాలకు వచ్చే కలెక్షన్సుకన్నా పాతచిత్రాలకే (యిప్పుడు విడుదలచేస్తే) ఎక్కువడబ్బు వస్తున్నదంటే, ప్రజలకు పాతకథలే వచ్చాయన్న మాటేగా. ఈమధ్య విడుదలయిన 'నమ్మినబంటు' కలెక్షన్స్‌లో రికార్డును సృష్టించి, ఇరిశమను సంభ్రమాశ్చర్యాల్లో ముంచెత్తింది.

సినిమా డైరీ

● ప్రొడ్యూసర్స్ కంబైన్స్ యీస్టుమన్ కలర్‌తో నిర్మిస్తున్న చిత్రానికి "పూజకొద్దీ పురుషుడు" అని పేరు పెట్టారు. శ్రీ నాగేశ్వరరావు నాయకుడు. వాణిశ్రీ ద్విపాత్రాభినయం చేస్తోంది. పుట్టన్న దర్శకుడు.

● నవశక్తి పిక్చర్స్ షూటింగు మే 15నుండి 24 వరకు ప్రసాద్ స్టుడియోలో పి. ఎన్. రావ్ దర్శకత్వంలో జరిగింది. ఎన్. టి. రామారావు జగ్గయ్య, నాగయ్య, పెరుమాళ్ళు, శారద, హేమలత, శ్యామల నటించారు. శంకర్ జైకిషన్లు సంగీతం వినిపిస్తున్న మొదటి స్ట్రెయిట్ తెలుగు చిత్రం యిదే.

● కౌముది ఆర్టు పిక్చర్స్ "శ్రీకృష్ణ విజయం" మే 16 నుండి 24 వరకు ప్రసాద్‌లో కామేశ్వరరావు దర్శకత్వంలో జరిగింది. ఎన్. టి. రామారావు, రంగారావు, జయలలిత కాంతారావు, పద్మనాభం, రామచంద్రరావు పాల్గొన్నారు.

● విజయలలిత పిక్చర్స్ "అదృష్ట దేవత" కె. ఎస్. ఆర్. దాస్ దర్శకత్వంలో మే 10 నుండి 17 వరకు గోల్డెన్‌లో జరిగింది. రేలంగి పాల్గొన్నారు.

● రామ విజేతా పిక్చర్స్ తల్లి తండ్రులు" మే 1 నుండి 20 వరకు బాబూరావు దర్శకత్వంలో వాసూ స్టుడియోలో జరిగింది. జగ్గయ్య,హరనాథ్ , శోభన్‌బాబు, రేలంగి, సావిత్రి, విజయలలిత, మిస్. విజయ పాల్గొన్నారు.


● విజయలక్ష్మీ మూవీస్‌వారి "ఆడజన్మ" చిత్రాన్ని నవయుగ ఆంధ్రలో విడుదల చెయ్యగలరని నిర్మాత శ్రీ జి. వి. ఎస్. రాజు వెల్లడించారు.

గాయకి అయిన మరొక నాయిక

మన హీరోయిన్స్ అందరూ క్రమంగా సింగర్స్ అయిపోతున్నారు. జమున, జయలలిత, సావిత్రి, భారతిగార్లు పాడారు. నేను మాత్రం తీసిపోయానా అంటూ లక్ష్మి కూడా పాడేసింది. మాధవి కంబైన్స్ నిర్మిస్తున్న చిత్రంలో



"అఖండుడు"లో కృష్ణ, భారతి



"జగత్ జెట్టీలు"లో వాణిశ్రీ

ఘంటసాలతో లక్ష్మి పాడింది. ఈ పాట కోడైకెనాల్‌లో మే మొదటివారంలో నాగేశ్వరరావు, లక్ష్మిలపై చిత్రీకరించబడింది. ఆచార్య ఆత్రేయ వ్రాసిన ఆ పాటయొక్క పల్లవి యిది:

నాగేశ్వరరావు: ఓ హో హో

వయ్యారి వగలమారి కుమారి
వై ఆర్ యూ సారీ
వై కాంట్ యూ మ్యారీ..


లక్ష్మి: యూ......

అక్కినేని: నో నో నో...

ఈ హుషారయిన పాటకు కె. వి. మహదేవన్ వసందయిన బాణీని సమకూర్చారు.

* * *

మాధవి కంబైన్స్ నిర్మిస్తున్న సాంఘిక చిత్రానికి గుహనాధన్ కథను, బొల్లిముంత శివరామకృష్ణయ్య మాటలను వ్రాసారు. తాతినేని రామారావు దర్శకత్వంలో తయారయ్యే యీ చిత్రానికి సెల్వరాజ్ ఛాయను, మార్తాండ్ కూర్పును, జి. వి. సుబ్బారావు శిల్పాన్ని, మహదేవన్ సంగీతాన్ని నిర్వహిస్తున్నారు. సుబ్బారావు, ప్రసాద్‌గార్లు నిర్మించే యీ చిత్రంలోని ప్రధాన పాత్రలను నాగేశ్వరరావు, జగ్గయ్య, గుమ్మడి, పద్మనాభం, రాజనాల, కృష్ణంరాజు, సాక్షి రంగారావు, పెరుళ్ళు, అంజలీదేవి,



"పచ్చని సంసారం"లో గీతాంజలి, పద్మనాభం



"పచ్చని సంసారం"లో కృష్ణ, రామకృష్ణ

లక్ష్మీ నారాయణ సత్యనారాయణ (గెస్టు) ధరిస్తున్నారు. ఈ చిత్రాన్ని లక్ష్మీ పిక్చర్స్ విడుదల చేస్తారు.

వెరైటీ పాత్రలు

శ్రీ జగ్గయ్య నాగేశ్వరరావుగార్లు అన్నదమ్ములుగా, బావ మరదులుగా, నాయక ప్రతినాయకులుగా అనేకానేక చిత్రాల్లో నటించి వున్నారు. అలాగే అంజలీదేవి,

సినిమా

నాగేశ్వరరావులు ప్రేయసీ ప్రేయులుగా, భార్యా భర్తలుగా, యెన్నో చిత్రాల్లో నటించారు. ఇప్పుడు అంజలీదేవి, జగ్గయ్యగార్లు శ్రీ అక్కినేనికి తల్లి-తండ్రిగా నటించడానికి అంగీకరించడం వారి గొప్పతనాన్ని చాటి చెప్తుంది. మాధవి కంబైన్స్ నిర్మిస్తున్న సాంఘిక



"అడబిడ్డ"లో సత్యనారాయణ, జమున

చిత్రంలో శ్రీ నాగేశ్వరరావు తండ్రిగా జగ్గయ్య, తల్లిగా అంజలీదేవి నటించడం ముదావహం.

కాకినాడ అవుట్ డోర్

రామవిజేతా పిక్చర్స్ నిర్మిస్తున్న 'తల్లి తండ్రులు' రాజేంద్రప్రసాద్‌తో తయారౌతోంది. మే 23న, నిర్మాత ప్రభాకర్, దర్శకుడు బాబూరావు, కెమెరామెన్ బుల్ బుల్ కాకినాడకు ఔట్ డోర్ కి

మీకు తెలుసా?

హిందీ చిత్రాల్లో ప్రముఖ కథానాయకుడుగా వెలుగొందుతున్న రాజేష్ ఖన్నా షూటింగు నుండి రాగానే మరునటిరోజు తను యాక్టు చెయ్యవలసిన పాత్రను రిహార్సు చెయ్యనిదే నిదురపోడు. ఇది మంచి అలవాటేగా.

ప్రముఖ హిందీ నటి షర్మిలా టాగూర్ ప్రస్తుతం 20 చిత్రాల్లో నాయికగా నటిస్తోంది. ఈమె గర్భవతట. నిర్మాతల గతేమిటో?

హిందీ హాస్యనటుడు మహమూద్ యిటీవల ఒక గుర్రాన్ని కొన్నారట. దానికి 'చోటే నవాబ్' అని పేరట.


ఈ సంవత్సరపు ఉత్తమ నటుడిగా అమెరికన్ జాన్ వెయిన్ ఎన్నిక కాబడ్డారు. ఆస్కార్ అవార్డు వీరికి రావడం అందరికీ సంతోషాన్ని కలిగించింది.

వెళ్లారు. వాళ్ళతోపాటు జగ్గయ్య, హరనాథ్, శోభన్ బాబు, విజయలలిత, కొత్త తార సెల్వము కూడా వెళ్లారు. మే 23 నుంచి 31 వరకు జరుగుతున్న ఈ షెడ్యూలులో మూడు పాటలు, కొంత క్లయిమాక్సు చిత్రీకరించబడుతుంది. జూన్ ఆఖరివారంలో జ్యోతి ద్వారా విడుదల కాగలదని తెలుస్తోంది. కాకినాడ సముద్రతీరాన హరనాథ్ విజయలలితలు ఆడి పాడిన ప్రేమ పాటను దర్శకుడు బాబూరావు చిత్రీకరించారు. శ్రీమంతు

సాని సారథ్యంలో జానకి, ఈశ్వరి, వసంత పాడగార్లు ఆలాపించిన ఆమృదు మధుర గీతంయొక్క పల్లవి ఇది :

ముద్దులు కురిసే యిద్దరి మనసులు
ముచ్చట లాడాలి
ముచ్చట గొలిపే వచ్చని వల్లకి
ముంగిట వాలాలి
నయనాలలో హృదయాలలో
అనురాగ గగనాల అంచులు చూడాలి

అంటూ శోభన్ - విజయలలితలు ప్రేమ సామ్రాజ్యంలో విహరిస్తుంటే, శోభన్‌బాబు కొత్త తార విజయతో తన ప్రేమ పురాణాన్ని వల్లిస్తుంటాడు. కుటుంబ సంరక్షణకు తల్లి తండ్రులు వెన్నెముకలాంటివాళ్లు అని నాటి చెప్పేట్లుగా చిత్రానికి పినిసెట్టి మాటలను వ్రాసారు.



“జగన్నాథస్వామి”లో రాజబాబు, విజయభాను

బిజీ ఆర్టిస్టు

ప్రస్తుతం నిర్మాణంలోవున్న చిత్రాలు 45. శ్రీ ఎస్వీరంగారావు ముఖ్య పాత్రను ధరిస్తున్న చిత్రాలు షుమారు 25 వుంటాయి. ఏ సెట్టుకు వెళ్లినా రంగారావే, ఏ కొత్త పిక్చరు తారాగణం విన్నా రంగారావుగారి పేరే. ఆయన నటించిన చిత్రాలకు వసూళ్లు బ్రహ్మాండంగా వస్తున్నాయి. బయటి పిక్చర్ల వత్తిడి కారణంగా, తాను నిర్మించదలచిన 'రారాజు' నిర్మాణంలో జాప్యం జరుగుతూంది. వచ్చే జనవరిలో 'రారాజు' ప్రారంభించ దలచినట్టు, అలా చెయ్యకపోతే 'వెస్టరన్ కంట్రీస్'కు వెళ్లదలచినట్టు శ్రీ రంగారావు వెల్లడించారు.

* * *

శ్రీ జగన్నాథరావు తెలుగు నిర్మాణంలోనే గాక, తమిళ కన్నడచిత్ర నిర్మాణంలో కూడా నిమగ్నులై వున్నారు. 'పిన్ని' చిత్రాన్ని కన్నడంలో నిర్మించారు. ఇప్పుడు తమిళంలో 'నూరాండు కాలం వాళ్గ' చిత్రాన్ని సంపత్ దర్శకత్వంలో నిర్మిస్తున్నారు. కాంచన, రాజన్ నాయకీ నాయకులుగా నటిస్తున్న తమిళచిత్రం పదమూడురీళ్లు తయారైంది.

వివాహం

డి. వి. యస్. అధినేత శ్రీ డి. వి. ఎస్. రాజు తమ కుమార్తె సౌభాగ్యవతి లక్ష్మి వివాహాన్ని మే 17 న రాత్రి గం. 9-55 ని. లకు షిరాజ్ కళ్యాణ మండపంలో వైభవంగా జరిపారు. వరుడు చిరంజీవి శ్రీరామరాజు. దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమ ప్రముఖులందరూ వివాహానికివచ్చి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ప్రముఖ హీరో శ్రీ ఎన్. టి. రామారావు అతిథులను సాదరంగా కళ్యాణ మండపానికి ఆహ్వానించారు. గాన తుంబుర బాల మురళీకృష్ణ తన గాన మాధుర్యంతో ఆహూతులను పరవశింప చేసారు.

—శ్రీనివాస్



డి. వి. యస్. అధినేత శ్రీ డి వి. యస్. రాజుగారి కుమార్తె చి॥ సౌ॥ లక్ష్మి వివాహ సందర్భంలో తీసిన ఫోటో. వరుడు చి॥ శ్రీ రామరాజు

పుస్తకాలు

శ్రీ చరణాలు

రచన, 'లత'. 148 పేజీలు, వెల రు. 3— [ప్రతులకు: శ్రీలక్ష్మీపబ్లికేషన్స్, ఉంకిపాడు (కృష్ణాజిల్లా.)]

రాధాకృష్ణుల భక్తిరసంలో తన్మయత పొందిన మహాకవి జయదేవుడు. ఆయనపాడిన 'అష్టపదులు' ప్రసిద్ధమైన మధుర శృంగార కావ్యం. శ్రీ శివశంకరులు దీన్ని ఇదివరకే పద్మావతీ చరణచారణ చక్రవర్తి అనే గేయనాటికగా రచించారు. ఇప్పుడు— అష్టపదుల స్వారస్యాన్ని విపులీకరిస్తూ, ఆ ప్రేమ శృంగారగాథలను సులభ వచనంలో అందిస్తున్నారు, రచయిత్రి 'లత'.

'బ్రహ్మచారీ, కాముకుడూ మహాయోగీ అయిన శ్రీ జయదేవులవారి 'శ్రీ చరణాలు' కొందరసహ్యించుకుంటే, మరికొందరు నమస్కరిస్తున్నారు. హరిభక్తుల హృదయంలో ఆయన సూక్తి నివసిస్తుంది కాని, కొంతమంది ఆయన అశ్లీలం వ్రాస్తాడని నిందిస్తూనే వున్నారు'' అని రచయిత్రి అభిప్రాయం. ఏమయినా విషయం ప్రేమగాథ, కనుక అందరూ ఆసక్తితో చదువుతారు.

ఈ పుస్తకం తొలి 44 పేజీలలో ఒక సుదీర్ఘ వ్యాసం ఆత్మవిమర్శ, అతీతచైతన్య చర్చ, జీవిత ప్రయోజనాన్ని గురించి హృదయావేదన రూపంగా సమాధానం, 'శ్రీ చరణాల' రచనకు పురికొల్పిన కారణాలు —ప్రసిద్ధ వేదాంతుల ప్రవచనాలఆధారంతో నడిచాయి. ఈ భాగం సామాన్యులకు కొరకబడదు. అయినా— 'జీవితాన్నీ తత్వాన్నీ మార్చాలనే ప్రయత్నంలో ఈ పుస్తకం వ్రాస్తున్నా'నన్న రచయిత్రి ఉద్దేశం మెచ్చతగింది.

మూడు పుస్తకాలు:

1. అమీనా (నవల)

2. యముడిముందు చలం (13 నాటికలు)

రెండూ శ్రీ చలం రచనలు.

ఏభై యేళ్ళనాడే పడకటింటి తలుపులు బార్లా తెరిచినాడు ఫలం. సెక్సు విజ్ఞాన ప్రచారానికి ఆయన జీవితమే అంకితమయింది. సమాజంలో సంసారంలో సాహిత్యంలో చలం కలం విప్లవాన్ని రేపింది.

చలం నవలల్లో 'అమీనా' విశిష్టమైనది. చలానికి కూడా ఆధ్యాత్మిక తృష్ణ ఉందా అని ఆశ్చర్యం కలిగించే అద్భుత రచన. ఈ ప్రేమలోకంలో సుఖపడే వాళ్ళు పదిమంది, నలిగినాశనమయ్యేవాళ్ళు వెయ్యి, కాని లక్షలు ఆ లోకానికి దినదినమూ ప్రయాణం' అని రుజువు చేసి, కనువిప్పుతుందికథ.

''యముడి ముందు చలం'' పురాణ కథల పునఃసృష్టి. వ్యంగ్య హాస్యధోరణులతో ఘాటైన సాంఘిక విమర్శలు అపూర్వమైన ఆత్మావలోకనంవీటిలో ఆకర్షణ. సంతాననిరోధ ఉద్యమానికి 'భక్తకుచేల' గొప్ప ఆదర్శం. చిట్టచివరి నాటిక ఈ పుస్తకానికి పైటైటిలు యముడివల్ల చలానికి సంస్కారం కలిగినా చలం తర్కానికి తట్టుకోలేక యముడు చిత్తు అయిపోయాడు. కాగా, దీన్ని ''చలం ముందు యముడు''అంటేనో?—

చిరస్థాయిని సంపాయించుకున్న చలం సాహిత్యాన్ని ఎన్నిరకాల కూర్పుల్లో అయినా ఎవరికివారు మళ్ళీ మళ్ళీ చదివి ఆనందించవలసిందే.

అడకత్తెర: (నవల)

అత్తాకోడళ్ళ సాహిత్యం తెలుగులో అపారం. శ్రీమతి భానుమతీ రామకృష్ణ రచించిన అత్తగారి కథలు మనం చదివి ఆనందించాం. అయితే— ఆ అత్తగారు సరైన పదునులో లేదు. అది వ్యంగ్యంలో పడటంతో అసలయిన తెలుగు అత్తని సృష్టించటానికి అవకాశం లేకపోయింది.

అసలుసిసలు అత్తాకోడళ్ళు కలిస్తే అది ఒక అడకత్తెర. ఆ కత్తెర మధ్యని చిక్కుకుని గిలగిలా కొట్టుకునే ఏకైకప్రాణి ఎన్. జి. వో. రమణారావు. రసవత్తరమయిన ఈ నవలకు ఈ ముక్కోణమే ప్రాతిపదిక.

అత్త జానికమ్మకంటే బలహీనమైన పాత్ర— కోడలు అన్నపూర్ణ. అభినయమంతా అత్తమ్మదే. కాగా— ఈ అడకత్తెరలో కత్తులు రెండూ సమ ఉజ్జీగా ఆడవు. సరిసమానంగా ఆడితే, ఇంకా పసందుగా ఉండేదేమో?

రమణారావు పరారీ అయి సన్యాసన్ను సృష్టించాడు. అది అందరికీ వీలా?— ఎవరేనా అలా చేస్తే, 'ఆ రవణ రాలేదుటే? అలాగే తిరిగి తిరిగి మళ్ళీ కొంపకి చేరుకుంటాడు' అని తేలికగ్గా తీసిపారెయ్యొచ్చుగా?—

ఈ అత్తాకోడలీయానికి మరి రెండు వలపు కథలు తోడు కావటంతో, రక్తికట్టింది ఈబుక్కు.

రచన: శ్రీ హరికిషన్, ఎమెస్కోపాకెట్ రచన.— 224 పేజీలు.

పై మూడు పుస్తకాలు వెల: ఒక్కొక్కటి రెండేసి రూపాయిలు. (ప్రచురణ: యం. శేషాచలం అండ్ కో., మచిలీపట్నం, మద్రాసు, సికింద్రాబాదు.

మానవగీత:

డెమీ ఆక్టవో 48 పేజీలు. వెల: నూటయాభై పైసలు. ప్రతులకు: సుమతికుమార్, దీక్ష ప్రచురణలు, హైరోడ్, చిత్తూరు.

ఈ వచన కవితల సంకలనంలో రచనలు ఇరవై. దిగంబర కవులను అనుకరించాలనే ఆరాటం ఎక్కువ. మాటల పొగులే కాని, జీవం కన్పించదు. పాఠకుర్ని ఆకట్టే రచన చేయటానికి ఇంకా కృషి అవసరం.

శ్రీ మధురాంతకం, రాజారాంగారు వారి 'తొలి వలపందిరి'తో— 'ఏ విధంగా చూచినా ఇదిమూడవ తరగతికి చెందిన సంకలన గ్రంథంకాదు' అన్నారు. 'కాదు' అనేమాట మినహాయిస్తే, వారి అభిప్రాయం సరైనదనవచ్చు. ఈ గీత మూడునెలలకో సారి పుస్తకరూపంలో వస్తుందిట.

చీలిన చీకటి

ప్రేమచిత్రమైంది. ప్రేమించిన వాళ్ళకి పెళ్ళికాదు. పెళ్ళి చేసుకున్నవాళ్ళకి ప్రేమ ఉండదు. ఇటు వంటిదే ఒకానొక అక్కాచెల్లెళ్ళ సంగతి:

పెద్దామె సుశీల వో డాక్టర్ని ప్రేమించింది. కాని పెళ్ళి జరగలేదు. చిన్నది రాధ సంగతి అలాగే గాఢంగా ప్రేమించి మరో అడుగుముందుకి వేసింది. కాని కథ అడ్డంతిరిగింది. చిక్కులన్నీ వీడి, కాపరాలు స్థిరపడడంతో ముగింపు— సుఖాంతం.

పాఠకుర్ని తికమక పెట్టని సంఘటనలు టకటక నడుస్తాయి. ఆహ్లాదంగా చదివించేలా సాగింది రచన.

121 పేజీల ఈ నవల రచయిత: శ్రీ ఎస్. వివేకానంద. వెల రూ 4. ప్రచురణ: స్టూడెంట్స్ బుక్ సెంటర్, ఏలూరురోడ్డు, విజయవాడ—2.

ఇల్లాలి ముచ్చట్లు: 1-వ భాగం

శ్రీమతి పురాణం సీత. 268 పేజీలు. రూ 4 ప్రతులకు: విజయాబుక్స్, మొగల్రాజపురం, విజయవాడ—2.

కాలంమారింది. భావం మారింది, భాషామారింది. —ఈ మార్పులు రుజువు చెయ్యటానికి పుట్టిందే ఇల్లాలి ముచ్చట్లు' ఆడది గడపదాటితే పెత్తనం, నోరు తెరిస్తే సోది— అనే అర్థం లేని అపవాదులకు దారిపెట్టే సాహిత్యమిది. అత్తచాటు కోడళ్ళకీ భర్తచాటు భార్యలకీ మాటా పలుకూ నేర్పే బాలశిక్ష.

నలభై ఎనిమిది శీర్షికలలో నడిచిన ఈముచ్చట్లు అందరికీ నచ్చకపోవచ్చు. 'మొగుడున్నవాడు బొగ్గుల బస్తా సాయం పట్టమంటే పట్టెయ్యాలి' అనే మాట కొంతమందికి గుచ్చుకోవచ్చు. కాని— డొంకతిరుగుడు లేకుండా, ఏ మాటకామాట తెగేసినట్టు చెప్పడం ఈ రచనల ప్రత్యేకత.

ఈ ముచ్చట్లను దీవిస్తూ నార్లవారు రచయిత్రిని పురాణంలోని సీతతో పోల్చారు. అయితే—ఆ సీత నోరూ వాయీ లేనిది. ఈ సీత అలాకాదు. ఈవిడ నోటికి అంతా జడుస్తారు. ఏమంటే— 'చదువుకోని ఆడవాళ్ళ తరం నాతోటే ఆఖరవుతుంది రెండీ' అంటూనే మూడువందల పేజీలలో తాలించిన ఘుమఘుమ సాహిత్యంతో అశేష పాఠకలోకాన్ని గుమ్మెత్తించింది. గడగడలాడించింది. సుబ్బమ్మత్త స్మృతిలాంటి' గిలిగింత పెట్టే గాథలు చిత్రించటమన్నా, చింతచిగురూపప్పూ తయారు చెయ్యడమన్నా పురాణం సీతకే చెల్లు.

కొత్తరకపు ఈ సాహిత్యం మన వనితాలోకానికే గర్వకారణం.

—శివకుమారి

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press; 6 & 7 Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.


వివా
రెండు విధములుగా ఆరోగ్యమును కలిగించే పానీయము
పగలంతా ఎంతో శక్తి...
రాత్రంతా సుఖమైన విశ్రాంతి
ప్రొద్దున్న వివా త్రాగుతే...రోజంతా ఉత్సాహముగా ఉంటారు! మాల్ట్, గోధుమ మరియు ప్రోటీనులతో వివా లోని పూర్తి మీగడగల పాలు పుష్టివంతముగా చేయబడినవి.
రాత్రి వివా త్రాగుతే...రాత్రంతా గాఢముగా నిద్రపడుతుంది! వివా యొక్క పసందైన రుచి మరియు దానిలోని పోషకవంతమైన పదార్థములు స్నాయువులను బలపరుస్తాయి, నరములకు ఉపశమనమును కలిగిస్తాయి, కండరములకు సేదదేరుస్తాయి.
వివా సులభముగా జీర్ణమవుతుంది... రోగులకు మరియు రోగమునుండి కోలుకొంటున్న వారికి ప్రత్యేకముగా సిఫార్సు చేయబడినది.
ఆరోగ్యమునకు త్రాగండి వివా!
నీళ్లలో లేక పాలలో దాని రుచి అహా!
VIVA
The Double Action Health Drink
FORTIFIES YOU FOR THE DAY
RELAXES YOU FOR THE NIGHT
భారతదేశములో తయారుచేయువారు:
జగత్‌జిత్ ఇండస్ట్రీస్ లిమిటెడ్,
జగత్‌జిత్ నగర్, హమీర (పంజాబ్)
సోల్ సెల్లింగ్ ఏజెంటు:
హోమ్ ప్రోడక్ట్స్ మార్కెటింగ్ ఏజెన్సీ.
ఎ డివిజన్ ఆఫ్ పొందాబాయ్ సన్స్ ప్రైవేట్ లిమిటెడ్.

Regd. No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA